వైఎస్సార్ రైతు భరోసా -PM KISAN
వైఎస్సార్ సున్నా వడ్డీ పంట రుణాలు
53.58 లక్షల మంది రైతన్నల ఖాతాల్లో రూ.1,078.36 కోట్లు "రైతు భరోసా -PM KISAN" సాయం.. 10,78,615 మంది రైతన్నలకు "వైఎస్సార్ సున్నా వడ్డీ పంట రుణాలు" క్రింద రూ. 215.98 కోట్లు వడ్డీ రాయితీ సొమ్మును నేడు బటన్ నొక్కి నేరుగా వారి ఖాతాల్లో జమ చేయనున్న గౌ॥ ముఖ్యమంత్రి శ్రీ.వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి..

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM

వైఎస్సార్ రైతు భరోసా -PM KISAN
వైఎస్సార్ సున్నా వడ్డీ పంట రుణాలు
వైఎస్సార్ రైతు భరోసా - PM Kisan, "వైఎస్సార్ సున్నావడ్డీ పంట రుణాలు" పథకాల క్రింద రాష్ట్రంలోని రైతన్నలకు నేడు అందిస్తున్న మొత్తం సాయం రూ.1,294.34 కోట్లు..

విజయవాడ
: fb.com/vaartha
Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam
28-2-2024 బుధవారం సంపుటి: 30 సంచిక: 28 పేజీలు: 10+4 వెల: 6.50

దేశానికే ఆదర్శంగా అన్నదాతలను అన్నివిధాలుగా చేయి పట్టుకు నడిపిస్తూ.. ఎన్ని కష్టాలు ఎదురైనా..
చెప్పిన సమయానికి చెప్పినట్లుగా రైతన్నల సంక్షేమానికి గతంలో ఎన్నడూ జరగని విధంగా రైతు భరోసా కల్పిస్తూ
వ్యవసాయాన్ని పండుగ చేసిన జగనన్న ప్రభుత్వం..

వరుసగా ఐదో ఏడాది.. ఈ ఏడాదికి మూడో విడతగా..

# వైఎస్సార్ రైతు భరోసా -PM KISAN

రైతన్నలకు ఒక్కొక్కరికి ఏటా రూ. 13,500 చొప్పున వరుసగా 4 ఏళ్ళు రైతు భరోసా -PM KISAN సాయం అందించడంతోపాటు ఐదో ఏడాది ఇప్పటికే రెండు విడతల్లో ఒక్కొక్కరికి అందించిన సాయం రూ. 11,500..

మూడో విడతగా ఒక్కొక్కరికి మరో రూ. 2,000 చొప్పున 53.58 లక్షల మంది రైతన్నల ఖాతాల్లో రూ.1,078.36 కోట్లను జమ చేసే కార్యక్రమం.. ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంలో నేడు ప్రారంభించనున్న గౌ॥ ముఖ్యమంత్రి శ్రీ. వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి..



నేడు అందిస్తున్న సాయంతో కలిపి ఒక్కో రైతన్నకు కేవలం ఒక్క "రైతు భరోసా -PM KISAN" ద్వారా మేనిఫెస్టోలోచెప్పిన రూ.50,000 కన్నా మిన్నగా ఈ 57 నెలల్లో అందించిన మొత్తం సాయం రూ. 67,500

దేశంలో ఎక్కడా లేని విధంగా సొంత భూమి సాగు చేసుకుంటున్న రైతన్నలతో పాటు ఎస్.సి, ఎస్.టి, బి.సి, మైనారిటీ కౌలు రైతులు, RoFR (అటవీ), దేవాదాయ భూములు సాగు చేసుకుంటున్న రైతన్నలకు కూడా "వైఎస్సార్ రైతు భరోసా" క్రింద ఏటా రూ.13,500 రైతు భరోసా సాయం అందిస్తున్న ఏకైక ప్రభుత్వం మనదే..

ఇప్పుడు అందిస్తున్న సాయం రూ. 1,078.36 కోట్లతో కలిపి ఈ 57 నెలల్లో రైతన్నలకు అందించిన మొత్తంలో కేవలం "వైఎస్సార్ రైతు భరోసా - PM KISAN" సాయంగా మాత్రమే రూ. 34,288 కోట్లు..

**చెప్పిన దాని కన్నా ముందుగా.. మాట ఇచ్చిన దానికన్నా మిన్నగా రైతన్నలకు సాయం..**

- మ్యానిఫెస్టోలో చెప్పింది - ఏటా రూ. 12,500 X 4సం॥ = రూ. 50,000
- ప్రభుత్వం ఇచ్చింది - ఏటా రూ. 13,500 X 5సం॥ = రూ. 67,500
- మ్యానిఫెస్టోలో చెప్పినదానికన్నా ఒక్కో రైతన్నకు అదనంగా అందించిన మొత్తం రూ.17,500

**"రైతు భరోసా - PM KISAN" క్రింద అర్హులైన ప్రతి రైతు కుటుంబానికి ఏడాదికి అందిస్తున్న సాయం రూ.13,500..**

| మొదటి విడత | రెండవ విడత | మూడవ విడత |
|---|---|---|
| ఖరీఫ్ పంట వేసే ముందు మే/ జూన్ నెలలో రూ.7,500 | అక్టోబర్/ నవంబర్ నెలలో ఖరీఫ్ పంట కోత సమయం, రబీ అవసరాల కోసం రూ. 4,000 | పంట ఇంటికి వచ్చే సమయాన, జనవరి/ఫిబ్రవరి నెలలో రూ. 2,000 |

## ఈ 57 నెలల్లో రైతన్నలకు అందించిన సాయం..

| పథకం | రైతుల సంఖ్య (లక్షల్లో) | ఆర్థిక సాయం (రూ. కోట్లలో) |
|---|---|---|
| వైఎస్సార్ రైతు భరోసా -PM KISAN | 53.58 | 34,288 |
| వైఎస్సార్ ఉచిత పంటల బీమా | 54.55 | 7,802 |
| ప్రకృతి విపత్తుల వల్ల నష్టపోయిన రైతులకు పంట నష్ట పరిహారం | 22.82 | 1,967 |
| ధాన్యం కొనుగోలు (నేటి వరకు) | 37.73 | 65,258 |
| ఇతర పంటల కొనుగోలు (నేటి వరకు) | 6.17 | 7,726 |
| 2014-2019 కి సంబంధించి చెల్లించిన ధాన్యం సేకరణ బకాయిలు | | 960 |
| ఉచిత వ్యవసాయ విద్యుత్ సబ్సిడీ | | 43,744 |
| 2014-2019 కి సంబంధించి చెల్లించిన కరెంటు బకాయిలు | | 8,845 |
| పగటి పూట 9 గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్ అందించేందుకు ఫీడర్ల సామర్థ్యం పెంపుకు.. | | 1,700 |
| ఆక్వా రైతులకు విద్యుత్ సబ్సిడీ | | 3,497 |
| శనగ రైతులకు బోనస్ | | 300 |
| సూక్ష్మ సేద్యం, పండ్ల తోటల అభివృద్ధి | 7.33 | 3,365 |
| ఆయిల్ పామ్ రైతులకు సబ్సిడీ | 0.53 | 248 |
| వైఎస్సార్ యంత్ర సేవా పథకం | | 1,052 |
| విత్తన సబ్సిడీ | 76.10 | 1,380 |
| వైఎస్సార్ సున్నా వడ్డీ పంట రుణాలు (2014-2019 కి సంబంధించి చెల్లించిన బకాయిలతో కలిపి) | 84.66 | 2,051 |
| 2014-2019 కి సంబంధించి చెల్లించిన విత్తన బకాయిలు | | 384 |
| మొత్తం సాయం | | 1,84,567 కోట్లు |

వరుసగా నాలుగో ఏడాది

# వైఎస్సార్ సున్నా వడ్డీ పంటరుణాలు



రబీ 2021-22, ఖరీఫ్ 2022 లో రుణాలు తీసుకుని సకాలంలో చెల్లించిన 10,78,615 మంది రైతన్నలకు రూ. 215.98 కోట్ల వడ్డీ రాయితీ సొమ్ము బటన్ నొక్కి వారి ఖాతాల్లో నేడు నేరుగా జమచేయనున్న గౌ॥ ముఖ్యమంత్రి శ్రీ. వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి..

**2014-15 నుండి 2018-19 వరకు పెండింగ్ పెట్టిన బకాయిలతో సహా..**

నేడు అందిస్తున్న రూ. 215.98 కోట్లతో కలిపి ఈ 57 నెలల్లో "వైఎస్సార్ సున్నా వడ్డీ పంట రుణాలు" క్రింద 84.66 లక్షల మంది రైతన్నలకు అందించిన వడ్డీ రాయితీ రూ. 2,050.53 కోట్లు..

చక్రవడ్డీల పద్మవ్యూహంలో చిక్కుకొని అన్నదాతలు అప్పుల ఊబిలో పడిపోకుండా వారికి అండగా నిలుస్తూ.. ఈ-క్రాప్ డేటా ఆధారంగా లక్ష రూపాయల లోపు పంట రుణాలు తీసుకొని ఏడాది లోపు సమయానికి తిరిగి చెల్లించిన రైతన్నలకు **వైఎస్సార్ సున్నా వడ్డీ పంట రుణాల పథకం** క్రింద వడ్డీ రాయితీని ప్రభుత్వం అందిస్తోంది..

**వైఎస్సార్ రైతు భరోసా - PM KISAN, వైఎస్సార్ సున్నావడ్డీ పంట రుణాల పథకాల క్రింద రాష్ట్రంలోని రైతన్నలకు నేడు అందిస్తున్న మొత్తం సాయం రూ.1,294.34 కోట్లు..**

వ్యవసాయ సంబంధిత సలహాలు, సూచనలు, ఫిర్యాదులకై టోల్ ఫ్రీ నంబర్ 155251 ను సంప్రదించండి

శ్రీ. కాకాణి గోవర్ధన్ రెడ్డి, వ్యవసాయ, సహకార, మార్కెటింగ్ & ఫుడ్ ప్రాసెసింగ్ శాఖామాత్యులు
జారీ చేసినవారు: కమిషనర్, సమాచార, పౌర సంబంధాల శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

వార్త, విజయవాడ, బుధవారం 28, ఫిబ్రవరి 2024




గగన్‌యాన్ వ్యోమగాములను అభినందిస్తున్న ప్రధాని నరేంద్రమోడీ

# గగన్‌యాన్‌తో ప్రపంచానికి భారత సత్తా

>> నలుగురు టెస్ట్ పైలెట్లలో ప్రశాంత్ బాలకృష్ణన్ నాయర్, అజిత్ కృష్ణన్, అంగర్ ప్రతాప్, సుభాంసు శుక్లా ఉన్నారు. ఈ నలుగురికి గ్రేడ్లు కూడా కేటాయించారు. గగన్‌యాన్ మిషన్ ప్రయాణం పురోగతి గురించి తెలుసుకున్న ప్రధాని నలుగురు వ్యోమగాములను ప్రత్యేకంగా అభినందించారు. వీరు నలుగురు ఒక తిరుగులేని శక్తిగా అభివర్ణించారు. భారత విశ్వాసం మరోసారి వెలుగులోకి వస్తుందని, మన సాహసాలు ద్విగుణీకృతం అవుతాయని ఆయన పేర్కొన్నారు. ఈ నలుగురు నాలుగు వందల మందితో సమానమని ప్రధాని ప్రశంసించారు. తిరువనంతపురంలో భారత అంతరిక్ష పరిశోధన సంస్థకు అడుగులు పడిన సమయాలను గుర్తు చేసుకున్నారు. ఆరు దశాబ్దాల ముందు సైకిళ్లపై రాకెట్ పరికరాలు మోసుకెళ్లిన దృశ్యాలను గుర్తు చేసుకున్నారు. ఇదే ప్రాంతం నుంచి తొలగి మినీ రాకెట్ ప్రయోగం జరిగిందని, ఇప్పుడు గగన్‌యాన్‌కు సంబంధించిన కీలక ఘట్టం ఇక్కడే వెలుగులోకి వచ్చిందని పేర్కొన్నారు. బుధవారం తమిళనాడులోని తూత్తుకుడి సమీపంలో కులశేఖరపట్టణం వద్ద నిర్మిస్తున్న చిన్న రాకెట్ల ప్రయోగ కేంద్రానికి కూడా ప్రధాని శంకుస్థాపన చేయనున్నట్లు తెలిసింది. మంగళవారం కార్యక్రమంలో కేరళలోని విక్రమ్ సారాబాయ్ స్పేస్‌సెంటర్‌ను అందంగా ముస్తాబు చేశారు. ప్రధానమంత్రితోపాటు కేంద్రమంత్రి వి.మురళీధరన్, గవర్నర్ ఆరిఫ్ మహ్మద్‌ఖాన్, ముఖ్య మంత్రి పినరై విజయన్, ఇస్రోఛైర్మన్ ఎస్.సోమనాథ్, విఎస్ఎస్‌సి డైరెక్టర్ ఉన్నికృష్ణన్ నాయర్ పాల్గొన్నారు.

# బిజెపి నేతలతో ఎమ్మెల్యే కాపు భేటీ

>> మంత్రి రాజ్‌నాథ్‌సింగ్‌తో కలిశాడు. కండువా కప్పుకొని పార్టీలో చేరలేదని బిజెపి వర్గాలు స్పష్టం చేస్తున్నాయి. ఇదిలా ఉండగా బిజెపిలో చేరి పొత్తులో భాగంగా అనంతపురం లోక్ సభ నుంచి బిజెపి నుంచి పోటీ చేయాలని ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలియవచ్చింది. పొత్తు లేకపోతే రాయదుర్గం నుంచి బిజెపి తరపున పోటీ చేయాలని భావిస్తున్నట్లు సమాచారం. ఇందులో భాగంగా ఇటీవల ఢిల్లీకి కూడా వెళ్లి బిజెపి పెద్దలు కలిసినట్లు కూడా ప్రచారం జరుగుతోంది. ఈ నేపథ్యంలో సోమవారం కేంద్ర మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌ని ఎమ్మెల్యే కాపు కలవడం ప్రాధాన్యత సంతరించుకుంది. సందర్భంగా ఎమ్మెల్యే కాపు రామ్చంద్రారెడ్డి తనను కలిసిన విలేకరులతో మాట్లాడుతూ.. కేంద్ర మంత్రి రాజ్‌నాథ్‌సింగ్‌ను కలిసేందుకే వచ్చాను. మా జిల్లాకు సంబంధం లేని మీటింగ్ ఇక్కడ జరుగుతుంది. అందుకే మీటింగ్‌లో నుంచి నేను బయటికి వచ్చేసాను అని చెప్పారు.

**శ్రీ రెడ్డెమ్మ దేవతా దేవస్థానము**
చెర్లోపల్లి (గ్రా), గుర్రంకొండ (మం), అన్నమయ్య జిల్లా.
e-Procurement Tender
NIT NO. P/COE/48/2024, Dt: 31.01.2024
మండపం, ప్రహరీగోడ నిర్మాణము కొరకు e-Procurement ద్వారా టెండర్లు కోరడమైనది. వివరములకు https://tender.apeprocurement.gov.in వెబ్‌సైట్‌ను చూడగలరు.
ఇట్లు : కార్యనిర్వహణాధికారి

# మళ్లీ విజయం సాధిస్తాం

>> ఎంపీటీసీ సభ్యుల నుంచి మండల అధ్యక్షుల వరకు, జెడ్పీటీసీ సభ్యుల నుంచి జెడ్పీ చైర్మన్లు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, అసెంబ్లీ స్పీకరు, మండలి చైర్మన్, క్యాబినెట్ మంత్రుల వరకు 80శాతం ప్రజాప్రతినిధులు, నామినేటెడ్ పదవులను ఎస్సీ, ఎస్టీ, బీసీలకు ఇచ్చి చరిత్ర సృష్టించారు. దీంతో అత్యున్నత పదవుల్లైన ఐదు ముఖ్యమంత్రులుగా వెనుకబడిన అణగారిన వర్గాల నేతలను, సామాజిక సమీకరణలకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చారు. వెనుకబడిన వర్గాలతో ఓటు బ్యాంకు రాజకీయాలు చేసిన పార్టీలకు చెంపపెట్టులా సీఎం జగన్ అధికారాన్ని అన్ని వర్గాలకు పంచారు. దీంతో పాటు ప్రత్యక్ష నగదు బదిలీ(డిబిటీ) పథకాలతో 80శాతం ప్రయోజనాలు బడుగు, బలహీన వర్గాలకే అందించారు. ఇప్పటి వరకు వైఎస్సార్‌సీపీ 63 మంది అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు16 మంది(25మందితో) పార్లమెంటరీ నియోజకవర్గ ఇన్‌చార్జ్‌ల జాబితాను విడుదల చేయగా అందులో బలహీన వర్గాలకు పెద్దపీట వేసింది. ఎన్నికల నిర్వహణలో ఎక్కడా లోటు పాట్లు ఉండరాదనే లక్ష్యంతో బూత్ కమిటీలను పక్కాగా నియమించారు. ఈ క్రమంలోనే ప్రతి ఇంటిలోను పార్టీ కేడర్ మమేకం అయ్యేలా 15 మందితో స్థానికంగా బూత్ కమిటీలను ఏర్పాటు చేసారు. ఓ వైపు ఎంఎల్ఏ, ఎంపీ అభ్యర్థుల ప్రకటన, మరో వైపు పోల్ మేనేజ్‌మెంట్, బూత్ లెవల్ క్యాంపెయిన్ల కోసం 47వేల బూత్ కమిటీల నియామకం 2024 ఎన్నికల టార్గెట్‌గా వైఎస్సార్‌సీపీ ముందుకు వెళ్తుంది. 41 ఏళ్ల చరిత్రలో రాజ్యసభలో టీడీపీ సభ్యత్వం లేని పరిస్థితిలో ఉంది. ఇదే పరిస్థితి అసెంబ్లీలో ఆ పార్టీకి చూపించే దిశలో ప్రతి కార్యకర్త మన పార్టీ విజయానికి కృషి చేయాలి. రాష్ట్రంలో గత 58 నెలలుగా ప్రతి పేదింటి భవిష్యత్తును గొప్పగా మార్చేలా సీఎం వైఎస్ జగన్ సుపరిపాలన అందిస్తుండటంతో వైఎస్సార్సీపీకి ప్రజాదరణ రోజు, రోజుకు పెరుగుతుంది. 2019 ఎన్నికల తరువాత జరిగిన ప్రతి ఎన్నికల్లోను ఇది ప్రతి బింబించింది. సుపరిపాలనవల్ల ప్రతి ఇంటా, ప్రతి గ్రామం, ప్రతి నియోజకవర్గంలో వచ్చిన మార్పుల కళ్లకు కట్టినట్లు చూసిస్తున్నాయి. 2022 మే 11 ప్రారంభించిన గడపగడప మన ప్రభుత్వం కార్యక్రమంతో ఆరంభమైన మన ప్రజల ఇంటి ముంగిటనే వారి సమస్యలను తెలుసుకుని పరిష్కరించే అంతం నిరాటంకంగా జరుగుతుందన్నారు. ప్రజా ప్రతినిధులు అంటే ప్రజల మధ్య ఉంటారని, నేరుగా సమస్యలు పరిష్కరిస్తారనే అభిప్రాయం ఇప్పుడు ప్రజల్లో బలీయంగా ఉందన్నారు. ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన ప్రతివాగ్దానాన్ని మనం నెరవేర్చామన్నారు. అందరికి నేను ఈ దిశలో మనం ముందుకు వెళ్తామన్నారు. మనచేసినమంచిని ప్రజలకు వివరించాలన్నారు. విపక్షాల పొత్తులు ప్రజ లతో మం కున్న పొత్తుకన్నా ముఖ్యం కాదన్నారు. ప్రజలే మన బ్రాండ్ అంబాసిడర్లు, వారి అండ. దండతో, దేవుని దయతో మనం గెలుస్తున్నామన్నారు. పార్టీకి అండగా ప్రతి నేతకు నేను న్యాయం చేస్తానన్నారు. నేను ఇప్పుడు తీసుకున్న నిర్ణయం గురించి ఎప్పుడో చెప్పానన్నారు. మన పార్టీతో కలిసి నడిచిన వారు ఏపార్టీలో ఇమడలేరన్నారు. అవినీతి పారదర్శకతతో మన పార్టీ పనిచేసిందన్నారు. మనం ప్రజలు మంచి గురించి ఆలోచిస్తామన్నారు. విపక్షాలు అధికారం కోసం ఆరాటపడుతున్నారన్నారు. చంద్రబాబు, లోకేష్ ఎవో, ఎవో మాట్లాడుతున్నారు. వాళ్ళబుద్ధి ప్రజలకు తెలుసునన్నారు. మనంప్రజలన నమ్ముకున్నామన్నారు. కార్యక్రమం ప్రారంభంలో వైఎస్సార్‌విగ్రహానికి జగన్ పూలమాలలువేసి నివాళులర్పించారు.



మంగళవారం గుజరాత్‌లోని గాంధీనగర్‌లో కపిలేశ్వర్ మందిరంలో ప్రత్యేక పూజలు చేస్తున్న కేంద్రహోంమంత్రి అమిత్‌షా

# రైతులకు ఊరట

>> దీంతో రైతులు హైకోర్టును ఆశ్రయించారు. ప్లాట్ల రద్దు, సీఆర్‌డీఏ చట్టం, మాస్టర్ ప్లాన్‌కు విరుద్ధమని నోటీసులను సవాల్ చేస్తూ రైతులు హైకోర్టును ఆశ్రయించారు. సీఆర్డీఏ చట్టంలో మార్పులు చేసామని ప్రభుత్వం తరపు న్యాయవాది హైకోర్టు దృష్టికి తీసుకుని వెళ్ళారు. పిటిషనర్ల తరపున సీనియర్ న్యాయవాది ఆదినారాయణరావు, ఇంద్రనీల్ వాదనలు విని పించారు. ఇరువురి వాదనలు విన్న న్యాయస్థానం, కమీషనర్, డిప్యూటీ తహ సీల్దార్ ఇచ్చిన నోటీసులు చెల్లవని స్పష్టం చేసింది. ఈ క్రమంలో నోటీసులు, ప్రొసీడింగ్స్ రద్దు చేస్తూ హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది.

## వారం - వర్జ్యం

తేది : 28-02-2024, బుధవారం,
శ్రీ శోభకృత నామ సంవత్సరం,
మాఘ మాసం, ఉత్తరాయనం
శిశిర ఋతువు, బహుళపక్షం
చవితి తె.4.19, హస్త ఉ.7.32
వ.సా.4.29-6.16
దు.ఉ.12.05-12.52, శతభిష కార్తె
శుభసమయం ఉ.6.30-7.15
రాహుకాలం-మ.12.00-1.30 వరకు

## వార్తాఫలం

**మేషం** : ముఖ్యమైన బరువు బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తారు. రుణాలు లభిస్తాయి.

**వృషభం** : ప్రత్యర్థుల వ్యూహాలకు ప్రతి వ్యూహాలు అమలు చేస్తారు. ఆత్మ విమర్శ చేసుకుంటారు.

**మిథునం** : కోపతాపాలకు దూరంగా ఉండటం చెప్పదగినది. దీర్ఘాలోచనలు సాగిస్తారు.

**కర్కాటకం** : న్యాయంగా మీకు రావలసిన ధనాన్ని అందుకోగలుగుతారు.

**సింహం** : పర్యవేక్షణ లోపం లేకుండా ప్రతి విషయంలోనూ జాగ్రత్తలు వహించండి.

**కన్య** : ప్రజా సంబంధాలు మరింతగా వృద్ధి చెందుతాయి. వినోద కార్యక్రమాలలో పాల్గొంటారు.

**తుల** : సామాజిక సేవా కార్యక్రమాలకు గాను చందాలను వసూలు చేస్తారు.

**వృశ్చికం** : దురలవాట్లకు స్వస్తి చెప్తారు. కళా సాంస్కృతిక రంగాలపట్ల అభిరుచి కనబరుస్తారు.

**ధనుస్సు** : అవసరాలకు సరిపడా ధనాన్ని కలిగి ఉంటారు. ఆర్థిక పరిస్థితి ఆశాజనకంగా ఉంటుంది.

**మకరం** : సేవా కార్యక్రమాలు చేస్తారు. ప్రత్యర్థి వర్గం మీ కన్నా బలహీనంగా ఉండటం లాభిస్తుంది.

**కుంభం** : ప్రయాణాలలో మెలకువలు అవసరం. ఆరోగ్య విషయంలో జాగ్రత్తలు అవసరం.

**మీనం** : మీకు ఎంతమాత్రం సంబంధం లేని విషయాల పట్ల ఆసక్తిని కనబరుస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోం, హైదరాబాద్

# పిఎం మోడీతోనే వికసిత్ భారత్ సాధ్యం

>> మోడీ ఆధ్వర్యంలో అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం గత 10 సంవత్సరాల్లోనే ప్రపంచంలో అత్యంత బలమైన ఆర్థిక శక్తిగా ఎదిగిందన్నారు. మరోసారి అవకాశం వస్తే పిఎం మోదీ హయాంలో వికసిత్ భారత్ ఏర్పడుతుందని స్పష్టం చేశారు. బిజెపి ప్రభుత్వం కుటుంబ పాలనను ప్రోత్సహించదని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాహుల్ గాంధీని సరైన రీతిలో పరిచయం చేయడంలో విఫలమవుతూనే వుందని విమర్శించారు. దేశంలో ఉగ్రవాదాన్ని ప్రేరేపిస్తున్న పాకిస్తాన్‌కు తన భాషలోనే గుణపాఠం చెప్పిన ఏకైక వ్యక్తి పిఎం మోదీ అని కొనియాడారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో బిజెపి ప్రభుత్వం వ్యక్తిగతంగా 370 పార్లమెంట్ స్థానాలు, ఎన్డీఏతో 30 స్థానాలు కలిపి మొత్తం 400 పైచీలుకు స్థానాలను కైవసం చేసుకుని మూడవసారి అధికారం చేపట్టడం ఖాయమన్నారు. అదే విధంగా ఏలూరు సభలో కార్యకర్తల ఉత్సాహం చూస్తుంటే త్వరలోనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో బిజెపి ప్రభుత్వం ఏర్పడటం ఖాయమని తెలుస్తుందన్నారు. బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గారపాటి సీతారామాంజనేయ చౌదరి అధ్యక్షతన మంగళవారం సాయంత్రం ఏలూరులోని ఇండోర్ స్టేడియంలో ఏర్పాటు చేసిన ఏలూరు, అమలాపురం, కాకినాడ, రాజమహేంద్రవరం పార్లమెంట్ బూత్ స్థాయి కార్యకర్తల సమ్మేళనం కార్యక్రమానికి కేంద్ర మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి రాజ్‌నాథ్ మాట్లాడుతూ 1951వ సంవత్సరం నుండి నేటి వరకు బిజెపి ప్రభుత్వం మ్యానిఫెస్టోలో ఎటువంటి హామీలు ఇస్తుందో అవి తు.చ తప్పకుండా అధికారం చేపట్టిన తర్వాత అమలు చేసిన ఏకైక పార్టీ బిజెపి ప్రభుత్వమేనన్నారు. మరోసారి రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో బిజెపిని గెలిపిస్తే మోదీ ఆధ్వర్యంలో వికసిత్ భారత్ ఏర్పాటు చేస్తామన్నారు. ప్రపంచంలో ఆర్థికంగా వెనుకబడి వున్న భారత్‌ను పిఎం మోదీ గత పదేళ్ళ బిజెపి పాలనలో ప్రపంచంలో ఆర్థిక శక్తిగా ఎదిగి భారత్ వైపు చూసే విధంగా చేశారన్నారు. రాబోయే 2027వ సంవత్సరం నాటికి భారత్‌ను ప్రపంచంలోనే 3వ శక్తివంతమైన దేశంగా ఏర్పాటు చేస్తామన్నారు. రష్యా-ఉక్రెయిన్ దేశాల మధ్య జరుగుతున్న యుద్ధం సమయంలో భారతదేశానికి చెందిన యువత ఆయా దేశాల్లో ఇరుక్కుపోతే వెంటనే స్పందించిన పిఎం మోదీ అమెరికా, రష్యా, ఉక్రెయిన్ దేశాధ్యక్షులతో మాట్లాడి తమ భారత్‌కు చెందిన విద్యార్థులను స్వదేశానికి తరలించాలని చెప్పిన 4.5 గంటల సమయంలోనే ఏకంగా 22 వేల మంది విద్యార్థులను ఆయా దేశాలు భారత్‌కు సురక్షితంగా తరలించాయని గుర్తు చేశారు. గతంలో పాలించిన అనేక ప్రభుత్వాలు అవినీతిని పూర్తిగా రూపమాపలేకపోతున్నాయని గ్రహించిన బిజెపి ప్రభుత్వం ఆధార్ కార్డును అమలులోకి తీసుకువచ్చి నేరుగా కేంద్ర పథకాలన్నీ లబ్ధిదారుల ఖాతాలోకే చేరే విధంగా చేసి అవినీతికి అడ్డుకట్ట వేశారన్నారు. దేశంలో 455 కి.మీ ఎకనామికల్ కారిడార్ కోసం అమెరికా ప్రభుత్వం నుండి 100 కోట్ల డాలర్ల పెట్టుబడులను పిఎం మోదీ దేశానికి తీసుకువచ్చారని వివరించారు. కేంద్ర ప్రభుత్వం నిర్మిస్తున్న రామయ్యపట్నం పోర్టు ద్వారా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సముద్ర రవాణా పెరగడంతో పాటు సుమారు 60 లక్షల మందికి ప్రయాణ సౌకర్యాలు ఏర్పడుతున్నాయన్నారు. అమరావతి నుండి ఏర్పడుతున్న ఎక్స్‌ప్రెస్ హైవే వల్ల ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి మరింతగా పెరుగుతుందన్నారు. బిజెపి ఆధ్వర్యంలో శాస్త్రవేత్తలను ప్రోత్సహించి స్వదేశ సాంకేతికతను వినియోగించి చంద్రయాన్-3ను విజయవంతంగా పూర్తి చేసి చంద్రుడి దక్షిణ ధృవంపై విజయవంతంగా ప్రయోగించిన మొట్టమొదటి భారత్‌గా చరిత్ర సృష్టించామన్నారు. త్వరలోనే అంతరిక్ష్యంలోకి స్పేషిప్‌ను తీసుకువెళ్ళే ప్రయత్నం చేస్తున్న భారత శాస్త్రవేత్తలను బిజెపి ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని వివరించారు. దేశంలో ఏర్పడిన బిజెపి ప్రభుత్వం అవినీతిలేని సుస్థిరపాలన ఏర్పాటు కోసం కృషి చేస్తుందని, అందుకు అనుగుణంగానే గత పదేళ్ళలో 25 కోట్ల మంది పేద ప్రజలు ఆర్థికంగా పరిపుష్టి సాధించి పేదరికం నుండి బయటపడ్డారని చెప్పారు. పిఎం మోదీ ఆధ్వర్యంలోని బిజెపి ప్రభుత్వం కోట్లాది మందికి పిఎంఏవై క్రింద ఇళ్ళు, ఉచిత గ్యాస్ కనెక్షన్లు, ఆయుష్మాన్ భారత్ పేరిట రూ.5 లక్షల ఆరోగ్య సురక్ష బీమా, రైతులకు ఇన్‌ఫుట్ సబ్సిడీతో పాటు అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తుందన్నారు. పోలవరం నిర్మాణం కేవలం బిజెపి ప్రభుత్వంతోనే సాధ్యపడుతుందన్నారు. బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రూ.50 వేల కోట్లు పోలవరం నిర్మాణానికి కేటాయిస్తే రాష్ట్ర ప్రభుత్వం పోలవరం నిర్మించలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. పేద ప్రజల కోసం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కేంద్రం జలజీవన్ మిషన్ పథకం ద్వారా రూ.4 వేల కోట్లు కేటాయిస్తే రాష్ట్ర ప్రభుత్వం తన వాటా చెల్లించకుండా ప్రక్కన పెట్టిందన్నారు. ప్రజా సంక్షేమంపై, రాష్ట్రాభివృద్ధిపై ఈ వైసిపి ప్రభుత్వానికి ఎటువంటి చిత్తశుద్ధిలేదని మంత్రి రాజ్‌నాథ్ విమర్శించారు. కేంద్రం రాష్ట్రాభివృద్ధికి నిధులు పంపిస్తుంటే రాష్ట్రంలోని వైసిపి చిత్తశుద్ధిగా ఖర్చుచేయడం లేదన్నారు. ఏపిలోని వైసిపి ప్రభుత్వానికి కేవలం మైనింగ్, భూకబ్జా, లిక్కర్ మాఫియాపై మునిగి తేలుతుందని ఘాటుగా విమర్శించారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుపాటి పురంధరేశ్వరి మాట్లాడుతూ బిజెపిని ఒక బలమైన శక్తిగా తీర్చిదిద్దేందుకు కార్యకర్తలందరూ కృషి చేయాలని చెప్పారు. బిజెపిలో కార్యకర్తలకు గుర్తింపు వుంటుందనడానికి నిదర్శనంగా గత 10 ఏళ్ళలో దేశ ప్రథమ పౌరులుగా కొనసాగిన రామ్‌నాథ్ కోవింగ్, ద్రౌపతి ముర్ములే ప్రత్యక్ష సాక్షులన్నారు. సభకు అధ్యక్షత వహించిన బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గారపాటి సీతారామాంజనేయ చౌదరి మాట్లాడుతూ 50 వారాల క్రితం 303 సీట్లు గెలిచి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన బిజెపి ప్రభుత్వం మరో నాలుగు వారాల్లో 400 పైచీలుకు సీట్లు గెలుపొంది ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయనుందన్నారు. ఆయుధాలు యాచించే స్థాయి నుండి శాసించే స్థాయికి ఎదిగి నేడు ఉత్తర ప్రదేశ్‌లో ఏకె 47, ఏకె 203 ఆయుధాలు ఉత్పత్తి చేసే స్థాయికి బిజెపి ప్రభుత్వంలోని భారత్ ఎదిగిందని కొనియాడారు. ఈ సభలో బిజెపి జాతీయ కార్యదర్శి సత్యకుమార్, రాష్ట్ర మాజీ అధ్యక్షులు సోము వీర్రాజు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాశీ విశ్వనాథ్, మాజీ మంత్రి కామినేని శ్రీనివాస్, జిల్లాధ్యక్షుడు చౌటుపల్లి విక్రమ్ కిషోర్, అంబికా కృష్ణ, ఇతర జాతీయ, రాష్ట్ర, జిల్లా బిజెపి నేతలు పాల్గొన్నారు. బిజెపి ఇచ్చిన మాట ప్రకారం రామ మందిరం నిర్మించిందని కేంద్ర మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ప్రకటించగానే సభలో వందలాది మంది బిజెపి కార్యకర్తలు శ్రీరామ్ అంటూ భారీగా నినాదాలు చేయడంతో ఒక్కసారిగా సభలో రామ నామస్మరణతో మార్మోగింది.

# సీఎం జగన్‌పై పోటీచేస్తా

>> స్థానని చెప్పారు. తనకు భద్రత కల్పించాలని తెలంగాణ ప్రభుత్వాన్ని కోరారు. పులివెందులలో అరెస్టు అయిన వ్యవహారానికి సంబంధించిన అన్ని వివరాలను సీబీఐకు ఇచ్చానన్న దస్తగిరి విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కోరినట్లు తెలిపారు. గన్‌మెన్లు, ఎస్కార్టు ఉన్నా తాను ఎలా కిడ్నాప్ చేస్తానంటూ ప్రశ్నించారు. కక్షపూరితంగా తనపై కేసు పెట్టి జైలుకు పంపించారని ఆరోపించారు. ఈ అంశం మీద సీబీఐ దర్యాప్తు జరిపి సీబీఐ అధికారులు తనకు న్యాయం చేయాలని కోరుతున్నట్లు తెలిపారు. మరోవైపు ఓ అమ్మాయిని కులంపేరుతో దూషించి, కిడ్నాప్ చేయబోయాడనే కంప్లైంట్‌తో గత ఏడాది అక్టోబరులో యర్రగుంట్ల పోలీసులు దస్తగిరి మీద కేసు నమోదు చేసి అరెస్టు చేశారు. ఈ కేసులో కడప జైలులో 100రోజులు రిమాండ్ ఖైదీగా ఉన్న దస్తగిరి ఇటీవలే బెయిల్ మీద విడుదల అయ్యారు. హైకోర్టు బెయిల్ మంజూరు చేయడంతో జైలు నుండి దస్తగిరి విడుదల అయ్యారు. అయితే తనను కక్షపూరితంగా అరెస్టు చేసి జైలుకు పంపారని దస్తగిరి ఆరోపిస్తున్నారు.

# గ్రూప్-2 అభ్యర్థి ఉద్యోగం ఆశలపై నీళ్లు

>> వుంటే పట్టుబడుతాయని భావించి వందల కిమీమీటర్ల దూరంలో వున్న చిత్తూరును పరీక్షా కేంద్రంగా చూపించి నకిలీ హాల్‌టిక్కెట్‌ను సిద్ధం చేశాడు. ఈ మేరకు కర్నూలు జిల్లా నుండి ఆదివారం పరీక్ష రాయడానికి చిత్తూరుకు వచ్చిన ఆ అభ్యర్థికి ఇక్కడ హాల్‌టిక్కెట్‌లో వున్న పరీక్షా కేంద్రం జాడ కన్పించలేదు. దీంతో ఎపిపిఎస్‌సి అధికారులను ఆశ్రయిస్తే చిత్తూరులో గ్రూప్-2 పరీక్షకు అలాంటి పరీక్షా కేంద్రమే లేదని తేల్చి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు రంగంలోకి దిగిన పోలీసులు గ్రూప్-2 పరీక్షకు సంబంధిం నకిలీ హాల్‌టికెట్ సృష్టించిన మీ-సేవా నిర్వాహకుడిని అరెస్టు చేసి కంప్యూటర్, ఇతర సామాగ్రిని స్వాధీనం చేసుకొన్నారు. అడ్మిన్ ఎస్పీ ఆరీఫుల్లా చిత్తూరు వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో మంగళవారం విలేకరుల సమావేశం నిర్వహించి ఈ కేసుకు సంబంధించిన వివరాలు వెల్లడించారు. గ్రూప్-2 ప్రిలిమ్స్ పరీక్ష రాయడానికి నకిలీ హాల్‌టికెట్‌తో వచ్చిన కర్నూలు జిల్లా క్రిష్ణగిరి మండలం, కంబాలపాడు గ్రామంకు చెందిన హెచ్.సుదర్శనం గ్రూప్-2 ప్రిలిమ్స్ పరీక్షలకు కర్నూలు జిల్లా డోన్ పట్టణంలోని రాజ కాంప్లెక్స్‌లో వున్న మీ-సేవా కేంద్రంలో పని చేసే ఎం.ఇమ్మన్యూవల్ వద్ద తన వ్యక్తిగత వివరాలు అందజేసి పరీక్షకు దరఖాస్తు చేయాలని కోరాడు. అయితే ఇమ్మన్యూవల్‌కు హెచ్.సుదర్శనంకు మధ్య వ్యక్తిగత వైరం వుండటంతో ఇమ్మన్యువల్ పరీక్షకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేయలేదు. ఈ క్రమంలో పరీక్షకు హాజరు కావడానికి హాల్‌టిక్కెట్లు ఆన్‌లైన్‌లో డౌన్‌లోడ్ చేసుకోవాల్సి వుండటంతో సుదర్శనం తన హాల్‌టిక్కెట్ డౌన్‌లోడ్ చేసి ఇవ్వాలని ఇమ్మన్యువల్‌ను కోరాడు. పరీక్షకు దరఖాస్తు చేయకుండానే హాల్‌టిక్కెట్ ఎలా చేయాలో తెలియక ఒక ఉపాయం ఆలోచించిన ఇమ్మన్యువల్ మీ-సేవ కేంద్రానికి అప్పుడే హాల్‌టిక్కెట్ డౌన్‌లోడ్ చేయడానికి వచ్చిన మండ్ల శ్రీనివాసులు ఒరిజినల్ హాల్‌టికెట్‌ను పిడిఎఫ్ ఫార్మెట్‌లో మీ సేవా కంప్యూటర్‌లో సేవింగ్‌లో వుంచి ఇమ్మన్యువల్ మండ్ల శ్రీనివాసులు హాల్‌టికెట్‌ను మీసేవ కంప్యూటర్ నుండి పిడిఎఫ్ కన్వర్షన్ అప్లికేషన్ ద్వారా ఎంఎస్ వర్డ్ అప్లికేషన్‌లోకి మార్చుకొని ఎం.సుదర్శనం వ్యక్తిగత వివరాలు, ఫోటోను మండ్ల శ్రీనివాసులు హాల్‌టికెట్‌లో ఎడిట్ చేసి నకిలీ హాల్‌టిక్కెట్ తయారు చేసి సుదర్శనంకు ఇచ్చారు. కర్నూలులోనే పరీక్షా కేంద్రం ఇస్తే తన వ్యవహారం బహిర్గతం అవుతుందని భావించిన ఇమ్మన్యువల్ వందల కిలోమీటర్ల దూరంలో వున్న చిత్తూరు కేంద్రంగా చేసి హాల్‌టికెట్ సిద్ధం చేసి సుదర్శనంకు ఇచ్చాడు. ఇదేమి తెలియని సుదర్శనం గ్రూప్-2 ప్రిలిమ్స్ పరీక్ష రాయడానికి ఆదివారం తెల్లవారుజాము చిత్తూరు చేరుకొన్నాడు. హాల్‌టికెట్‌లో పరీక్షా కేంద్రం వున్న చోట మర్రిమానువీధి, నారాయణ కళాశాల, చిత్తూరు అని వుండటంతో ఈ పరీక్షా కేంద్రం కోసం సుసదర్శనం వెతుకులాట ప్రారంభించాడు. ఎంత వెతికినా నారాయణ కళాశాలలో పరీక్షా కేంద్రమే లేకపోవడంతో తాను ఎపిపిఎస్‌సి అధికారులను కలిసి ఫిర్యాదు చేశారు. దీనిపై ఎపిపిఎస్‌సి అధికారులు చిత్తూరు వన్‌టౌన్ ఇన్స్‌పెక్టర్ విశ్వనాథరెడ్డికి ఫిర్యాదు చేశారు. ఎస్పీజాషువా ఆదేశాలమేరకు డీఎస్పీ రాజగోపాల్ నాయుడు ఆధ్వర్యంలో పోలీసులు కర్నూలు డోన్ పట్టణానికి వెళ్ళి మీ-సేవాలో పనిచేసే ఇమ్మన్యువల్‌ను అరెస్టు చేసి సామాగ్రిని స్వాధీనం చేసుకొన్నారు.

## SINGAM KUIL GREEN TUESDAY
DrawDate on:27/02/24

DAY - SINGAM SERIES Dr No:228
1st Prize Rs.100000/- 778103
2nd Prize Rs.7000/- 20841
3rd Prize Rs.3500/-
07530 12691 30299 38387 38559
40007 50855 70705 87973 92466
4th Prize Rs.200/-
0577 0677 1258 1296 5053 6317 6649
6829 7299 9136
5th Prize Rs.100/-
0996 1628 4624 5254 5357 6303 6727
7455 8048 9778
6th Prize Rs.50/-
0042 1557 3190 4702 6119 7911 9453
0094 1634 3319 4792 6159 7927 9489
0182 1661 3494 5011 6330 8010 9625
0261 1802 3529 5034 6345 8138 9634
0623 1956 3534 5038 6559 8403 9682
0711 2194 3610 5183 6569 8523 9837
0860 2235 3629 5214 6599 8534 9857
1148 2470 3654 5246 6878 8629 9870
1202 2492 3800 5276 7072 8632 9905
1214 2521 3894 5551 7156 8636 9942
1245 2593 4034 5695 7174 8643
1251 2612 4237 5699 7280 9019
1259 2728 4325 5715 7487 9105
1321 2864 4479 5786 7572 9223
1345 3142 4623 5952 7719 9331

DAY - KUIL SERIES Dr No:228
1st Prize Rs.100000/- 968725
2nd Prize Rs.7000/- 75275
3rd Prize Rs.3500/-
18592 44240 47560 52602 58134
63642 70475 72701 80231 99175
4th Prize Rs.200/-
0627 3177 3316 3799 5541 5856 6049
7013 7943 9513
5th Prize Rs.100/-
0790 1240 1544 1852 1933 3650 5756
6892 7220 9536
6th Prize Rs.50/-
0336 1401 2663 3620 5277 7012 8591
0357 1574 2763 3636 5528 7144 8641
0362 1767 2768 3963 5539 7193 8827
0513 1850 2787 4016 5557 7336 8951
0563 1860 2843 4073 5763 7445 9159
0636 1879 2881 4127 5944 7508 9219
0663 2017 2904 4347 5964 7701 9405
0851 2255 2913 4386 6086 7727 9484
1045 2306 3131 4671 6120 7988 9592
1048 2407 3168 4705 6156 8137 9742
1158 2416 3345 4793 6274 8145
1161 2528 3368 4904 6429 8263
1165 2532 3381 5169 6441 8406
1220 2584 3568 5184 6450 8475
1235 2600 3589 5248 6612 8566

## ROSA DEAR SUPER TUESDAY
DrawDate on:27/02/24

DAY - ROSA SERIES Dr No:228
1st Prize Rs.100000/- 844471
2nd Prize Rs.7000/- 32715
3rd Prize Rs.3500/-
21445 37538 42752 44370 44966
68030 68194 80383 87946 95875
4th Prize Rs.200/-
2671 3242 5195 5615 6093 7161 7650
8174 8231 8359
5th Prize Rs.100/-
0273 2697 3339 3552 5912 6149 6510
9408 9548 9563
6th Prize Rs.50/-
0053 1838 3307 5317 6584 7937 8851
0137 1881 3465 5549 6733 8004 8918
0167 1920 3572 5570 6829 8037 9273
0238 1922 3938 5592 6937 8102 9441
0251 2406 3970 5723 6942 8103 9458
0268 2545 4104 5843 6949 8118 9630
0317 2596 4262 5937 7021 8263 9689
0715 2803 4373 6107 7179 8355 9866
0940 2919 4625 6120 7199 8421 9896
1097 3076 4716 6146 7314 8460 9986
1173 3124 4832 6210 7318 8619
1526 3136 4878 6283 7449 8626
1660 3183 5192 6315 7569 8633
1693 3194 5246 6339 7680 8637
1703 3291 5296 6541 7865 8800

DAY - DEAR SERIES Dr No:228
1st Prize Rs.100000/- 881208
2nd Prize Rs.7000/- 94642
3rd Prize Rs.3500/-
11443 14730 17229 17700 55941
60642 61379 69393 77088 78114
4th Prize Rs.200/-
1803 1962 3299 3648 3756 4213 4890
6286 8395 8666
5th Prize Rs.100/-
0551 0944 0961 3469 3533 5683 6054
6214 6799 8236
6th Prize Rs.50/-
0003 1460 2960 4408 6273 7650 8878
0133 1593 2994 4425 6402 7871 8883
0458 1605 3444 4547 6406 8072 8944
0509 1639 3574 4553 6497 8133 8968
0638 1708 3683 4595 6501 8201 8978
0661 1755 3712 4703 6510 8209 9401
0701 1847 3721 4915 6583 8303 9636
0828 1900 3735 4927 6776 8363 9664
0866 2011 3839 5136 6867 8431 9895
0901 2317 3884 5139 6922 8436 9943
0997 2332 3955 5453 7047 8566
1000 2522 4103 5789 7201 8579
1085 2722 4237 6070 7347 8668
1248 2795 4272 6082 7412 8718
1382 2812 4286 6201 7532 8781

## THANGAM VAIRAM CHANCE TUESDAY
DrawDate on:27/02/24

DAY - THANGAM SERIES Dr No:228
1st Prize Rs.100000/- 157180
2nd Prize Rs.7000/- 06597
3rd Prize Rs.3500/-
07960 12837 15547 19280 24201
27303 31213 39454 85458 86368
4th Prize Rs.200/-
0602 3272 3647 5260 5308 6139 6631
7517 7780 9505
5th Prize Rs.100/-
0012 0834 1056 1692 2106 2452 3188
4200 5152 9025
6th Prize Rs.50/-
0059 1973 3629 4829 6585 7762 9228
0153 2078 3658 4985 6586 7896 9298
0607 2103 3684 5015 6778 7907 9357
0697 2413 3845 5086 6789 7992 9530
0719 2560 3897 5102 6792 8037 9536
0762 2652 3983 5455 7048 8293 9653
0970 2739 3992 5480 7064 8436 9798
1093 2850 4108 5647 7112 8504 9861
1200 3070 4169 5657 7305 8514 9973
1216 3211 4171 5769 7328 8627 9978
1276 3248 4183 5829 7607 8667
1528 3292 4270 5874 7634 8747
1576 3300 4455 5931 7651 8967
1686 3574 4628 6098 7728 9137
1778 3584 4694 6149 7748 9170

DAY - VAIRAM SERIES Dr No:87
1st Prize Rs.50000/- 241133
2nd Prize Rs.7000/- 62789
3rd Prize Rs.3500/-
00001 02801 17989 18344 31402
49732 55009 80131 80618 83818
4th Prize Rs.200/-
0305 2638 3113 3981 4970 6118 7027
9037 9045 9934
5th Prize Rs.100/-
0248 0391 0622 0714 0985 1613 2141
4986 5613 8020
6th Prize Rs.50/-
0091 1178 2877 4915 6359 7465 8462
0170 1234 2986 4939 6389 7478 8476
0179 1648 3879 5075 6634 7799 8695
0213 1675 3893 5230 6639 7860 9018
0339 1773 3916 5270 6687 7899 9350
0365 1789 3935 5502 6772 7947 9372
0415 1801 3977 5588 6827 7956 9420
0455 1869 4198 5669 6847 8001 9440
0649 1963 4303 5706 6864 8059 9460
0705 2161 4361 5836 6891 8085 9942
0848 2267 4380 5893 7177 8155
0959 2282 4499 5935 7326 8205
0964 2316 4522 6125 7328 8310
1034 2498 4534 6220 7357 8372
1160 2815 4796 6347 7397 8410

## NALLANERAM MANI CHANCE TUESDAY
DrawDate on:27/02/24

DAY - NALLANERAM SERIES Dr No:228
1st Prize Rs.50000/- 341407
2nd Prize Rs.7000/- 45213
3rd Prize Rs.3500/-
21287 30353 43556 63761 84174
86615 87339 89439 91685 96008
4th Prize Rs.200/-
0265 2693 4120 5206 5816 5958 8194
8517 9487 9604
5th Prize Rs.100/-
0015 0184 3105 4140 5627 6738 6885
8573 9265 9702
6th Prize Rs.50/-
0034 1730 3587 4526 5398 6708 8646
0070 1837 3630 4604 5479 6758 8692
0215 1915 3670 4607 5489 6767 9005
0673 2789 3709 4666 5516 6951 9347
1096 2930 3749 4711 5652 7135 9387
1103 2945 3786 4712 5694 7158 9584
1146 2972 3836 4755 5756 7182 9719
1193 3157 3979 4801 5767 7467 9730
1259 3265 3985 4880 5841 7595 9744
1314 3320 4121 4897 5882 7863 9928
1421 3397 4185 4971 6136 7943
1489 3496 4206 5011 6271 7996
1522 3521 4284 5191 6397 8382
1571 3554 4321 5341 6449 8558
1723 3574 4353 5371 6501 8596

DAY - MANI SERIES Dr No:87
1st Prize Rs.50000/- 417676
2nd Prize Rs.7000/- 50935
3rd Prize Rs.3500/-
16580 23662 25233 45343 52128
62152 65995 82997 85044 91227
4th Prize Rs.200/-
0755 0920 1083 1437 1780 4308 4768
4923 4952 6067
5th Prize Rs.100/-
3483 4149 4225 5047 5293 5369 5945
6959 7496 7962
6th Prize Rs.50/-
0061 1438 2982 5334 7012 8328 9330
0129 1500 3066 5390 7092 8334 9366
0293 1566 3292 5440 7356 8547 9496
0540 1655 3380 5672 7372 8658 9541
0562 1826 3480 5885 7500 8761 9544
0671 1906 3622 5924 7566 8773 9556
0694 2126 3937 6114 7664 8843 9848
0740 2251 4202 6131 7731 8866 9862
0771 2325 4521 6347 7770 8991 9960
0815 2494 4616 6430 7820 9001 9995
0842 2554 4758 6489 7821 9103
0869 2598 4854 6611 7892 9115
1212 2733 4894 6858 8029 9209
1283 2853 5111 6862 8164 9271
1432 2950 5307 6960 8172 9318

## KUMARAN VISHNU MOON TUESDAY
DrawDate on:27/02/24

DAY - KUMARAN SERIES Dr No:228
1st Prize Rs.50000/- 536954
2nd Prize Rs.7000/- 27677
3rd Prize Rs.3500/-
38983 42152 58996 59513 64209
72285 72542 86510 99204 99534
4th Prize Rs.200/-
0505 0985 1747 2954 3785 5500 6810
7149 8069 9406
5th Prize Rs.100/-
0148 0793 1106 1488 2195 2287 3636
6150 8833 9405
6th Prize Rs.50/-
0008 1480 2824 4664 6237 7424 9229
0023 1598 2825 4714 6340 7575 9231
0221 1628 2860 4811 6562 7617 9299
0532 1962 2873 4859 6592 7934 9531
0546 1984 2989 4965 6740 7961 9556
0560 2051 2998 5409 6771 8003 9593
0618 2127 3169 5469 7156 8112 9614
0626 2208 3222 5505 7176 8268 9665
0727 2264 3406 5748 7186 8703 9744
0857 2320 3453 5775 7243 8745 9825
0901 2416 3917 5869 7247 8872
0947 2427 4023 5929 7310 8876
1021 2514 4117 5958 7338 8883
1105 2599 4492 5993 7345 9036
1180 2756 4551 6047 7383 9131

DAY - VISHNU SERIES Dr No:228
1st Prize Rs.50000/- 657849
2nd Prize Rs.7000/- 45170
3rd Prize Rs.3500/-
05862 23753 26536 36047 38503
40273 45205 46386 88645 93850
4th Prize Rs.200/-
1198 3076 3228 6081 6244 6247 9040
9053 9828 9849
5th Prize Rs.100/-
0054 0867 1739 3219 4165 4865 5098
5533 8584 8667
6th Prize Rs.50/-
0132 1310 2936 5134 6390 7797 8892
0278 1330 3005 5169 6450 7954 8950
0287 1337 3186 5650 6487 8065 9015
0452 1355 3356 5663 6898 8165 9124
0519 1542 3526 5768 6980 8176 9345
0582 2090 3761 5840 6999 8185 9352
0599 2106 3762 5853 7104 8244 9464
0699 2188 3790 5879 7214 8249 9640
0786 2411 4070 5923 7270 8291 9761
0942 2427 4092 6036 7318 8359 9826
0951 2567 4127 6061 7352 8453
0972 2613 4706 6169 7422 8623
1095 2615 4713 6180 7466 8638
1157 2698 4928 6229 7478 8710
1267 2788 5093 6334 7636 8863

## SWARNALAXMI LION CORAL TUESDAY
DrawDate on:27/02/24

SWARNALAXMI SERIES Dr No:228
1st Prize Rs.50000/- 153825
2nd Prize Rs.7000/- 64378
3rd Prize Rs.3500/-
18592 29467 31501 42781 53479
75173 75991 86696 97304 97919
4th Prize Rs.200/-
0693 1530 3230 6110 6773 6888 7671
8059 8843 9450
5th Prize Rs.100/-
0334 0831 1498 2847 3181 3381 4184
4212 4448 8108
6th Prize Rs.50/-
0072 1436 2398 4119 5599 7402 8809
0124 1446 2419 4173 5630 7472 8950
0138 1511 2437 4229 5785 7536 9364
0349 1535 2765 4459 5793 7556 9378
0356 1707 2898 4605 6007 7853 9433
0769 1725 3035 4629 6245 7857 9435
0856 1794 3054 4656 6532 7893 9509
0909 1807 3107 4727 6551 7982 9536
0971 1997 3246 4729 6755 8096 9737
0983 2111 3414 4791 6771 8148 9742
1050 2130 3695 5074 7105 8251
1114 2177 3797 5157 7166 8558
1155 2182 3927 5296 7173 8630
1195 2257 3949 5431 7188 8700
1435 2351 3960 5532 7303 8789

DAY - LION SERIES Dr No:87
1st Prize Rs.50000/- 139829
2nd Prize Rs.7000/- 85355
3rd Prize Rs.3500/-
17431 28335 28798 39120 41264
52427 63754 74987 85978 96167
4th Prize Rs.200/-
0161 1184 1393 1410 1962 3680 4624
5477 6733 8035
5th Prize Rs.100/-
1201 1276 4006 4470 5861 6801 7208
7693 8098 9744
6th Prize Rs.50/-
0056 1359 2320 3427 5609 7367 8695
0078 1381 2402 3492 5705 7572 8702
0152 1601 2414 3717 5741 7591 8740
0346 1652 2487 3889 5779 7633 8909
0559 1669 2582 4068 6033 7658 8979
0592 1824 2643 4281 6081 7669 9271
0670 1951 2670 4648 6160 7841 9582
0767 2096 2821 4806 6176 7872 9591
0823 2120 2839 4818 6439 8041 9798
0827 2142 3029 4949 6458 8090 9991
0944 2144 3142 5161 6468 8127
1099 2171 3173 5389 6988 8193
1278 2225 3241 5490 7034 8385
1279 2246 3252 5519 7123 8584
1298 2303 3301 5587 7155 8641

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

విజయవాడ fb.com/vaartha


Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

28-2-2024 బుధవారం సంపుటి: 30 సంచిక: 28 పేజీలు: 10+4 వెల: 6.50

**బిజెడికి 10వేలకు పైగా ధరఖాస్తులు**

**లోక్‌సభకు నిర్మలా సీతారామన్, జయశంకర్‌ల పోటీ**

5లో




# గగన్‌యాన్‌తో ప్రపంచానికి భారత్ సత్తా

## రూ.1800 కోట్లతో మూడు ఇస్రో ప్రాజెక్టులు ప్రారంభించిన ప్రధాని మోడీ


గగన్‌యాన్ ప్రాజెక్టును నిశితంగా పరిశీలిస్తున్న మోడీ

**శ్రీహరికోట (తడ), ఫిబ్రవరి 27 ప్రభాతవార్త:** భారత అంతరిక్ష పరిశోధనలో అత్యంత ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న మానవ సహిత గగన్‌యాన్ ప్రయోగంపై ప్రధానమంత్రి నరేంద్రమోడీ అపరిమితమైన ఆసక్తి ప్రదర్శించారు. ఈ ప్రయోగం మొదలుపెట్టినప్పటి నుంచి ఇస్రో శాస్త్రవేత్తలకు ఎప్పటికప్పుడు సహాయసహకారాలు అందిస్తున్న ప్రధాని మంగళవారం మరో కీలక ఘట్టానికి చేరువ య్యారు. గగన్‌యాన్‌లో అంతరిక్ష యానం చేస్తున్న నలుగురు వ్యోమగాములను ఆయన పరిచయం చేశారు. కేరళలోని తిరువనంతపురం వద్ద విక్రమ్ సారాబాయ్ స్పేస్‌సెంటర్‌లో ఈ గఘన కార్యం జరిగింది. రూ.1800 కోట్ల వ్యయంతో నిర్మించిన ఇస్రోకు అతి అవరమైన మూడు సౌకర్యాలను ప్రధాని వర్చువల్ విధానం ద్వారా ప్రారంభించారు. అసలు కార్యక్రమం అదే అయినప్పటికీ పూర్తి దృష్టిని ఆయన గగన్ యాన్‌పై కేంద్రీకరించారు. విఎస్ఎస్‌సిలో గగన్‌యాన్‌కు సం బంధించి వివిధ అంశాలను పరిశీ లించారు. ముఖ్యంగా క్రూమాడ్యూల్ వ్యోమగాములు వంటి కీలక వ్యవహారాలపై దృష్టిపెట్టారు. ఇస్రో శాస్త్రవేత్తలు సైతం విఎస్ఎస్‌సిలో గగన్‌యాన్ ప్రాజెక్టుకు సంబంధించిన విలువైన సమాచారాన్ని నమూనాలతో సహా ఏర్పాటు చేశారు. ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్‌తో కలిసి ప్రధాని ఈ నమూనాలను వీక్షించారు. అక్కడే ఉన్న యువ శాస్త్రవేత్తలు, మహిళా శాస్త్రవేత్తలతో మాట్లాడారు. రోబోల వంటి వాటిని తిలకించారు. అనంతరం ప్రారంభోత్సవ కార్యక్రమంలో నలుగురు వ్యోమగాములు ప్రధాన ఆకర్షణగామారారు. గగన్‌యాన్ టెస్ట్ పైలెట్లపై ఆయన ఈ సందర్భంగా వివరించారు. >>2

# మళ్లీ విజయం సాధిస్తాం

## వైనాట్ 175 లక్ష్యసాధనలో వెనుకడుగు వద్దు

### రాబోయే 45 రోజుల్లో ప్రతి కార్యకర్త క్రియాశీలకంగా పనిచేయాలి

### 41యేళ్లలో రాజ్యసభలో టిడిపికి ఇప్పుడు సభ్యత్వంలేని స్థితి

### ఇదే అసెంబ్లీలో ఆ పార్టీకి చూపించాలి: సిఎం జగన్



**విజయవాడ,ఫిబ్రవరి27,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో వచ్చే ఎన్ని కల్లో మళ్లీ ఘనవిజయం సాధించి తీరుతామని సీఎం వైఎస్ జగ న్మోహనరెడ్డి స్పష్టం చేసారు. ఎన్నో కుట్రలు,కుతంత్రాలు. పొత్తులు, న్యాయస్దానాల్లో అభివృద్ధికి అడ్డుపడితే కేసులు గత అయిదేళ్ళగా మనం ఎదుర్కొంటునే వస్తున్నారు.ప్రజలకు ఇచ్చిన ప్రతి వాగ్దానాన్ని మనం అమలు చేస్తున్నాం. ప్రజలపైన.ఆ దైవం పైన అత్యంత నమ్మకం విశ్వాసంతో ఎన్నికల రణరంగానికి సిద్ద మయ్యాయ మన్నారు.దాదాపు అన్ని అసెంబ్లీ, లోక్‌సభ స్దానాలకు అభ్యర్దులను ఖరారు చేసామన్నారు.బూత్ స్దాయి నుంచి వీలైనంత తొందరగా యాక్టివేట్ చేయండి.రాబోయే 45 రోజులు మనకు కీలకం.బూత్ స్దాయిలో ఓటర్లను ఎన్నికలలోపు కనీసం ఐదారు సార్లు కలవండి. మనం చేసిన మంచి పనులు,చేపే మంచి పనులు చెప్పండి. విపక్షాలు చేసే విష ప్రచారాం తిప్పి కొట్టండి.గెలుపు దిశలో మన లక్ష్యం వైనాట్ 175 కచ్చితంగా సాధించేందుకు కలసికట్టుగా ముందుకు వెళ్దామన్నారు.ప్రతి నియోజకవర్గంలో పరిస్దితులపై అధ్యయనం చేసామన్నారు.ఎన్నికలకు ముందు ఏడాదిపై కాలం నుంచే ప్రతి నియోజకవర్గం గడపగడపకు,వై ఏపీ నీడ్స్ జగన్, జగనన్నసురక్ష వంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నాం, జనంతో మన ప్రజా ప్రతినిధులు,నేతలను మమైకం చేసామన్నారు.ఆయా సందర్భాల్లో ప్రజల వద్దకు వెళ్ళని,పనితీరు మారని వారికి సీటు లేదని ముందుగానే చెప్పాను.పార్టీ ఎవ్వరికి అన్యాయం చేయదు.ఎన్నికల్లో ఎస్సీ,ఎస్టీ,బీసీలు.మైనార్టీలు, మహిళలకు ప్రాధాన్యతను ఇస్తున్నామన్నారు.అన్ని ఆలోచించాను. గెలవగలిగిన వారికి టిక్కెట్లు ఇచ్చాను.కొందరిని వ్యూహత్మకంగా మరో చోటికి పంపించామన్నారు.మన పార్టీ వచ్చే ఎన్నికల్లో పెట్టు కున్న లక్ష్యాలకు అనుగుణంగా ఈ నిర్ణయం తీసుకున్నా మన్నారు.మంగళవారం మంగళగిరిలో వైకాంగ్రెస్ పార్టీ శ్రేణులు మేము పోలింగ్ సిద్దం కార్యక్రమాన్ని నిర్వహించింది.సీఎం జగన్ ఈ సమావేశంలో అత్యంత కీలక మార్గదర్శనం చేసారు.దిశా నిర్దే శనంచేసారు.ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా 175 నియోజకవర్గాల్లో గెలుపు లక్ష్యంగా సిద్దం పేరుతో భారీ క్యాడర్ మీట్‌లను నిర్వ హించాం.ఎన్నికల లక్ష్యంగా వీటిని అత్యంత విజయవంతంగా నిర్వ హించాం,మన సిద్దం కార్యక్రమంలో 50రోజుల ముందే పూర్తి చేయడం ఏపీ రాజకీయాల్లో సంచలనంగా నిలుస్తోందన్నారు.మనం ఎన్నికల ప్రచారంలో కార్యకర్తల పట్టుదల ఆకుంఠిత దీక్షతో ఇతర పార్టీల కన్నా ముందు నిలిచామన్నారు.ఇప్పటికే అభ్యర్దుల ఎంపిక ప్రక్రియ కసరత్తు జరుగుతుంది.ఇప్పటికే అభ్యర్దుల ఎంపిక ప్రక్రియ కసరత్తు తుది దశకు చేరడంతో సీఎం జగన్ కార్యకర్తలు సన్నా హంపై దృష్టి సారించారు. కార్యకర్తలతో సమావేశాల్లో ఇటీవల నిర్వ హించిన రాప్తాడు వేదికగా సిద్దం సభకు భారీ స్దాయిలో హాజరైన క్యాడర్ నిర్వచనం అదే సమయంలో వైనాట్ 175 నినా దంతో ముందుకు వెళ్తున్న క్రమంలో మరో ముఖ్యనిర్ణయం తీసుకున్నారు. రాష్ట్ర రాజకీయాల్లో ఇంత వరకు ఏ పార్టీ చేయని సాహసం చేసే సీఎం జగన్ కొత్తతరం రాజకీయాలకు దిక్సూచిగా నిలిచారు. అదే వైఎస్సార్‌సీపీ పాలనలో ఏపీలో అమలు చేసిన సోషల్ ఇం జనీరింగ్ గ్రామస్దాయిలో వార్డుసభ్యులు నుంచి సర్పంచ్‌లు, >>2

# సిఎం జగన్‌పై పోటీచేస్తా

## రాజకీయాల్లోకి వస్తా: దస్తగిరి

**పులివెందుల, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త:** మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్యకేసులో అప్రూవర్‌గా మారిన దస్తగిరి మరోసారి కీలక వ్యాఖ్యలు చేశారు. 2024 ఏపీ అసెంబ్లీ ఎన్నికల్లో వైఎస్ జగన్ మీద పోటీచేస్తానని ప్రకటించారు. పులివెందులలో జగన్‌ను ఢీకొ డతానని వెల్లడించారు. వైఎస్ వివేకా కేసు విచారణలో భాగంగా నాంపల్లి కోర్టులో విచారణకు హాజరైన దస్తగిరి మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్‌సీపీ ప్రభుత్వం నుండి తనకు ప్రాణహాని ఉందని అన్నారు. అలాగే తన రాజకీయ ప్రవేశంపైన మాట్లాడిన దస్తగిరి పులివెందుల నియోజక వర్గంలో సీఎం జగన్‌పై పోటీచేయడానికి సిద్దంగా ఉన్నట్లు తెలిపారు. అయితే ఏదైనా రాజకీయ పార్టీలో చేరతారా లేక స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తారా అన్న విషయమై ఆయన క్లారిటీ ఇవ్వలేదు. ఇదే సమయంలో వైఎస్ఆర్‌సీపీ నుండి తనకు ప్రాణహాని ఉం దన్న దస్తగిరి తెలంగాణ పోలీసుల తో భద్రతకావాలని కోర్టును ఆశ్రయి >>2


ఏలూరులో మంగళవారం జరిగిన బిజెపి సమ్మేళనం బహిరంగ సభలో ప్రజలకు అభివాదం చేస్తున్న కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, రాష్ట్ర బిజెపి అధ్యక్షురాలు పురందేశ్వరి తదితరులు

# పిఎం మోడీతోనే వికసిత్ భారత్ సాధ్యం

### 2027నాటికి ప్రపంచంలోనే 3వ శక్తివంతమైన దేశం

### సార్వత్రిక ఎన్నికల్లో 370 స్థానాలు కైవసం చేసుకుంటాం

### రాహుల్‌ను పరిచయం చేయడంలో విఫలమవుతున్న కాంగ్రెస్

### ఏలూరు సభలో కేంద్ర మంత్రి రాజ్‌నాథ్ సింగ్

**ప్రభాతవార్త ప్రతినిధి-ఏలూరు :** అవినీతి రహిత పాలన కేంద్రంలోని బిజెపి ప్రభుత్వంతోనే సాధ్య పడుతుందని కేంద్ర రక్షణ శాఖా మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. కేంద్రంలో పిఎం నరేంద్ర >>2

# గ్రూప్-2 అభ్యర్థి ఉద్యోగం ఆశలపై నీళ్లు

### నకిలీ హాల్‌టికెట్ సృష్టించి మోసం

### కర్నూలు నుండి పరీక్ష రాయడానికి చిత్తూరు వచ్చిన అభ్యర్థి

### హాల్‌టిక్కెట్‌లోని పరీక్షా కేంద్రం లేకపోవడంపై అనుమానం

### ఎపిపిఎస్‌సి అధికారులకు ఫిర్యాదు

### కర్నూలులోని మీ-సేవా నిర్వాహకుడిని అరెస్టు చేసిన పోలీసులు


నకిలీ హాల్‌టికెట్ సృష్టించిన నిందితుడిని అరెస్టు చేసి వివరాలను విలేకరులకు వెల్లడిస్తున్న అడ్మిన్ ఎఎస్పీ ఆరీఫుల్లా

**చిత్తూరు, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త:** గ్రూప్-2 పరీక్షకు హాజరై ప్రభుత్వ ఉద్యోగం సాధించుకోవాలని ఆ అభ్యర్థి ఆశలు గల్లంతు అయ్యాయి. గ్రూప్-2 ప్రిలిమ్స్ పరీక్షకు దరఖాస్తు చేయాలని తన వ్యక్తిగత వివరాలతో తనకు తెలిసిన మీ-సేవా కేంద్ర నిర్వాహకుడికి ఇచ్చిన అభ్యర్థి పూర్తిగా మోసపోయాడు. ఆ మీ-సేవా నిర్వా హకుడు పరీక్షకు దరఖాస్తు చేయ కుండానే స్థానికంగా పరీక్షా కేంద్రం >>2

# అమరావతి రైతులకు ఊరట ప్లాట్ల రద్దు నోటీసులను కొట్టివేసిన హైకోర్టు

**విజయవాడ.ఫిబ్రవరి27,ప్రభాతవార్తప్రతినిధి:** అమరావతి రైతులకు ఏపీ హైకోర్టులో ఊరట లభిం చింది.రైతులకు ఇచ్చిన ప్లాట్లును రద్దుచేస్తూ జారీ చేసిన నోటీసులను హైకోర్టు కొట్టి వేసింది. రాజ ధాని కోసం భూములను ఇచ్చిన రైతులకు గతంలో సీఆర్డీయే ప్లాట్లు ఇచ్చింది. ప్లాట్లను రద్దుచేస్తూ 862మంది రైతులకు సీఆర్డీఏ, రెవెన్యూ అధికారులు నోటీసులు ఇచ్చారు. >>2

# బిజెపి నేతలతో ఎమ్మెల్యే కాపు భేటీ

**అనంతపురం, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త బ్యూరో** కేంద్ర మంత్రి రాజ్‌నాథ్ సింగ్, బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరిలను రాయదుర్గం ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి సోమవారం పశ్చిమ గోదావరి జిల్లా ఏలూరులో కలిశారు. రాయదుర్గం వైసీపీ టికెట్ మెట్టు గోవిందరెడ్డికి ఖరారు చేయడంతో వైసీపీ ఎమ్మెల్యే కాపు గుడ్ బై చెప్పి తటస్థంగా ఉన్న విషయం తెలిసిందే. అనంతపురం జిల్లా రాయదుర్గం వైసీపీ ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి కేంద్ర >>2



వార్త

పొగడ్త స్నేహితులను తీసుకొస్తుంది. నిజం చెప్పడం అంటే శత్రువులను తెచ్చుకున్నట్లే.

-జార్జి హెర్బర్ట్

# అడుగంటుతున్న భూగర్భజలాలు

జలం జీవనాధారం. నీరు ఎక్కడ ఉంటేఅక్కడ జీవం ఉంటుంది. అందుకే 'ఎప్పుడు ఎడ తెగక పారుయేరు...'ఉన్న చోటే ఎంపిక చేసుకొని ఉండ మన్నారు సుమతీశతకకారుడు. బ్రతిపోతే కానీ పాడి సంగతి తెలియదంటారు. అలా బావి ఎండిపోతే కానీ నీటి విలువ తెలియదంటారు. వేసవి వస్తున్నదంటే మంచినీటికి కటకట ఆడాల్సిన పరిస్థితులను ఎలా ఎదుర్కోవాలని ప్రజలు ఆందోళన చెందడం సర్వసాధారణమైపోతున్నది. పాలకుల అసమర్థత, కొందరి అధికారుల అవినీతి, అవగాహన రాహిత్యం, అసమర్థతతోపాటు ప్రకృతి సహాయ నిరాకరణ కూడా తోడు కావడంతో అందుబాటులో ఉన్న కలుషిత నీటినితాగి రోగాలబారిన పడుతున్నారు. స్వాతంత్య్రం వచ్చి ఏడున్నర దశాబ్దాలు దాటిపోయినా ఎంతో సాధించామ ని చెప్పుకుంటున్నా ఇప్పటికీ ప్రజలందరికీ కనీస అవసరమై న గుక్కెడు స్వచ్ఛమైన నీరు అందించలేని దురదృష్ట పరిస్థి తుల్లో ఉన్నాం. అలాని నీటి సమస్య పరిష్కారం కోసం ఎలాంటి ప్రయత్నాలు చేయడం లేదని చెప్పడంలేదు. దేశవ్యాప్తంగా ఇప్పటివరకు లక్షలాది కోట్లు ఖర్చుపెట్టారు. పెడుతున్నారు. కానీ వ్యయం చేస్తున్న నిధుల్లో ఏమేరకు క్షేత్రస్థాయి వరకువెళ్లి ప్రజలకు ఉపయోగపడుతున్నాయ న్నదే ప్రశ్న. కరవుల్లోనే కాదు. వర్షాలు సమృద్ధిగా కురిసిన సంవత్సరాల్లో అనేక ప్రాంతాలలో మంచినీటి సమస్య తీవ్రంగానే ఉంటుంది. దేశవ్యాప్తంగా 150కి పైగా ప్రధాన మైన జలాశయాల్లో నీరు అడుగంటే ప్రమాదకర పరిస్థితులు ప్రస్తుతం నెలకొన్నాయి. కేంద్ర జలసంఘం నివేదిక ప్రకారం ప్రస్తుతం దేశంలోని జలాశయాల్లో యాభై ఐదుశాతం నీరు మాత్రమే అందుబాటులో ఉంది. గత దశాబ్దకాలం సగటు నిల్వలతో పోలిస్తే నలభైశాతంలోటు కన్పిస్తున్నట్లు రికార్డులు వెల్లడిస్తున్నాయి. గత యేడాది జనవరి చివరి నాటికి 82శాతం నీటితో కళకళలాడిన ప్రాజెక్టుల పరిస్థితి ప్రస్తుతం ప్రశ్నార్థకంగా మారింది. ఈసారి వర్షాలు సమృద్ధిగా కురువక పోవడం, కొన్ని ప్రాంతాల్లో కుంభవృష్టిగా కురిసినా ఆ నీరు వాగులు, వంకల ద్వారా సముద్రంలోకి వెళ్లిపోయింది. దేశ వ్యాప్తంగా 221 జిల్లాల్లో తక్కువ వర్షపాతం నమోదు కావడం నీటి కొరత ఏర్పడినట్లు అధికార వర్గాలు చెబుతు న్నాయి. ప్రస్తుతం జలాశ యాల్లో ఉన్న అతికొద్ది నీరును మళ్లీ నైరుతి రుతుపవ నాలు వచ్చేవరకు అంటే మరో ఐదునెలల వరకు విని యోగించుకోవాల్సి ఉంటుంది. మరొకపక్క బోరుబావుల వినియోగం దేశవ్యాప్తంగా విప రీతంగా పెరిగిపోతున్నది. విద్యుత్ డిమాండ్ అందుకోలేనం తగా పెరిగింది. అదే స్థాయిలో నీటి వృధా కూడా తక్కువ స్థాయిలో ఏమీలేదు. ముఖ్యంగా వ్యవసాయరంగంలో ఉచిత విద్యుత్ నీటి వృధా ను భారీగా పెంచుతుందని చెప్పొచ్చు. తగ్గిపోతున్న భూగర్భజలాల భర్తీకి అవసరం మేరకు ప్రయత్నాలు జరగకపోవడంతో దేశంలో అనేక రాష్ట్రాల్లో నీటి మట్టాలు పడిపోతున్నాయి. ప్రపంచంలో మరెక్కడా లేని విధంగా భారత్‌లో యేటా 250 ఘనపు కిలోమీటర్ల మేర భూగర్భ జలాలు వినియోగి స్తున్నారు. దీనిపై ఏదో నామమాత్రపు నిబంధనలు ఉన్నా పట్టించుకోవడం లేదు. నిరాటంకంగా కొనసాగుతున్నది. వాస్తవంగా దేశంలో ఆరు వేల ఐదువందల డెబ్బైరెండు భూగర్భజలాల బ్లాక్లు ఉండగా వాటిల్లో మూడో వంతు బ్లాక్లులను అవసరానికి మించి వాడుతున్నారు. పరిస్థితి ఇలాగే కొనసాగితే భూగర్భ జలాలు పూర్తిగా అంత మయ్యే పరిస్థితులు ఏర్పడవచ్చునని శాస్త్రవేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల సన్నకారు, చిన్నకారు, మధ్య తరగతి రైతులు కొంతమేరకు లాభపడిన మాట వాస్తవమే అయినా నానాటికీ బోరుబావుల మీదనే ఆధారపడే పరిస్థితి పెరిగిపోతే అనేక అనర్థాలకు దారితీస్తుంది. భూగర్భజల వినియోగం మూడింతలు పెరగడం నీటి నియమాలు నీరుగారిపోతున్నాయనేందుకు సజీవ సాక్ష్యాలుగా పేర్కొనవచ్చు. పంజాబ్ లో 75శాతం, రాజస్థాన్‌లో 60శాతం, కర్ణాటక, తమిళనాడులో 40శాతం భూగర్భజలాలు అధికంగా వాడుకుంటున్నట్లు అనధికార లెక్కలు చెబుతున్నాయి. దేశ రాజధాని ఢిల్లీతో సహా పంజాబ్, రాజస్థాన్, హర్యానా, ఉత్తరప్రదేశ్‌లో ఇష్టానుసారంగా లక్షలాది కోట్ల లీటర్ల భూగర్భ జలాలు తోడేస్తున్నారు. దేశంలో మూడో వంతు జిల్లాల్లో అనేక ప్రాంతాల్లో భూగర్భజలాలు తాగు యోగ్య మైనవి కావని కేంద్రమే గతంలో అంగీకరించింది. పార్లమెం టులో ఒక ప్రశ్నకు సమాధానంగా దేశంలో రెండువందల యాభై జిల్లాల్లో ఇనుము, రెండువందల ఇరవై ఎనిమిది జిల్లాల్లో ఫ్లోరైడ్, నూట అరవై తొమ్మిది జిల్లాల్లో క్షారత, ముప్పైతొమ్మిది జిల్లాల్లో భూగర్భ జలాల్లో పాషాణ స్థాయి అధికంగా ఉన్నట్లు కేంద్రం గతంలో వివరించింది. ఇక పాతాళంలోకి దిగజారిపోతున్న జలాలనుపైకి తోడటానికి అటు విద్యుత్ కానీ, ఇటు డీజిల్ కానీ వాడకం పెరిగిపోతున్నది. మంచి నీటి కొరతను ఆసరా చేసుకొని కొందరు దళారులు మంచి నీటి వ్యాపారాన్ని విస్తరిస్తున్నారు. వేసవి వచ్చిందంటే తెలుగు రాష్ట్రాల్లో కూడా అనేక ప్రాంతాల్లో ముఖ్యంగా నగరాలు, పట్టణాల్లో మంచి నీటి వ్యాపారానికి అదుపు లేకుండా పోతున్నది. ఇప్పుడు ఈ వ్యాపారం నగరాలకు, పట్టణాలకేకాక మండల కేంద్రాలకు, గ్రామాలకు, చివరకు శివారు పల్లెలకు కూడా విస్తరించింది. భూగర్భ జలాల మట్టాలు తగ్గిపోవడం మానవాళికి ఏమాత్రం క్షేమం కాదు. ఇంకొక పక్క లక్షలాది ఎకరాలకు సరిపోయే వేలాది టిఎంసిల నీరు వివిధ నదుల ద్వారా పొంగిపొర్లి యేటా వృధాగా సముద్రం పాలవుతున్నది. ప్రజలలో అవగాహన లోపించిన ఫలితంగానే భూగర్భజలాల సమస్య రానురాను తీవ్రరూపం దాలుస్తున్నది. మంచినీటి సమస్యను పరిష్కరిం చేందుకు యుద్ధప్రాతిపదికపై చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉంది.

దూరదృష్టి లేని వ్యక్తి ఉన్నతాశయాలు సాధించలేడు. గొప్పపనులు చేపట్టలేడు.



ఉడ్రోవిల్సన్

మీరు చేయబోయే పని ఆధారంగా పేరు ప్రఖ్యాతులు పొందలేరు. చేసిన పని ద్వారా మాత్రమే.



హెన్రీఫోర్డ్

# ఒత్తిడిని జయిస్తే విజయం విద్యార్థులదే

**పంచ సూత్రాలు పాటించుకుం టూ సమయాన్ని వృధాచేయకుండా చదువుకున్నట్లయితే విద్యార్థులు వారు అనుకున్న గమ్యాలను చేయగలుగుతారు. భవిష్యత్తు విద్యార్థి చేతుల్లోనే ఉంది. ఒక వ్యక్తిని జయించే శక్తి ఏదీ లేదు, అందుకే అంటారు పెద్దలు, మీ చేతుల్లోనే మీ భవిష్యత్తు ఉందని, మీ తలరాతకు మీరే బాధ్యులు కాబట్టి, మంచి గమ్యం వైపు పయనించండి. కొన్ని కఠిన నిర్ణయాలు, నియమాలు పాటించి నట్లయితే విజయం మీ సొంతం అవుతుంది. శ్రమ నీ ఆయుధమైతే, విజయం నీ బానిస అవుతుంది. దీన్ని మరవకుండా ప్రయత్నించి నట్లయితేనే విద్యార్థులు తాము అనుకున్న లక్ష్యాలను నిర్దిష్ట గడువులోగా సాధిస్తారు.**



మోటె చిరంజీవి

ఇది పరీక్షా సమయం, ఇటు వార్షిక పరీక్షలు, అటు సెమిస్టర్ పరీక్షలు మొదలుకావడానికి కొంత సమయం మాత్రమే ఉంది. విద్యార్థుల్లో ఆందోళన మొదలైంది. ఇంటర్ పరీక్షలు మొదలయ్యాయి. ఇంకాకొద్ది రోజుల్లో పదవ తరగతి, డిగ్రీ, అలాగే పిజి, మొదలైన పరీక్షలు మొదలు కానున్నాయి. ఈ పరీక్షల్లో విద్యార్థులు సరైన జాగ్రత్తలు తీసుకుంటే విజయాలు సాధిస్తారు. తెలంగాణలో ఇంటర్మీడియాట్ ప్రాక్టికల్ పరీక్షలు ఇటీవలే అయిపోయాయి. ఇక మెయిన్ పరీక్షలకు కొద్ది సమయం మాత్రమే ఉంది. ఇలా ముఖ్యమైన పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు కొన్ని సూచనలను తప్పక పాటించినట్లైతే మంచి మార్కులు సొంతం చేసుకోవచ్చు. పరీక్షలు ప్రారంభమయ్యాయని ప్రణాళిక లేకుండా చదవకూడదు. సరైన నిద్ర లేకుండా నైట్ అవుట్ చేసి ఆరోగ్యాన్ని పాడు చేసుకోకూడదు. పరీక్ష రాసే విద్యార్థులు కొన్ని జాగ్రత్తలు పాటించినట్లయితే వారు రాసే పరీక్షల్లో మంచి విజయం సాధిస్తారు. విద్యార్థులు రాబోయేపరీక్ష సెంటర్ ముందుగానే చూసి పెట్టుకోవాలి. పరీక్షకు వెళ్లేటప్పుడు హాల్‌టికెట్, పరీక్ష ప్యాడ్ తప్పనిసరిగా తీసుకెళ్లాలి. ప్రశ్నపత్రం ఇచ్చిన వెంటనే గాబరాగా కాకుండా ప్రశాంతంగా ఒకటికి రెండు సార్లు ప్రశ్నపత్రం చదువుకోవాలి. తర్వాత అందులో చదువని ప్రశ్నలు ఉన్నా కంగారు పడవద్దు. ఎందుకంటే ఇంకా చాలా ఇతర ప్రశ్నలుంటాయి గనుక ప్రశ్నపత్రంలో అన్ని తెలిసిన ప్రశ్నలే రావు. చదివిన ప్రశ్నలే రావు. అలాంటప్పుడు మనస్సు ను నిర్మలంగా, నిశ్చలంగా ఉంచుకొని సమాధానాలను రాయాలి. విద్యార్థుల మేధస్సు ను పరీక్షించడానికి కొన్ని స్థాయిలలో ప్రశ్నలు అడగడం జరుగుతుంది. కావున ఎటువంటి టెన్షన్ లేకుండా, కూల్‌గా ఆలోచించినట్లయితే విద్యార్థులు పరీక్షలను బాగా రాయగలుగుతారు. పరీక్ష రాసేటప్పుడు ఇచ్చిన సెక్షన్, ప్రశ్న నెంబర్, స్పష్టంగా మార్జిన్‌లో మాత్రమే రాయాలి. విద్యార్థులు వారికి తెలిసినవి, వారు చదివిన ప్రశ్నలను మొదట ఎంచుకని జవాబులను స్పష్టంగా రాయాలి. అలా మార్జిన్ లో మాత్రమే రాయాలి. అలా రాసినప్పుడు విద్యార్థులకు కొంత ఉపశమనం కలిగి, నేను రాయగలను అనే నమ్మకం ఏర్పడుతుంది. అంతేగానీ మొదటనే కొట్టివేతలతో అసంపూర్తిగా సమాధానాలను రాయరాదు. మొదటగా పూర్తి జవాబులు వచ్చిన వాటిని రాసిన పిదప, మిగతా జవాబులను రాయాలి. అవసరమైన చోట జవాబులకు సంబంధించిన చిత్రాలు కొట్టివేతలు లేకుండా వేయలి. వాటికి కూడా మార్కులు ఉంటాయి కాబట్టి అవసరం ఉన్న జవాబుకు మాత్రమే ఆన్సర్ షీట్‌లో చిత్రాలను గీయాలి. ఒక జవాబు పూర్తి అయిపోయాక పెన్సిలుతో కానీ పెన్నుతో కానీ అడ్డగా ఒకలైన్ డ్రా చేసి మరొక ప్రశ్నకు జవాబు మొదలు పెట్టాలి. పరీక్షా పత్రంపై మీ సొంత వివరాలు అనగా ఫోన్ నెంబర్, మీ అడ్రస్ లాంటివి రాయకూడదు. ఒక ప్రశ్నకు ఎంత వరకు సమాధానం రాయగలవో, అంత వరకు ఖచ్చితంగా రాయాలి. ఒకవేళ పూర్తిగా విద్యార్థులు రాయలేకపోయినా, రాసిన జవాబును బట్టి మార్కులు వేసే అవకాశం ఉంటుంది. ప్రశ్నకు కేటాయించిన మార్కులను బట్టి మార్కులు వేసే అవకాశం ఉంటుంది. ఎక్కువ మార్కులు ఉన్నదానికి ఎక్కువ పంక్తుల్లో సమాధానం రాయాలి. తక్కువ మార్కులు ఉన్న వాటికి తక్కువ పంక్తుల్లో సమాధానం రాయలి. పిల్లలు పరీక్షా కాలంలో పరీక్షకు వెళ్లే ముందు వారివారి వస్త్రధారణ మీదనే సమయం కేటాయించుతారు. త్వరగా తయారయ్యే విధంగా ఉండే దుస్తులను ఎంచుకొని వాటిని ధరిస్తే మంచిది. అలంకరణపై దృష్టి పెట్టడం ఇది ఎంత మాత్రం మంచిది కాదు. ఇక్కడ ఒక్క



విషయం మరువరాదు. సంవత్సర కాలం చదివిన అంశాలను గుర్తు పెట్టుకుని విజయవంతంగా పరీక్ష రాయడానికి, విద్యార్థులు తమ సమయం కేటాయించాలి. అంతే గానీ ఇతర అనవసర విషయాలపై మాత్రం దృష్టిపెట్టరాదు. సమయం ఉంటే రాయవలసిన దాని కన్నా ఎక్కువ జవాబురాస్తే మంచిది. ఇక ఇంటి వద్ద విద్యార్థులు సెల్ ఫోన్‌కు ఆటలకు దూరంగా ఉండాలి. దానివల్ల మనకు తెలియకుండానే ఎక్కువ సమయం వృధా అవుతుంది. పరీక్షా సమయంలో టీవీ, సెల్‌ఫోన్, సినిమాలు, కంప్యూటర్‌కు దూరంగా ఉంటే చాలా మంచిది. ఎంటర్టైన్మెంట్‌కు కాకుండా ఎడ్యుకేషన్‌కు ప్రయారిటీ ఇవ్వాలి. పరీక్ష సమయంలో సులువుగా జీర్ణమయ్యే ఆహారం తీసుకుంటే మంచిది ఎక్కువగా నూనె పదార్థాలు, జంక్ ఫుడ్‌లకు దూరంగా ఉండాలి. ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి పోషక విలువలతో కూడిన ఆహారాన్ని విద్యార్థులు తీసుకోవాలి. ఎక్కువ సమయం చదవడం వల్ల శక్తి ఎక్కువ ఖర్చువుతుంది. కాబట్టి వీలైనంత వరకు పండ్ల రసాలు, పండ్లు, సులువుగా జీర్ణమయ్యే పదార్థాలను ఆహారంగా తీసుకుంటే మంచిది. ఫాస్ట్‌ఫుడ్స్ తీసుకోవడం వల్ల, అనారోగ్యం పాలైతే ఈ సమయంలో పరీక్షలు మంచిగా రాయక, ఇబ్బందులు పడాల్సి వస్తుంది. సెల్‌ఫోన్, స్మార్ట్ గడియారాలు పరీక్ష హాలుకు తీసుకు వెళ్లకూడదు. ఏదైనా పరీక్ష సమయంలో చిన్న అనారోగ్య సమస్య ఉన్ననూ ప్రతీ సెంటర్లో ప్రథమ చికిత్స ఏర్పాటు ఉంటుంది కాబట్టి ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ, అనుకున్న లక్ష్యాలను సాధించాలి. పోషకాలు కలిగిన ఆహారాన్ని మాత్రమే క్రమం తప్పకుండా తీసుకోవాలి. నీటిని బాగా తీసుకోవాలి. విద్యార్థులు తమ భవిష్యత్‌ను మంచిగా మలచుకోవటం వారి చేతుల్లోనే ఉంటుంటుంది. ఆ విషయం మరువరాదు. విజయం కావాలంటే దానికి తగిన శ్రమ చేయాలి. పరీక్షల్లో విద్యార్థులు విజయం సాధించాలంటే ఒక ప్రణాళిక ప్రకారం చదవాలి. పంచ సూత్రాలను పాటించాలి. నాలెడ్జి డిసిప్లేన్, కాన్సన్ట్రేషన్, హానెస్ట్ హార్డ్‌వర్క్ వీటితోపాటు అతి ముఖ్యంగా పంచువాలిటీ అనగా సమయపాలన పాటించాలి. ప్రణాళిక ప్రకారం ఒక క్రమశిక్షణతో నీతిగా, నిజాయితీగా ఏకాగ్రతతో జ్ఞాన సముపార్జన కోసం చదవాలి. ముందు నుండే విద్యార్థులు ఎప్పటికప్పుడు ఒక్కో చాప్టర్‌ను చదువుకొని, చదువుకున్న జవాబులను మరల చూసుకోవడానికి సమయం ఉండేట్టుగా చూసుకోవాలి. పూర్వపు ప్రశ్నపత్రాలను గమనించి చదవాలి. తద్వారా ఎటువంటి ప్రశ్నలు పరీక్షల్లో అడుగుతారో తెలుస్తుంది. గాబరా పడకుండా, పరేషాన్ కాకుండా పరీక్ష సమయంలో అతిముఖ్యంగా సమయపాలన పాటించాలి. ఒక్కో ప్రశ్నకు మార్కులను బట్టి కొంత నిర్దిష్టమైన సమయాన్ని పెట్టుకుని సమాధానం రాయాలి. పరీక్ష హాలుకు గంట ముందే చేరుకోవాలి. ఇచ్చిన నిర్దిష్ట సమయము కంటే ముందుగానే పరీక్ష మొత్తము పూర్తి చేసి, జవాబులను మరలా చూసుకోవాలి. వీలైతే సమయం ఉంటే ఎక్కువ సమాధానాలు రాయడానికి ప్రయత్నించాలి. విద్యార్థులు ఏమైనా చెడువ్యసనాలు కలిగిఉంటే వాటిని మానుకోవాలి. ముందుగా ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి. ఆరోగ్యం బాగుండాలి అంటే పోషక విలువలు కలిగిన పౌష్టికాహారాన్ని విద్యార్థులకు అందించాలి. నిద్రపోకుండా చదవడం ఆరోగ్యానికి మంచిది కాదు. కాబట్టి సమయానుకూలంగా నిద్రపోయి, చదివినంత సేపు కష్టంతో కాకుండా ఇష్టంతో చదవాలి. పరీక్ష ఆ సమయంలో ఇంట్లో ఉన్న పెద్దలు పిల్లల ముందు గొడవపడడం, ఇంటిసమస్యలను పిల్లలముందు చర్చించకుండా ఉంటే చాలా మంచిది. ఈ ప్రభావం కూడా విద్యార్థుల పైన పడి, పరీక్షను బాగా రాయలేకపోతారు. పరీక్ష విద్యార్థులకే కాదు, తల్లితండ్రులు, విద్యార్థులకు బోధించిన ఉపాధ్యాయులకు, కళాశాలలో ఎక్కువ మంది విద్యార్థులకు ర్యాంకులు రావడానికి ప్రయత్నించే యాజమాన్యాలకు కూడా. ప్రణాళిక, పద్ధతి ప్రకారం చదువుకున్నట్లయితే విద్యార్థులు వారు అనుకున్న గమ్యాలను చేరగలుగుతారు. పంచ సూత్రాలు పాటించుకుంటూ సమయాన్ని వృధాచేయకుండా చదువుకున్నట్లయితే విద్యార్థులు వారు అనుకున్న గమ్యాలను చేయగలుగుతారు. భవిష్యత్తు విద్యార్థి చేతుల్లోనే ఉంది. ఒక వ్యక్తిని జయించే శక్తి ఏదీ లేదు, అందుకే అంటారు పెద్దలు, మీ చేతుల్లోనే మీ భవిష్యత్తు ఉందని, మీ తలరాతకు మీరే బాధ్యులు కాబట్టి, మంచి గమ్యం వైపు పయనించండి. కొన్ని కఠిన నిర్ణయాలు, నియమాలు పాటించి నట్లయితే విజయం మీ సొంతం అవుతుంది. శ్రమ నీ ఆయుధమైతే, విజయం నీ బానిస అవుతుంది. దీన్ని మరవకుండా ప్రయత్నించి నట్లయితేనే విద్యార్థులు తాము అనుకున్న లక్ష్యాలను నిర్దిష్ట గడువులోగా సాధిస్తారు. ●

# రష్యా,ఉక్రెయిన్ ఏం సాధించాయి?

కనుమ ఎల్లారెడ్డి

రష్యా, ఉక్రెయిన్ యుద్ధం రెండేళ్లు పూర్తిచేసుకుని మూడో యేటా ప్రవేశించింది. యుద్ధ నివారణకు దేశాలు చేస్తున్న ప్రయత్నాలు ఫలించడం లేదు. దానికి తోడు రెండు దేశాలు పట్టువిడువటం లేదు. అటు రష్యా కాని, ఇటు ఉక్రెయిన్ కాని తగ్గడం లేదు. పరస్పరం దాడి చేసుకుంటూనేఉన్నాయి. కాని పౌరుల భద్రత ఏ దేశంలోనూ ఆలోచించడం లేదు. శాంతిని కోరుకునే ఐక్యరాజ్య సమితి సైతం చేతులు ఎత్తివేసింది. ఇక శాంతిఎక్కడా? మీ విమానాలు మేము కూల్చాం, మీ క్షిపణులు మేము కూల్చాం అని పరస్పర ప్రకటనలు రెండు దేశాలు గుప్పించుకుంటున్నాయి. రాజీ మార్గమేది కనపడటం లేదు. ఒక దశలో ఉక్రెయిన్, రష్యా స్వాధీనం చేసుకున్న మా ప్రాంతాలు మాకు ఇస్తేయుద్ధం ఆగుతుంది అంటే రష్యా, ఉక్రెయిన్ నాటో కూటమిలో లేను అనే భరోసా ఇస్తే యుద్ధం ఆపేస్తాం అని ప్రకటించాయి. కాని ఇవి ఏవి కుదిరేవి కాదు. ఇలా పొంతన లేని మాటల ద్వారా రెండు దేశాలున్నాయి. ఉక్రెయిన్‌కు అన్నివిధాలా సహాయం అందిస్తామని కెనడా, బ్రిటన్, అమెరికా ప్రకటించడంతో ఉక్రెయిన్ రెచ్చిపోతోంది. ఉక్రెయిన్ అమెరికా బలం చూసుకునే మిడిసిపడుతోంది. అమెరికా కూడా ఉక్రెయిన్‌కు ఆర్థిక సహకారం అందిస్తూ యుద్ధానికి పరోక్షంగా కారణమైంది. రష్యా ఉక్రెయిన్ బలబలాలు సమీక్షిస్తే రష్యానే బలంగా కనిపిస్తోంది. ఉక్రెయిన్‌కు పశ్చిమ దేశాలు సహాయ సహకారాలు లేకపోతే రష్యాదే పై చేయిఅయి ఉండేది. అమెరికా ఎప్పుడైతే ఉక్రెయిన్ పక్షం నిలిచిందో జెలెన్‌స్కీ ఉబ్బిపోయాడు. అదే అమెరికా చేసిన తప్పిదం. లేకపోతే ఉక్రెయిన్ కొంచెం ప్రతిఘటించిన రష్యా అణచి వేసేది. తద్వారా రష్యా ఆధీనంలో ఉక్రెయిన్ ఉండేది. సమస్య ఇంత వరకు వచ్చేది కాదు. అంటే అమెరికా అండ పుష్కలం. దానికి తోడు జర్మనీ ఒక అడుగు ముందుకేసి ఉక్రెయిన్‌కు సహాయం అందిస్తూనే ఉంటాం అని చెప్పడం గమనార్హం. ఇలా పలుదేశాలు ఉక్రెయిన్‌కు సంఘీభావం ప్రకటించారు. ఈపోరులో గెలుపు ఉక్రెయిన్‌దే అని పశ్చిమదేశాలు చెప్పడంతో ఉక్రెయిన్‌కు ఊతం లభించినట్లు అయింది. అందుకే రష్యా తనబలాన్ని పెంచుకుంటోంది. కొత్త,కొత్త మిస్సైళ్లను తయారు చేస్తోంది. అది చూసే కెనడా కొన్ని వస్తువుల ఎగుమతులను రష్యాకు పూర్తిగా నిషేధం విధించింది. ఎన్ని మిస్సైళ్లను రష్యా తయారు చేసినా దీటుగా ఎదుర్కొనే శక్తి ఉక్రెయిన్‌కు ఉంది. ఆ దిశలోనే రష్యా నిఘా విమానం నేలమట్టం చేశాం అని ఉక్రెయిన్ ప్రకటించుకుంది. అయితే రష్యాకు బాలిస్టిక్ క్షిపణులను సరఫరా చేసేందుకు ఇరాన్ విముఖత చూపింది. మేము శాంతికి ప్రాముఖ్యంఇస్తాం. యుద్ధంలో మా పాత్ర ఉండదు అని ఇరాన్ ప్రకటించింది. ఇది ఇలాఉండగా ఐక్యరాజ్యసమతి ప్రధాన కార్యదర్శి గుటేరస్ రష్యా ఐక్యరాజ్యసమితి చార్టర్, అంతర్జాతీయ చట్టం అతిక్రమిస్తోంది అని తన ఆవేదన వెళ్లగక్కారు. శాంతి కోసం రెండు దేశాలు తమ ప్రయత్నాలను ముమ్మరం చేయాలి. ఏదో ఒక పరిష్కారం రెండుదేశాలు వెతకాలి. లేకపోతే శిథిలమైనా దేశాలకిందకు రష్యా, ఉక్రెయిన్ వస్తాయి. ఇది మానవాళికి అతిపెద్ద ముప్పు. అప్పుడు దేశాల పునర్మిర్మాణం తలకుమించిన భారం అవుతుంది అని గుటేరస్ వేదనతో చెప్పడం గమనార్హం. అటు రెండు దేశాలను ఒప్పించాలి అంటే మధ్య మార్గంగా భారత్ ముందుకురావాలి. ఎందుకంటే భారత్ శాంతికాముక దేశం. భారత్ తీసుకువచ్చే ఫార్ములాను రష్యా, ఉక్రెయిన్ గౌరవించాలి. అప్పుడే యుద్ధం సమాప్తి కాగలదు. ●

# ప్రజావాక్కు



## ఒక్కసారి ఆలోచించండి!

ఉచిత పథకాలు ఎన్ని చేసినా ప్రజలకు అవి మేలు చేయడంఅటుంచి, వారిబతుకులు మరింత భారమవుతున్నాయి. ఈపథకాలు వికలాంగులకు, వృద్ధులకు, పేద రైతులకు ఉపయోగకరంగా ఉంటాయి. అన్ని వర్గాల ప్రజలకు అవసరమైన నిత్యావసర వస్తువుల ధరలు, పెట్రో ధరలు, స్కూల్, కాలేజీల ఫీజులు విపరీతంగా పెరిగిపోతున్నాయి. వీటిని అదుపు చేయడానికి ఏ రాజకీయ నాయకుడు ప్రయత్నించడం లేదు. ఎంతసేపు తమ ఓటు బ్యాంకును పెంచుకోవడానికే ప్రయత్నిస్తున్నారే తప్ప ప్రజల గురించి ఆలోచించడం లేదు. దేశంలో ఎక్కడ చూసినా ఏదో ఒక సమస్య. ఆందోళన, అలజడి వీటి గురించి ఆలోచించనినాయకులు అధికారంకోసం ఉపన్యాసాలు మాత్రం ఇస్తుంటారు. ప్రజలకు కావలసింది ఉపన్యాసాలు కాదు.

- కె. నాగేంద్ర, హైదరాబాద్

## ప్రతి పంచాయతీలో బడి

నిరుపేద విద్యార్థులకు విద్య దూరం కాకుండా ప్రతి పంచాయతీలో బడి ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాలు జారీ చేయడం అభినందనీయం. తగినంత మంది విద్యార్థులు లేకపోవడం, ఏకో ఉపాధ్యాయ పాఠశాలలు ఉండడం, ఉపాధ్యాయ ఖాళీలు, ప్రైవేట్ పాఠశాలల ప్రభావంతో పలు పంచాయతీల్లో గత రెండేళ్లుగా అనేకప్రాథమిక పాఠశాలలు మూతపడ్డాయి. ఇలా మూతపడిన పాఠశాలలు ప్రతి మండలంలోనూ ఉన్నాయి. ముఖ్యమంత్రి తాజా ఆదేశాలతో పేద విద్యార్థులకు సర్కారు చదువులు అందుబాటులోకి వస్తున్నాయి. డిఎస్సీ నిర్వహించి ఉపాధ్యాయ ఖాళీలను భర్తీ చేస్తే తిరిగి తెరుచుకోనున్న పాఠశాలలు విద్యార్థులతో కళకళ లాడుతాయి.

-చల్లా చంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

## రోడ్లు బాగు చేయండి

రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాలసంఖ్య రోజురోజుకూ పెరుగుతూనే ఉంది. దీనికి ప్రధాన కారణం రాష్ట్రంలో ఎక్కడ చూసినా రోడ్లు గుంతలుపడి ఉండటమే. ద్విచక్ర వాహనదారులు, ఆటో ప్రయాణికులు ఎక్కువగా ప్రమాదాలకు గురవుతున్నారు. ప్రజల ప్రాణాలు గాల్లో కలిసిపోతున్నా పాలకులు మాత్రం స్పందించడంలేదు. ప్రభుత్వం స్పందించి త్వరితగతిన రోడ్డు పునర్నిర్మాణ పనులు చేపట్టాలి.

-తూలుగు రమణారావు, విజయనగరం

## ప్లాస్టిక్‌కు ప్రత్యామ్నాయం వాడాలి

మనదేశంలో యేటా సుమారు3.10మిలియన్ టన్నుల ప్లాస్టిక్ ఉత్పత్తి అవుతుంది. 2030 నాటికి 619 మిలియన్ టన్నులు అవుతుందని శాస్త్రవేత్తలు అంచనా వేశారు. ప్లాస్టిక్ మన జీవితాన్ని చిన్నాభిన్నం చేస్తుంది. వీధులు, మురికికాలువలు ప్లాస్టిక్ చెత్తతో నిండుతున్నాయి. ప్లాస్టిక్ భూమిలో కలవడానికి సుమారు వెయ్యి సంవత్సరాలు పడుతుంది. దీని మూలంగా నేల కాలుష్యం జరిగి భూగర్భజలాలు విషపూరితం అవుతున్నాయి. కాల్చితే పర్యావరణం కాలుష్యం జరుగుతుంది. పర్యావరణ సమతుల్యత దెబ్బతింటుంది. ప్లాస్టిక్ వాడకం మన ఆరోగ్యానికి హానికరం. ప్లాస్టిక్ వలన జరిగే హానిని అందరూ గుర్తించి, హానికరం కాని ప్రత్యామ్నాయాలు వాడాలి.

-మా.శ్రీ.రాజు, పాల్వంచ

## నైతిక విలువల పతనం

నేడు సమాజంలో నైతిక విలువలు చాలా వరకు తగ్గాయి. ప్రశ్నించేవారు, సహాయం చేసేవారు, ఆ నలుగురు లేరు. ఎవరికి ఇష్టమొచ్చినట్లు వాళ్లుఉంటున్నారు. ఒక ఇంట్లో ఉండేవారు సెల్‌ఫోన్లతో మాట్లాడుకోవాల్సిన పరిస్థితి. అక్రమ సంబంధాలు, నైతిక పతనం షరామామూలే. గురుశిష్యులు, భార్యభర్తల సంబంధాలు సరిగ్గా లేవు. కనుక మారుతున్న సమాజాన్ని మార్చాలి. మోరల్‌సైన్స్ అనేది ప్రతి డిగ్రీ స్థాయిలో ఉండాలి. మోరల్ సైన్స్ పాస్ అయిన వారికే డిగ్రీ పట్టా ఇవ్వాలి. డిగ్రీ క్లియరెన్స్ కోర్సు అనేది ఉండాలి.

-కె.విరప్రసాద్, విశాఖపట్నం

## వృధా నీటిని అరికట్టాలి


ప్రతిరోజు ఉదయం గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని పలు కాలనీలలో రోడ్లపై నీరు పది ప్రవహంలా ప్రవహిస్తూ ఉంటున్నది. విచ్చలవిడిగా నీళ్లను ఇల్లువాకిలి ద్విచక్ర వాహనాలు, కార్లను శుభ్రం చేయడానికి వాడటం వల్ల ఈ పరిస్థితి ఏర్పడుతున్నది. పండుగలు, పబ్బల రోజులలో పరిస్థితి విపరీతంగా ఉంటున్నది. గత కొన్ని సంవత్సరాలుగా అతివృష్టి వర్షాలకు హైదరాబాద్ చుట్టుపక్కల ఉన్న చెరువులు ఇతర రిజర్వాయర్లోకి నీరు చేరుతుంది. ఎండకాలంలో నీటి కొరత ఏర్పడే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. ఉన్ననీటిని వృధా చేయకుండా అవసరమైన వాటికి సరైపోయే నీటిని మాత్రమే వాడుకొని నీటి వృధాను అరికట్టాల్సిన బాధ్యత అందరిపై ఉంది.

-దండంరాజు రాంచందర్‌రావు, పాతబోయినపల్లి

# 'రామన్ ఎఫెక్ట్' విద్యార్థులపై ప్రభావం చూపేనా?

ప్రొఫెసర్ దేవరాజు మహారాజు

భారత రత్న, సర్ సి.వి రామన్ భౌతిక శాస్త్రంలో నోబెల్ బహుమతి సాధించిన వాడిగా అందరికీ తెలుసు. కానీ ఒక మహోన్నతమైన వ్యక్తిగా జాతీయవాదిగా, దేశభక్తుడిగా చాలా కొద్ది మందికే తెలుసు. స్వలాభం కోసం దేశాన్ని అమ్మడానికైనా సిద్ధపడే కుట్రదారులు. పైరవీకారులు, కార్పొరేట్లు రాజకీయ నాయకులు, ఆధ్యాత్మిక గురువులు ఆయన జీవితంలోంచి ఎన్నో విషయాలు తెలుసుకుని ఆచరించాల్సి ఉంది. ముఖ్యంగా యువతీయువకులు ఆయన జీవితంలోంచి ఎంతో స్ఫూర్తి పొందాల్సి ఉంది. ప్రాయోగిక విజ్ఞానం కేవలం తమకే సాధ్యమని యూరోప్ దేశాలు విర్రవీగుతున్న దశలో బ్రిటిష్ ఇండియాలోని ఒక భారతీయుడు, ఏ అవకాశాలు లేని ఒక మారుమూల గ్రామంలో పుట్టినవాడు, నెలకు పది రూపాయల జీతంతో జీవితం వెళ్లబోస్తున్న ఒక కాలేజీ ట్యూటర్ సుపుత్రుడు విదేశాలలో పెద్దపెద్ద చదువులు చదవకుండానే, పెద్దపెద్ద ప్రయోగశాలలు చూడకుండానే తనకు తానుగా ఒక కాకలు తీరిన శాస్త్రజ్ఞుడిగా తయారై, నోబెల్ బహుమతి సాధించి, దేశంలో అనేక పరిశోధనా సంస్థలు స్థాపించి, సర్వస్వం దేశానికి అర్పించగలగడం కేవలం చంద్రశేఖర వెంకటరామన్ వంటి అద్భుత వ్యక్తులకు మాత్రమే సాధ్యపడుతుంది. తమిళనాడులో తిరుచునాపల్లి సమీపంలో 1888నవంబర్ 7న పుట్టిన సి.వి.రామన్‌కు ప్రపంచం గొప్ప శాస్త్రవేత్తగా గౌరవించింది. అయితే ఆయనలో చిన్నప్పటి నుంచి ఒక కవి, ఒక సంగీతకారుడు, ఒక భాషావేత్త ఉన్న విషయం ఎవరూ అంతగా పట్టించుకోలేదు. వివేచన, విశాల దృక్పథంతోనే ఆయన విశ్వమానవుడు అయ్యాడు. సంగీత ధ్వనులకు విపరీతంగా ప్రభావితమయ్యేవాడు. అయితే వాటి లయలో కొట్టుకుపోకుండా, వాటిని శాస్త్రీయంగా విశ్లేషించాలని అనుకునేవాడు. ఆరకంగా ఆయన దృష్టిధ్వని తరంగాలపైకి వెళ్లింది. రామన్ చదువుకునే పాఠశాల సముద్ర తీరాన ఉండేది. తరగతి గది లోంచి చూస్తే లేచిపడే సముద్ర కెరటాలు కనిపిస్తూఉండేవి. బాల్యంలో రామన్ సముద్రాన్ని తదేకంగా చూస్తూ ఉండేవాడు. అలా సి.వి.రామన్ బాల్యదశలో విశాఖసముద్రం ఎంతగానో ప్రభావితం చేసింది. ఆ తర్వాత చాలా కాలానికి ముప్పైయవ యేట ఆక్స్‌ఫర్డ్ విశ్వవిద్యాలయంలో యూనివర్సిటీ కాంగ్రెస్‌లో పాల్గొనేందుకు ఇంగ్లాండ్ వెళుతున్నప్పుడు మధ్యదార సముద్రపు నీటి రంగు మళ్లీ అతనిని మేల్కొపిలింది. నౌకాయానం చాలా మందికి విసుగ్గా ఉంటే రామన్‌కు మాత్రం ఉత్సాహంగా, ఉత్కంఠభరితంగా సాగింది. ఎందుకంటే ఆయన నౌకనే ప్రయోగశాల చేసుకున్నాడు. డెక్ మీద నిలబడి ఆకాశాన్ని, చుక్కల్ని, నీలి సముద్రాన్ని




తదేకంగా పరిశీలిస్తూ వెంట తెచ్చుకున్న చిన్నచిన్న పరికరాలతో సముద్రపు నీటి నమూనాలు పైకి లాగి ప్రయోగాలు జరిపి చూశాడు. అప్పటి ఒక ప్రఖ్యాత శాస్త్రవేత్త లార్డ్ రేలై నీలాకాశపు ప్రతిబింబం సముద్రంపై పడడం వల్ల సముద్రం నీలంగా ఉంది అన్ని అన్నాడు. కానీ అది సత్య దూరమని రామన్ నిరూపించగలిగాడు. సముద్రం స్వతహాగా నీలంగా ఉందని రామన్ ఆ ప్రయాణంలో నిర్ధారించుకున్నాడు. అది 1921 తను భారతదేశం తిరిగి వెళ్లాక, ఆ విషయంపైనే విస్తృతంగా పరిశోధనలు జరపాలని నిర్ణయించుకున్నాడు. అంతేకాదు ఆ పని చేసి చూపించాడు. కేవలం ఆరేళ్ల కాలంలో అంటే 1927లో 'రామన్ ఎఫెక్ట్'ను ప్రపంచానికి ప్రకటించాడు. రెండు, మూడేళ్ల ప్రపంచవ్యాప్తంగా రామన్ ఎఫెక్ట్ మీద చర్చలు జరిగాయి. విశ్లేషణలూ, పరిశీలనలు జరిగాయి. విచిత్రం ఏమిటంటే 1930లో నోబెల్ బహుమతులు ప్రకటించడానికి కొన్ని నెలలముందే సి.వి. రామన్ స్టాక్‌హోమ్ వెళ్లి రావడానికి టికెట్స్ బుక్ చేసుకున్నాడు. అదొక పిచ్చిపనిగా అనిపిస్తుందికానీ, ఆయన ఆత్మ విశ్వాసం అలాంటిది. తెల్లవాళ్ల ప్రాబల్యం ఎక్కువగా ఉన్న చోట ఒక నల్లవాడికి అందునా దక్షిణ భారత యువకుడికి నోబెల్ రావడం అయ్యేపని కాదని అందరూ అనుకుంటున్న సమయంలో, ఆయన తన అచెంచల ఆత్మవిశ్వాసాన్ని నమ్ముకుని ఉండడం సామాన్య విషయమా? కేవలం రికార్డుల కోసం కొందరు వెర్రిమొర్రి పనులెన్నో చేస్తుంటారు. కానీ ప్రపంచ యువతీయువకులెవరైనా, సరే సర్ సి.వి.రామన్ రికార్డులను అధిగమించగలరేమో పోల్చుకుని చూసుకోవచ్చు. వైజ్ఞానిక పరిశోధనారంగంలో రాజకీయాల జోక్యంఏమాత్రం సహించని సర్ సి.వి రామన్ బెంగళూరులోని ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్‌సైన్స్ డైరెక్టర్ పదవి తనకుతానై వదులుకున్నాడు. హాలెండ్‌లోని ప్రముఖ పరిశోధనా సంస్థ డైరెక్టర్ పదవి ఇస్తామని ఆహ్వానిస్తే మర్యాదగా సున్నితంగా తిరస్కరించాడు. ఎందుకంటే తన సేవలు జీవితాంతం మాతృభూమికే అర్పించాలని దృఢంగా నిశ్చయించుకున్నాడు కాబట్టి. అలాంటి మరో అతి సున్నితమైన కారణం వల్లనే లండన్ రాయల్ సొసైటీ ఫెలోషిప్‌కు రాజీనామా చేశాడు. వీటన్నిటి కంటే మరెంతో ముఖ్యమైన విషయం మరొకటి ఉంది. భారత ఉపరాష్ట్రపతి పదవికి ఆహ్వానం వస్తే ఆయన ఏమాత్రం తొణకకుండా, బెణకకుండా వద్దన్నాడు. బాధ్యతాయుతమైన ఒక శాస్త్రవేత్తగా ఆయన ఉండదలిచాడు. రాజకీయాలు పరిపాలనా వ్యవహారాల మధ్య తనలోని శాస్త్రజ్ఞుణ్ణి ఆయన అణగదొక్కదలచుకోలేదు. ఏ కొద్దిపాటి ఆసరా దొరికినా, విదేశాలకు పరుగులు తీసేవారూ. ఏ చిన్నపాటి ఉన్నత పదవి లభిస్తుందన్నా నైతికంగా దిగజారే వారు ఇప్పుడే మన మధ్యే ఉన్నారు. 'రామన్ ఎఫెక్ట్' పేరుతో 28 ఫిబ్రవరి 1928 సి.వి. రామన్ తన పరిశోధనల్ని ప్రతిపాదించాడు. ఆ రోజును గుర్తు చేసుకుంటూ దేశ ప్రజలలో వైజ్ఞానిక స్ఫూర్తిని నింపడానికి అదే ఫిబ్రవరి 28ని మనం జాతీయ వైజ్ఞానికదినంగా జరుపుకుంటున్నాం. అయితే సర్ సి.వి.రామన్‌కు నోబెల్‌పురస్కార ప్రదానం 1930 లో జరిగింది. ఇది మన భారత దేశానికే కాదు. మొత్తం ఆసియా ఖండానికే తొలి నోబెల్ బహుమతి అయింది. ●

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# భారత్-బ్రిటన్ సముద్రగర్భ కమ్యూనికేషన్ కేబుల్‌పై హౌతీల దాడి

**లండన్, ఫిబ్రవరి 27:** ప్రపంచ కమ్యూనికేషన్ వ్యవస్థలకు జీవనాడి వంటి సముద్రగర్భ కేబుల్స్‌పై హౌతీలు దాడులు మొదలుపెట్టినట్లు అనుమానాలు బలపడుతున్నాయి. తాజాగా భారత్-బ్రిటన్ మధ్య ఉన్న కమ్యూనికేషన్ లైన్ సహా నాలుగింటిపై దాడులు చేసినట్లు కథనాలు వెలువడుతున్నాయి. వీటిల్లో భారత్-ఐరోపా మధ్య సేవలు అందించేవి అధికంగా ఉన్నట్లు భావిస్తున్నారు. యెమన్ తీర జలాల అడుగు నుంచి పరిచిన నాలుగు కమ్యూనికేషన్ తీగలు ఈ దాడుల్లో దెబ్బతిన్నట్లు తెలిసింది. వీటిల్లో ఒక దానిని నిర్వహించే సంస్థ ఇప్పటికే ఈ అంశాన్ని ధ్రువీకరించింది. మొత్తం నాలుగు సముద్ర గర్భ కమ్యూనికేషన్ లైన్లు దెబ్బతిన్నట్లు కొన్ని కథనాలు పేర్కొన్నాయి. డేటా సెంటర్ డైనమిక్స్ ఇదే రకమైన అనుమానాలు వ్యక్తం చేస్తోంది. దెబ్బతిన్న వాటిల్లో ఎఎఇ-1, సీకామ్, యూరప్-ఇండియా గేట్‌వే, టాటా గ్లోబల్ నెట్‌వర్క్ అట్లాంటిక్‌కు చెందినవి ఉన్నట్లు తెలుస్తోంది. ఎఎఇ-1 కేబుల్: ఇది తూర్పు ఆసియాను ఈజిప్ట్ మీదుగా ఐరోపాతో అనుసంధానిస్తుంది. అంతేకాకుండా చైనాను ఖతర్, పాకిస్థాన్ మీదుగా పశ్చిమ దేశాలతో కలుపుతుంది. యూరప్ ఇండియా గేట్‌వే (ఇఐజి) కేబుల్: దక్షిణ ఐరోపా ప్రాంతం మీదుగా



ఈజిప్ట్, సౌదీ, జిబూటి, యుఎఇ, భారత్‌కు కమ్యూనికేషన్ సేవలు అందిస్తుంది. సీకామ్ కేబుల్: ఐరోపా, ఆఫ్రికా, భారత్, దక్షిణాఫ్రికా దేశాలను అనుసంధానిస్తుంది. సీకామ్- టాటా కమ్యూనికేషన్స్ కలిసి పని చేస్తాయి. ఎర్ర సముద్రంలో నౌకల రక్షణకు అమెరికా సంకీర్ణసేనలు సిద్ధమైన వేళ, బాబ్-ఎల్-మండెప్ వద్ద నుంచి వెళ్లే సముద్ర గర్భ ఇంటర్నెట్ కేబుళ్లను ధ్వంసం చేస్తామని హూతీలు హెచ్చరించారు. ఈ మేరకు వారు టెలిగ్రామ్‌లో సందేశాలు ఉంచారు. కొన్ని అండర్‌సి కేబుల్స్ చిత్రాలను కూడా పోస్టుచేశారు. అదే జరిగితే ప్రపంచవ్యాప్తంగా ఇంటర్నెట్, బ్యాంకింగ్ వంటి కీలక సేవలకు అంతరాయం ఏర్పడుతుందన్నారు. ప్రపంచ ఇంటర్నెట్ ట్రాఫిక్‌లో 17శాతానికి సంబంధించిన కేబుల్స్ ఈజిప్ట్‌లోని సూయజ్, బాబ్-ఎల్-మండెప్ జలసంధుల మీదుగా ఐరోపా-ఆసియా ప్రాంతాలను కలుపుతున్నాయి. ముఖ్యంగా గేట్ ఆఫ్ టియర్స్‌గా పేరున్న యెమెన్-జిబూటీ, ఎరిత్రియా మధ్య సముద్రం వెడల్పు కేవలం దాదాపు 32 కిలోమీటర్లు మాత్రమే. ఇక్కడ కొన్ని వందల మీటర్ల లోతులో ఈ తీగలను పర్చారు. సాధారణ డైవర్లు ఇక్కడికి చేరడం దాదాపు అసాధ్యం. అమెరికా, రష్యా నౌకాదళాలకు మాత్రమే వీటిని కత్తిరించే సామర్థ్యం ఉంది. ప్రత్యేకమైన పరికరాలు, వాహనాలను దీనికోసం వాడాల్సి ఉంటుంది. హూతీలు డైవర్లు, నౌకలకు వాడే మైన్లను వినియోగించి వీటిని ధ్వంసం చేసే అవకాశాలుండొచ్చని అనుమానిస్తున్నారు. వేర్వేరు మార్గాల్లో ప్రపంచంలోని ఇతర ప్రాంతాలను అనుసంధానించే నెట్‌వర్క్‌లు ఉండడంతో ఈ దాడి వల్ల పెద్దగా సమస్య ఉండకపోవచ్చని భావిస్తున్నారు. ఇప్పటికే ఇంటర్నెట్ పర్యవేక్షక సంస్థ నెట్‌బ్లాక్స్ మాత్రం జిబూటీలో ఇంటర్నెట్ సేవలకు అంతరాయం ఏర్పడినట్లు ఎక్స్‌లో ధ్రువీకరించింది. సీకామ్ సంస్థ కూడా నెట్‌వర్క్ సమస్యలు గుర్తించినా, లోపాలను కచ్చితంగా చెప్పలేకపోతున్నట్లు పేర్కొంది. మరమ్మతులకు అవకాశాలను పరిశీలిస్తున్నట్లు పేర్కొంది. తాజాగా దెబ్బతిన్న కేబుల్స్‌ను సరి చేయడానికి కనీసం ఎనిమిది వారాల సమయం పడుతుందని అంచనా వేస్తున్నారు.



# నైలు నదిలో బోటు మునక: 19 మంది కూలీల మృతి

**కైరో, ఫిబ్రవరి 27:** ఈజిప్ట్ రాజధాని కైరో శివార్లలో నైలునదిలో ఓ ఫెర్రీ బోటు మునిగిపోయింది. గ్రేటర్ కైరోలో భాగమైన గిజాలోని మోనాష్ ఎల్ కాంటెర్ పట్టణంలో ఈ ప్రమాదం చోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో 19 మంది దాకా మృతి చెందినట్లు సమాచారం. ఈ పడవలో ప్రయాణిస్తున్న వారంతా దినసరి కూలీలే కావడం విషాదం. కూలీలంతా ఓ నిర్మాణ సైట్‌లో పనికి వెళుతున్నారు. ఈ ప్రమాదం నుంచి బయటపడ్డవారిని తొలుత ఆసుపత్రికి తరలించిన తర్వాత డిశ్చార్జ్ చేశారు. పడవ ప్రమాదానికి కారణాలు తెలియరాలేదు. చనిపోయిన వారి కుటుంబాలకు ఒక్కొక్కరికి 2 లక్షల ఈజిప్షియన్ పౌండ్స్, గాయపడిన అయిదుగురికి ఒక్కొక్కరికి 20 వేల పౌండ్స్ నష్టపరిహారాన్ని ప్రభుత్వం ప్రకటించింది. అప్పర్ ఈజిప్ట్‌లోని నైలు నది డెల్టాలో ప్రజలు ఎక్కువగా తమ రోజువారి పనుల కోసం ఫెర్రీ బోట్లలోనే ప్రయాణిస్తుంటారు. నిర్వహణా లోపాల వల్ల ఈజిప్ట్‌లో రోడ్డు, రైలు, బోటు ప్రమాదాలు తరచుగా జరుగుతుంటాయి. గతంలో జరిగిన బోటు ప్రమాదాల్లోనూ నైలు నదిలో మునిగిపోయి చాలా మంది మరణించినట్లు గణాంకాల ద్వారా తెలుస్తోంది.

# మహా అసెంబ్లీలో బడ్జెట్ ప్రవేశపెట్టిన ఆర్థిక మంత్రి అజిత్ పవార్

**ముంబయి,ఫిబ్రవరి 27:** మహారాష్ట్ర అసెంబ్లీలో ఆ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, ఆర్థిక మంత్రి అజిత్ పవార్ 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్ ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 2024-25 ఆర్థిక సంవత్సరం తొలి 5 నెలలకు సంబంధించి తాత్కాలిక బడ్జెట్‌ను ప్రవేశ పెడుతున్నామని చెప్పారు. లోక్‌సభ ఎన్నికల తర్వాత మరోసారి బడ్జెట్ సమావేశాలు నిర్వహించి మిగతా బడ్జెట్‌ను ప్రవేశ పెడతామని తెలిపారు. వచ్చే ఏడాది మార్చికల్లా నయా ముంబై ఎయిర్‌పోర్టు అందుబాటులోకి వస్తుందని తన బడ్జెట్ ప్రసంగంలో అజిత్ పవార్ పేర్కొన్నారు. రాష్ట్రం కోసంనూతన ఎమ్ఎస్ఎమ్ఇ పాలసీని రూపొందిస్తున్నామని చెప్పారు. జలజీవన్ మిషన్ కింద. 1.47 కోట్ల ఇళ్లకు మంచినీటి కనెక్షన్‌లు ఇవ్వాలన్నది ప్రభుత్వ ఉద్దేశమని తెలిపారు. అందరికీ ఇళ్ల పథకం కింద దివ్యాంగులకు 34,400 ఇళ్లను సమకూర్చనున్నామని వెల్లడించారు. అదే విధంగా అయోధ్య, శ్రీనగర్ నగరాల్లో మహారాష్ట్ర భవన్‌లు నిర్మించాలని ప్రభుత్వం ఆలోచిస్తున్నది అజిత్ పవర్ చెప్పారు. ఆ రెండు నగరాల్లో భూసేకరణ కోసం రూ.77 కోట్లను కేటాయిస్తున్నామని తెలిపారు. అంతేకాక స్వాతంత్ర్య సమరయోధుల పెన్షన్‌ను నెలకు రూ.10వేల నుంచి రూ.20వేలకు పెంచాలని నిర్ణయించినట్లు వెల్లడించారు. అహల్యాబాయ్ హోల్కర్, జ్యోతి బాపూలే, లహుజీ సాల్వే తదితర మహనీయుల స్మారకాలను నిర్మించాలని ప్రభుత్వం ప్రతిపాదన చేస్తుందని చెప్పారు.

# కెనడాలో భారత అధికారులకు బెదిరింపులొచ్చాయ్: జైశంకర్



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 27:** కెనడాలో గత యేడాది భారత దౌత్యా ధికారులకు వరుస బెదిరింపులు వచ్చాయని విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్ తెలిపారు. అదే సమయంలో ఆ దేశ వ్యవస్థల నుంచి ఎలాంటి సహకారం లభించలేదన్నారు. అందువల్లే అక్కడ వీసా జారీ సేవలను నిలిపివేయాల్సి వచ్చిందని వివరించారు. ఖలిస్థానీ తీవ్రవాది హర్దీప్ సింగ్ నిజ్జర్ హత్యకు భారత ఏజెంట్లే కారణమని కెనడా ప్రధాని జస్టిస్ ట్రూడో నిరాధార ఆరోపణలు చేసిన విషయం విదితమే. దీంతో ఇరు దేశా మధ్య అప్పట్లో దౌత్యపరమైన విభేదాలు తలెత్తాయి. ఫలితంగా గత యేడాది సెప్టెంబర్‌లో భారత్ అక్కడ వీసా సేవలను నిలిపివేసింది. ఆ సమయంలో తలెత్తిన పరిస్థితులను వివరిస్తూ జైశంకర్ ఓ సమావేశంలో పై వ్యాఖ్యలు చేశారు. శాన్‌ఫ్రాన్సిస్కోలోని భారత కాన్సులేట్, లండన్‌లోని హైకమిషన్‌పై దాడులు చేసిన వారితో పాటు కెనడాలో భారత దౌత్యాధికారులను బెదిరించిన దుండగులపై చర్యలు తీసుకోవాలని జైశంకర్ డిమాండ్ చేశారు. కెనడాలో ఖలిస్థానీ వేర్పాటువాదులు ఓ దశలో భారత దౌత్య కార్యాలయాలపై 'స్మోక్ బాంబు'లు విసిరారని తెలిపారు. వారికి అక్కడ అంత స్వేచ్ఛ లభిం చడంపై అభ్యంతరం వ్యక్తం చేశారు. ఇతర దేశాల ప్రతిని ధులను బెదిరించే స్థాయికి వాక్‌స్వేచ్ఛ విస్తరించడం మంచిది కాదని హితవు పలికారు. యూకే, యూఎస్, ఆస్ట్రేలి యాలోనూ ఈ తరహా దాడులు జరిగాయని జైశంకర్ గుర్తుచేశారు. తగినంత భద్రత లభించలేదని తెలిపారు. కానీ తర్వాత పరిస్థితులు చక్కబడ్డాయని పేర్కొన్నారు. ఇప్పుడు అక్కడ ఎలాంటి దాడులు జరిగినా చాలా బలమైన ప్రతిస్పందన వస్తుందని వెల్లడించారు. ఒక దేశ రాయబార కార్యాలయాలపై దాడులు జరిగినప్పుడు స్థానిక ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన లేకపోవడం తప్పుడు సంకేతాలను పంపిస్తుందని స్పష్టం చేశారు.

# లోక్‌సభ ఎన్నికల్లో నిర్మల, జైశంకర్‌ల పోటీ



**హుబ్బళి, ఫిబ్రవరి 27:** కేంద్ర మంత్రులు ప్రస్తుతం రాజ్యసభ సభ్యులుగా కేంద్ర కేబినెట్‌లో ఉన్న ఇద్దరు మంత్రులు రానున్న సార్వత్రిక ఎన్నికల్లో లోక్‌సభ ఎన్నికలకు పోటీచేస్తారని కేంద్ర మంత్రిప్రహ్లాద్‌జోషి తెలిపారు. అయితే ఎక్కడినుంచి వారు పోటీచేస్తారన్నది స్పష్టం చేయలేదు. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కర్ణాటకనుంచి రాజ్యసభకు ప్రాతినిధ్యం వహిస్తుండగా, విదేశాంగమంత్రి ఎస్‌జైశంకర్ గుజరాత్‌నుంచి రాజ్యసభకు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. కేబినెట్‌లో అత్యంత కీలకమైన శాఖలను వీరు నిర్వహిస్తున్నారు. ఇప్పటివరకూ రాజ్యసభలో ప్రాతినిధ్యం వహించిన వీరిని ఈసారి లోక్‌సభ ఎన్నికల్లో పోటీచేసేందుకువీలుగా బిజెపి హైకమాండ్ నిర్ణయించినట్లు సమాచారం. అయితే వారుప్రస్తుతం ప్రాతినిధ్యం వహిస్తున్న కర్ణాటక, గుజరాత్ రాష్ట్రాలనుంచే లోక్‌సభకు పోటీచేస్తారా లేక మరే ఇతర స్థానం నుంచి అయినా పోటీచేస్తారా అన్నది మాత్రం స్పష్టం కాలేదు. రాజ్యసభకు కాకుండా ఈసారి లోక్‌సభకు పోటీచేయడం మాత్రం ఖాయం అని కేంద్ర మంత్రి ప్రహ్లాద్‌జోషి స్పష్టం చేసారు.

# పతంజలి తప్పుడు ప్రకటనలపై సుప్రీం ఆగ్రహం

**న్యూఢిల్లీ:** ప్రముఖ ఆయుర్వేద సంస్థ పతంజలి ప్రకటనలపై దాఖలైన పిటిషన్‌ను సుప్రీం కోర్టు మంగళవారం విచారించింది. అయితే తప్పుదోవ పట్టిస్తున్న పతంజలి ప్రకటనల విషయంలో ప్రభుత్వం ఇంతకాలం కళ్లు మూసుకుని కూర్చుందని దేశ సర్వోన్నత న్యాయస్థానం తీవ్ర స్థాయిలో మండిపడింది. అంతే కాదు. ఇలాంటి ప్రకటనల విషయంలో ఇంకా జాప్యం వద్దని కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందంటూ కేంద్రానికి ఆదేశాలు జారీ చేసింది. పతంజలి తప్పుడు ప్రకటనలపై అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ ఇండియన్ మెడికల్ అసోసియేషన్ వేసిన పిటిషన్‌పై సుప్రీం కోర్టు ఇవాళ విచారణ జరిపింది. ఈ క్రమంలో తప్పుదోవ పట్టించే వైద్యం ప్రకటనల సమస్యకు పరిష్కారం కనుగొనాలంటూ కేంద్రం తరఫు న్యాయవాదిని అత్యున్నత న్యాయస్థానం కోరింది. ప్రముఖ యోగా గురువు బాబా రాందేవ్‌కు చెందిన పతంజలి ఆయుర్వేద సంస్థకు గతంలోనే సుప్రీం కోర్టు వార్నింగ్ ఇచ్చింది. హెర్బల్ ఉత్పత్తులపై మోసపూరిత ప్రకటనలు చేస్తే ఒక్కొక్క ఉత్పత్తిపై భారీ జరిమానా తప్పదని తెలిపింది. కంపెనీ చేస్తున్న నిరాధారమైన మోసపూరితమైన ప్రకటనలు ఆపివేయాలని, లేకపోతే ఒక్కొక్క ఉత్పత్తిపై కోటి రూపాయల చొప్పున జరిమానా విధిస్తామని హెచ్చరించింది. యాడ్స్‌ను నిలిపి




వేయాలని ఆదేశించింది. తమ ఉత్పత్తుల వల్ల కొన్ని వ్యాధులు నయం అవుతాయంటూ పంతంజలి కంపెనీ కొన్ని ప్రకటనలు ఇస్తూ వచ్చింది. ఈ ప్రకటనలపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ కోర్టులో కేసు వేసింది. ఆలోపతి వైద్యాన్ని, ఆ విధానాన్ని అనుసరించే డాక్టర్లను కించపరిచేలా నిరాధార ఆరోపణలు చేస్తున్న పతంజలి ఆయుర్వేద సంస్థ ఉత్పత్తులను, ఆ ఉత్పత్తుల వ్యాపార ప్రకటనలను తక్షణమే నిలిపివేయాలని ఆదేశించింది. డాక్టర్లను కించపరిచేయాల ప్రకటనలను చేయవద్దని సుప్రీం కోర్టు ఆదేశించింది. ఈ అసత్యప్రచారాన్ని అడ్డుకునే మార్గాన్ని కనిపెట్టాల్సిందిగా సుప్రీం కోర్టు కేంద్రం ప్రభుత్వానికి సూచింది.

# సందేశ్ ఖాలీ పేదలకు భూముల అప్పగింత!

**కోల్‌కత్తా, ఫిబ్రవరి 27:** పశ్చిమ బెంగాల్‌లోని సందేశ్ ఖాళీలో పేదలకు న్యాయం జరుగుతోంది. ఈ ప్రాంతానికి చెందిన పేదల భూములను ఆక్రమించిన వారి నుంచి 61 మందికి తిరిగి భూములను ప్రభుత్వం అప్పగించింది. పశ్చిమ బెంగాల్‌లోని ఉత్త 24 పరగణ జిల్లా సందేశ్ ఖాలీలో టీఎంసీ నేత షాజహాన్ షేక్ భూ ఆక్రమణలకు వ్యతిరేకంగా కొంతకాలంగా నిరసనలు కొనసాగుతున్నాయి. షాజహాన్‌షేక్, అతని అనుచరులకు ఇక్కడి



పేదల భూమలను స్వాధీనం చేసుకున్నారని, మహిళలను లైంగికంగా వేధించారనే ఆరోపణలు వెల్లువెత్తాయి. దీనిపై అధికారులు విచారణ చేపట్టి, 61 మందికి భూయజమాన్య హక్కులు అందేలా తిరిగి దక్కేలా చేశారని చూశారు. దీనికి ముందు పశ్చిమ బెంగాల్ పోలీసులు తృణమూల్ కాంగ్రెస్ నేత అజిత్ మైతీని అరెస్టు చేశారు. పరారీలో ఉన్న తృణమూల్ నేత షాజహాన్ షేక్‌కు అజిత్ మైతీ సన్నిహితుడని సమాచారం మైతీని గ్రామస్థులు పట్టుకున్నారని ఒక అధికారి తెలిపారు. 70కి పైగా ఫిర్యాదులు అందడంతో పోలీసులు షాజహాన్ షేక్‌పై ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్లు ఆయన తెలిపారు.

# ఎన్నికల వేళ బిజెడి టిక్కెట్లకు 10వేలకు పైగా దరఖాస్తులు

**భువనేశ్వర్, ఫిబ్రవరి 27:** సార్వత్రిక ఎన్నికలతో పాటు త్వరలో ఒడిశాలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో బీజేడీ నుంచి పోటీ చేసేందుకు 10 వేల మందికి పైగా దరఖాస్తు చేస్తున్నారు. రాష్ట్ర అసెంబ్లీలో 147ఎమ్మెల్యే స్థానాలు, 21ఎంపీ స్థానాలున్నాయి. వేలమంది బీజేడీ టిక్కెట్లను ఆశించడంపై ఆ పార్టీ హర్షం వ్యక్తం చేసింది. 'రానున్న ఎన్నికల్లో



ఎంతోమంది నిపుణులతో సహా 10 వేల మంది పైగా బీజేడీ టిక్కెట్ల కోసం ఎదురు చేస్తున్నారు. ఆరోసారి కూడా సీఎంగా నవీన్ పట్నాయక్ కొనసాగాలని ఒడిశా ప్రజలు కోరుకుంటున్నారు. వారి ఆశీస్సులతో ఎన్నికల్లో పార్టీ భారీ విజయాన్ని సాధిస్తుందని బలంగా నమ్ముతున్నాం' అని బీజేడీ రాష్ట్ర సంస్థాగత కార్యదర్శి ప్రణబ్ ప్రకాశ్ దాస్ ఎక్స్ వేదికగా పేర్కొన్నారు. 2022 పంచాయతీ ఎన్నికల్లో బీజేడీ 52 శాతానికి పైగా ఓట్లను సాధించిందని గుర్తు చేసుకున్నారు. రాష్ట్ర రాజకీయాల్లో తమ పార్టీ నంబర్ వన్ అని చెప్పడంలో అతిశయోక్తి లేదన్నారు. నవీన్ పట్నాయక్ దేశంలో అత్యంత ప్రజాదరణ పొందిన సీఎంగా మొదటి స్థానంలో నిలిచినట్లు జాతీయ సర్వ నివేదించడమే నిదర్శనమన్నారు. టికెట్ కోసం దరఖాస్తు చేసుకున్న వేల మందిలో.. గెలుపు సామర్థ్యం, పార్టీ పట్ల విధేయత, ఇతర అంశాల ఆధారంగా ఎంపిక చేస్తామని బీజేపీ పేర్కొంది. వేల సంఖ్యలో దరఖాస్తులు వచ్చిన నేపథ్యంలో కాషాయ పార్టీ విమర్శలు గుప్పించింది. 'పరీక్షలు రాసేందుకు వేల మంది వస్తారు. కానీ, ఫలితాల్లో కొందరు మాత్రమే ఫస్ట్ దరఖాస్తులు రాగా.. కాంగ్రెస్ టిక్కెట్ల కోసం 3 వేలమంది ఆశిస్తున్నారు.

# నాటో సభ్యదేశంగా స్వీడన్!



**బుడాపెస్ట్, ఫిబ్రవరి27:** రెండేళ్ల సుదీర్ఘ చర్చల అనంతరం నాటోలో స్వీడన్ సభ్యత్వం పొందటానికి మార్గం సుగమమైంది. ఇందుకు చివరి అడ్డంకిగా ఉన్న హంగేరి పార్లమెంట్ ఆమోదించటంతో సమస్య పరిష్కారమైంది. హంగేరి పార్లమెంట్‌లో జరిగిన ఓటింగ్‌లో స్వీడన్‌కు అనుకూలంగా 188 ఓట్లు రాగా వ్యతిరేకంగా 6 ఓట్లు మాత్రమే వచ్చాయి. దీంతో హంగేరి మిత్రదేశాలు రెండేళ్లుగా చేస్తున్న కృషి ఫలించింది. 2022జులైలో హంగేరి ప్రధాని విక్టరి ఓర్బన్ ప్రభుత్వం స్వీడన్ ప్రవేశాన్ని ఆమోదించటానికి ప్రోటోకాల్ సమర్పించింది. దీన్ని పాలక పక్ష సభ్యులు వ్యతిరేకించటంతో ప్రతిష్టంభన ఏర్పడింది. కొత్త దేశాలకు నాటో సభ్యత్వం ఇవ్వాలంటే సభ్యదేశాలు ఏకగ్రీవంగా మద్దతు తెలపాలి. 31 మంది సభ్యదేశాలున్న నాటో కూటమిలో గత నెలలో తుర్కియే తన ఆమోదంతెలుపగా చివరిగా హంగేరి మద్దతు అవసరం పడింది. ఓటింగ్‌కు ముందు చట్టసభ సభ్యులనుద్దేశించి ఓర్బన్ మాట్లాడుతూ స్వీడన్, హంగేరిల సైనిక సహకారం, స్వీడన్ నాటో ప్రవేశం హంగేరి భద్రతను బలో పేతం చేస్తాయన్నారు. స్వీడన్ ప్రధాని ఉల్ఫ్ క్రిస్టర్సన్ హంగేరి రాజధానిలో ఆ దేశ ప్రధాని ఓర్బన్‌తో సమావేశమయ్యారు. ఇరు దేశాల మధ్య సయోధ్య కుదిరినట్లు ప్రకటించారు. స్వీడన్ నాటో బిడ్ ఆమోదాన్ని అధికారికంగా ఆమోదించటానికి అధ్యక్ష సంతకంఅవసరం. ఇది త్వరలో జరుగుతుందని భావిస్తున్నారు.

# గుండెపోటుతో కళ్లెదుటే .. కొత్త జంట జీవితం విషాదం

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 27:** సరదాగా రోజుని ప్రారంభించిన ఆ కొత్త జంట విషాదకర రీతిలో తమ జీవితాలను ముగింపు పలికింది. 24 గంటల వ్యవధిలో భర్త కన్నుమూయగా.. భర్త మృత దేహాన్ని చూసి భరించలేని ఆమె బిల్డింగ్ మీద నుంచి దూకి బలవన్మరణానికి పాల్పడింది. దేశ రాజధాని పరిధిలో జరిగిన ఈ హృదయ విదారక ఘటన. అభిషేక్ అహ్లూవాలీ -అంజలికి నవంబర్ 30వ తేదీన వివాహం జరిగింది. ఘజియాబాద్‌లో ఉంటున్న ఈ జంట సరదాగా ఢిల్లీ జూ సందర్శనకు వెళ్లింది. అయితే అక్కడ వెళ్లిన కాసేపటికే ఛాతీలో నొప్పి ఉందంటూ అభిషేక్ అంజలితో చెప్పాడు. ఆందోళనతో తన స్నేహితులకు సమాచారం ఇచ్చింది. వాళ్లు దగ్గర్లోని ఆస్పత్రికి తీసుకెళ్లారు. అక్కడి నుంచి సఫ్దార్ జంగ్ ఆసుపత్రికి తరలించారు. కాసేపటికే అభిషేక్ కన్నుమూశాడని.. అతనిమృతికి గుండెపోటే కారణమని వైద్యులు తెలిపారు. పోస్టుమార్టం తరువాత అభిషేక్ మృతదేహాన్ని ఫ్లాట్‌కు తరలించారు. అందరూ శోకసముద్రంలో మునిగిపోగా అంజలి మాత్రం అక్కడి నుండి బయటికి వెళ్లి బంధువులు ఆమెను అడ్డుకునేలోపే ఏడో అంతస్తుచేరి అక్కడి నుండి దూకేసింది. తీవ్రంగా గాయపడిన అంజలి ఏరియా ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మంగళవారం కన్నుమూసింది. 24గం. వ్యవధిలో అభిషేక్, అంజలి దంపతుల మృతితో ఇరు కుటుంబాలలో విషాదం నెలకొంది.

# దేశంలోనే వృద్ధ ఎంపీ షఫికర్ రహ్మాన్ బర్క్ కన్నుమూత



**లక్‌నవ్,ఫిబ్రవరి 27:** పార్లమెంటులో సీనియర్ సభ్యుడు, సమాజ్‌వాదీ పార్టీ నేత షఫికర్ రహ్మాన్ బర్క్ (93) కన్నుమూశారు. కొంతకాలంగా ఆనారోగ్యంతో బాధపడుతున్న ఆయన ..మొరాదాబాద్‌లోని ఓ ప్రవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ప్రాణాలు కోల్పోయారు. ప్రస్తుత పార్లమెంటులో అత్యంత వృద్ధ ఎంపీగా ఉన్న ఆయన.. యూపీలోని సంభల్ లోక్‌సభ నియోజకవర్గం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఉత్తరప్రదేశ్‌లోని సంభల్‌లో జులై 11, 1930న ఫికర్ రహ్మాన్ బర్క్ జన్మించారు. నాలుగుసార్లు ఎమ్మెల్యేగా పనిచేసిన ఆయన ప్రస్తుతం అదే స్థానం నుంచి పార్లమెంటులో కొనసా గుతున్నారు. అంతకు ముందు మొరాదాబాద్ ఎంపీగాను మూడుసార్లు పనిచేసిన ఆయన సంభల్ ఎంపీగా రెండోసారి గెలుపొందారు. వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో ఆ స్థానం నుంచి బర్క్‌ను బరిలో దిం చాలని ఎస్పీ ఇటీవల నిర్ణయించింది. పార్టీ సీనియర్ నేత మృతిపట్ల సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేశ్ యాదవ్ సంతాపం తెలియజేశారు. ఎస్పీ సీనియర్ నేత షఫికర్ రహ్మాన్ బర్క్ గతంలో పలు వివాదాస్పద వాఖ్యలు చేసి వార్తల్లో నిలిచారు. 'వందే మాత రం'పై వివాదస్పద వ్యాఖ్యలు చేశారు. తాలిబన్లను స్వాతంత్ర్య సమరయోధులతో పోల్చిన ఘటనలో కేసు కూడా నమోదయ్యింది. అఫ్గాన్‌ను తాలిబన్లు ఆక్రమించుకోవడాన్ని సమర్థిస్తూ వ్యాఖ్యలు చేశారు.

# రైల్వేలో సెంకండ్ క్లాస్, ఆర్డినరీ ఛార్జీల పునరుద్ధరణ


**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 27:** భారతీయ రైల్వే శాఖ ప్రయాణికులకు ఊరట నిచ్చింది. కొన్నిరకాల రైళ్లలో పాత ప్రయాణ ఛార్జీలను పునరుద్ధరించింది. కొవిడ్ లాక్‌డౌన్ తర్వాత రైల్వే మెల్లగా ప్యాసింజర్ ట్రైన్ల పేర్లను మార్చడం మొదలు పెట్టింది. వాటి కొత్త పేర్ల ఆధారంగా ఛార్జీలు వసూలు చేస్తుండటంతో ఆర్డినరీ ఛార్జీలు పూర్తిగా అదృశ్యమయ్యాయి. దీంతో కనీస టికెట్ ఎక్స్‌ప్రెస్ రైళ్లకు సమానంగా ధరరూ.30కు చేరడంపై విమర్శలు వెల్లువెత్తాయి. ఈ నేపథ్యంలో రైల్వేబోర్డు రివ్యూ మీటింగ్ నిర్వహించి కీలక నిర్ణం తీసుకుంది. తాజాగా సెకండ్ క్లాస్ ఆర్డినరీ రైళ్ల కనీస టికెట్ ధరను పాత రేట్ల లానే వసూలు చేయాని దిచీఫ్ బుకింగ్ రిజర్వేషన్ అధికారులకు మంగళవారం తెల్లవారు జామున సమాచారం అందింది. మెయిన్‌లైన్ ఎలక్ట్రిక్ మల్టిపుల్ యూనిట్(ఎంఈఎంయూ)లో ఆర్డినరీ క్లాస్ టికెట్ ధరలు 50 శాతం వరకు తగ్గాయి. సాధారణంగా ఈ రైలు నంబర్లు సున్నాతో మొదలవుతుంటాయి. అన్ రిజర్వ్‌డ్ ట్రాకింగ్ సిస్టమ్‌లోను వీటి ధరలు అప్‌డేట్ చేశారు. గతంలో ప్యాసింజర్ రైళ్లుగా సేవలందించి ఆ తర్వాత ఎక్స్‌ప్రెస్



స్పెషల్స్‌గా మారిన అన్నింటికీ ఈ మార్పు వర్తిస్తుంది. జూన్ 2022లో నైరుతీ రైల్వే మొత్తం 8 ప్యాసింజర్ స్పెషల్స్‌ను అన్ రిజర్వ్‌డ్ ఎక్స్‌ప్రెస్‌లుగా మార్చింది. 2021 ఏప్రిల్‌లో ఇదే మొత్తం 20 రైళ్లను ఎక్స్‌ప్రెస్‌లుగా చేర్చింది. 200 కిలోమీటర్ల దూరానికి మించి ప్యాసింజర్ రైళ్లను నడపకూడదని నిర్ణయించింది. 2020లో మొత్తం 502 ప్యాసింజర్ రైళ్లను మార్చాలని నిర్ణయించిన విషయం తెలిసిందే.

# ఐఎన్ఎల్‌డి అధ్యక్షుడి హత్యలో యూకే గ్యాంగ్‌స్టర్ హస్తం!

**ఛండీగఢ్, ఫిబ్రవరి 27:** హర్యానా రాష్ట్ర ఇండియన్ నేషనల్ లోక్‌దళ్ (ఐఎన్ఎల్‌డి) అధ్యక్షుడు నఫే సింగ్ రాఠీ హత్యలో యూకే ఆధారిత గ్యాంగ్‌స్టర్ల హస్తం ఉందని పోలీసులు అనుమానిస్తున్నట్లు సమాచారం. హత్య కుట్ర వెనుక ఉన్న వారిని గుర్తించేందుకు పలువురు గ్యాంగ్‌స్టర్లు వారి సన్నిహితులను విచా రిస్తున్నట్లు తెలుస్తోంది. జజ్జర్ జిల్లాలో నఫే సింగ్ తన కారులో వస్తుండగా గుర్తు తెలియని దుండగులు కాల్పులు జరిపారు. ఈ ఘటనలో ఆయనతో సహా మరో కార్యకర్త కూడా ప్రాణాలు కోల్పోయారు. ఈ కేసులో మొత్తం 15 మందిపై అనుమానం వ్యక్తం చేస్తున్నారు. తాజాగా వీరేంద్ర రాఠీ, రాజ్‌పాల్ శర్మల పేర్లను ఎఫ్ఐఆర్‌లో నమోదు చేశారు. వీరికి ప్రముఖ రాజకీయ నాయకులతో సంబంధాలున్నట్లు పేర్కొన్నారు. హత్య కేసును ఛేదించే బాధ్యతను సిబిఐకి అప్పగిస్తామని హర్యానా హోంమంత్రి ప్రకటించారు.



## రూ. 2.5 కోట్లు చెల్లించి 900 మంది ఖైదీలకు విముక్తి

# యుఎఇలో గొప్ప మనసు చాటుకున్న భారతీయ వ్యాపారవేత్త

**దుబాయ్, ఫిబ్రవరి 27:** యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌లోని ప్రముఖ భారతీయ వ్యాపారవేత్త, మానవ తావాది ఫిరోజ్ మర్చంట్ మరోసారి తన గొప్ప మనసు చాటుకున్నారు. సుమారు రూ. 2.5 కోట్లు చెల్లించడం ద్వారా యుఎఇ వ్యాప్తంగా 900 మంది ఖైదీలకు జైలు జీవితం నుంచి విముక్తి కల్పిం చారు. ఫిరోజ్ ప్యూర్ గోల్డ్ జువెలర్స్ యజమాని. వయసు 66 యేళ్లు. 2008లో స్థాపించిన 'ది ఫర్‌గాటెన్ సొసైటీ' కార్యక్రమం కింద ఆయన విస్తృత స్థాయిలో సేవలందిస్తున్నారు. ఖైదీలు చెల్లిం చాల్సిన సొమ్మును తాను చెల్లిస్తూ.. వారు కారాగారాల నుంచి విడుదలయ్యేలా చూస్తున్నారు. గత కొన్నేళ్లలో 20వేల మందికిపైగా ఆయన జైలు జీవితం నుంచి విముక్తి కల్పించారు. స్వదేశాలకు వెళ్లి పోయేందుకు వారిలో చాలామందికి ప్రయాణ టికెట్లుకూడా సమకూర్చారు. 2024లో మూడు వేల మంది ఖైదీలను విడుదల చేయించాలని ఫిరోజ్ లక్ష్యంగా పెట్టుకున్నారు. అందులోభాగంగా ఈ యేడాది ఇప్పటిదాకా 900మందిని కారాగారాల నుంచి బయటకు తీసుకొచ్చినట్లు ఆయన కార్యాలయం ఓ ప్రకటనలో తెలిపింది.



## 'ఏం ధరించాలన్నది పూర్తిగా మీ నిర్ణయం': రాహుల్

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 27:** మహిళల దుస్తుల ఎంపికను గౌరవించాలని, ఒక వ్యక్తి ఏం ధరించాలో నిర్దేశించకూడదని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ అన్నారు. ఉత్తరప్రదేశ్‌లోని అలీగఢ్ ముస్లిం యూనివర్సిటీకి చెందిన మహిళా విద్యార్థు లతో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. కర్ణాటకలో గత బిజెపి ప్రభుత్వం రాష్ట్రంలోని విద్యాసంస్థల్లో హిజాబ్ ధరించడాన్ని నిషేధించిన విషయం విదితమే. దీనిపై తీవ్ర దుమారం రేగింది. దీనిని ఉద్దేశించి ఓ విద్యార్థిని రాహుల్‌ను ప్రశ్నించింది. 'మీరు ప్రధాని అయితే' అంటూ ఆ వివాదంపై అభిప్రాయాన్ని కోరింది. 'ఒక మహిళ ఏమిధరించాలన్నది ఆమె వ్యక్తిగత విషయం. అందుకు అనుమతించాలన్నది నా అభిప్రాయం. మీరేం ధరించాలన్నది పూర్తిగా మీ నిర్ణయం. దానిని మరొకరు నిర్దేశించాలని నేను అనుకోను' అంటూ ఆయన సమాధానం ఇచ్చారు. ఇదిలా ఉండగా, విద్యాసంస్థల్లో హిజాబ్ ధరించడంపై ఉన్న నిషేధాన్ని ఎత్తివేస్తున్నట్లు కొద్దినెలల క్రితం ప్రస్తుత కర్ణాటక ప్రభుత్వం ప్రకటించింది. 'రాష్ట్రంలోని మహిళలు ఏ దుస్తులు ధరించాలి..ఏం తినాలి అనేది వారి ఇష్టం. నేనేందుకు వాళ్లను అడ్డుకోవాలి? ఎవరికి నచ్చిన దుస్తులు వారు ధరించడంలో తప్పేముంది?' అని ఆ సందర్భంగా ముఖ్యమంత్రి సిద్ధరామయ్య అన్నారు.



# దేశంలో కరోనా తాజా కేసులు 125, మరో ఐదుగురు మృతి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,ఫిబ్రవరి27:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 125 కేసులు నమోదయ్యాయి. కరోనా కారణంగా ఒకరు మృతి. దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,50,29,274కు చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,94,856మంది కోలుకోగా 934 మంది దేశంలోని వివిద ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,33,484కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18 శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,76,007కి చేరగా, 80,27,207 మంది వరకు కోలుకున్నారు. 1,48,590 మంది ప్రాణాలు కోల్పోయారు. కేరళలో కరోనా పాజిటీవ్ కేసులసంఖ్య 69,17,574కి చేరింది. అందులో 68,45,460మంది కోలుకున్నారు. 72,103మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,95,962కి చేరింది. అందులో 40,55,471మంది కోలుకున్నారు. 40,398మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య 36,11,583కి చేరింది. అందులో 35,73,488మంది కోలుకున్నారు. 38,086మంది మరణించారు. ఉత్తరప్రదేశ్‌లో 21,45,694మందికి కరోనా సోకింది. 21,21,916మందికోలుకున్నారు. 23,722మంది మరణించారు.

# మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు ఆహ్వానాలు



దేవాదాయశాఖ మంత్రికి శివరాత్రి ఆహ్వానం అందిస్తున్న దృశ్యం

**శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 27 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు ఉమ్మడి జిల్లాలోని నాయకులతో పాటు రాష్ట్ర స్థాయి నాయకులకు ఆహ్వానాలు పలుకుతున్నారు.స్థానిక శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు మరి కొందరు సభ్యులు కలసి ఆహ్వాన పత్రికలు అందిస్తున్నారు.మంగళవారం వారు రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి కొట్టు సత్యనారాయణకు ఆహ్వాన పత్రికను అందించారు. ఉమ్మడి జిల్లాలో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి విమానాశ్రయంలో కలసి అందించారు. అలాగే జిల్లాకు చెందిన మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి ఆహ్వాన పత్రికలతో పాటు స్వామి అమ్మవార్ల తీర్థ ప్రసాదాలు అందించారు. ఈ నేపధ్యంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి,మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి,టిటిడి చైర్మెన్ భూమన కరుణాకర్‌రెడ్డి,జిల్లా కలెక్టర్ డాక్టర్ లక్ష్మీశ.ఎస్‌పి మల్లిక్ ఖర్గే కి ఆహ్వాన పత్రికలు అందించారు. గత ఏడాది ఉమ్మడి చిత్తూరుజిల్లాగా ఉండటంతో స్వామి అమ్మవార్లకు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి స్వామి అమ్మవార్లకు ప్రభుత్వ లాంఛనాలతో పట్టు వస్త్రాలను అందించారు.ప్రస్తుతం జిల్లా మారింది కాబట్టి ఎవరు పట్టువస్త్రాలు అందిస్తారనేది వేచి చూడాలి. మార్చి 3నుంచి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానున్నాయి.మంగళవారం నెల్లూరుకు చెందిన వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డికి ఆహ్వాన పత్రికలు అందించారు. అలాగే సంబంధిత దేవాదాయశాఖ మంత్రి సత్యనారాయణకు ఆహ్వాన ప్రతిక అందించారు.

**భక్తుల సదుపాయాలకు ప్రాధాన్యత ఇవ్వండి: కొట్టు** మంగళవారం రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి కొట్టు సత్యనారాయణకు శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి, ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు మహాశివరాత్రి ఆహ్వాన పత్రిక అందించినపుడు ఆయన స్పందిస్తూ పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడుస్వయంభువుగా వెలసిన దివ్యక్షేత్రంలో మహాశివరాత్రికి లక్షలాది మంది భక్తి శ్రద్దలతో కదలి వస్తారు. అధికారులు వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా మౌళిక సదుపాయాలతో పాటు సుదర్శనం, సత్వర దర్శనం ఏర్పాటుచేయాలన్నారు. విమర్శలు,ఆరోపణలకు అతీతంగా ముల్లోకాల్ని ఏలే ముక్కంటీశుని పండగను నిర్వహించాలని సూచించినట్లు తెలిసింది.ఈ సందర్భంగా మంత్రులకు శివయ్య ప్రసాదాలతో పాటు శివరాత్రి ఆహ్వాన పత్రికలను అందించారు.వారితోపాటు ఎఇఒ ఏకే ధనపాల్, భోర్డు పార్టీ సభ్యులు నరసింహారాజు(నంద) భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



## ఎన్నికల యుద్ధానికి సిద్ధంగా ఉండాలి

### -నారా భువనేశ్వరి పిలుపు

**సాలూరు (పార్వతీపురం మన్యం జిల్లా), ఫిబ్రవరి 27 ప్రభాతవార్త** రాష్ట్ర ప్రజలను అనేక ఇబ్బందులకు గురిచేస్తున్న వైసీపీ ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు ఓటును ఆయుధంగా ఉపయోగించాలని నారా భువనేశ్వరి కోరారు. త్వరలో జరగనున్న ఎన్నికల యుద్ధానికి సిద్ధంగా ఉండాలని ఆమె పిలుపునిచ్చారు. సాలూరులో ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన హెల్త్ క్లినిక్‌ను ఆమె మంగళవారం లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె ఇక్కడి ప్రజలను, టీడీపీ శ్రేణులను ఉద్దేశించి మాట్లాడుతూ గత నాలుగున్నరేళ్ళుగా వైసీపీ ప్రభుత్వం టీడీపీ నాయకులు, కార్యకర్తలపై అక్రమ కేసులు పెట్టి వేధించిందని ఆరోపించారు. ప్రభుత్వ అవినీతి, అక్రమాలను ప్రశ్నిస్తున్నారనే అక్కసుతో సాక్షాత్తూ నారా చంద్రబాబునాయుడినే అక్రమంగా అరెస్ట్ చేసి జైల్లో నిర్బంధించారని కూడా ఆరోపించారు. ప్రజలను ఇబ్బంది పెట్టిన ప్రభుత్వాన్ని గద్దె దించే సమయం ఆసన్నమైందని, ఓటును ఆయుధంగా మలుచుకుని వైసీపీని ఇంటికి సాగనంపాలని ఆమె ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. చంద్రబాబు పాలన వస్తేనే రాష్ట్రానికి ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని పేర్కొంటూ పోలింగ్ సమయంలో అధికార పార్టీ ఎన్ని కుట్రలు, కుతంత్రాలు చేసినా వాటిని ఛేదిస్తూ ముందుకెళ్ళాలని ఆమె టీడీఈ క్యాడర్‌కు సూచించారు. సాలూరు నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ గుమ్మిడి సంధ్యారాణి తదితరులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## తిరుమల సమాచారం

## తిరుమలేశుని సాలకట్ల తెప్పోత్సవాలు

### -పలు ఆర్జితసేవలు రద్దు

**తిరుమల,ఫిబ్రవరి 27ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి ఉత్సవ మూర్తులు శ్రీదేవిభూదేవిసమేత మలయప్పస్వామి వేసవి తాపం నుండి ఉపశమనం కోసం సాయంసంధ్యవేళ ఐదురోజులు తెప్పలపై విహరించడం ఆనవాయితీ. ఈ ఏడాది మార్చి 20వతేదీ నుండి 24వతేదీ వరకు ఐదురోజులు జరిగే తెప్పోత్సవాల్లో రోజుకో ఉత్సవమూర్తి అలంకారంలో స్వామివారు తెప్పలపై అది రోహించి పవిత్ర పుష్కరిణిలో విహరిస్తారు. ఐదు రోజులు జరిగే తెప్పోత్సవాలులో మొదటి రోజు మార్చి 20వతేదీ బుధవారం సాయంత్రం సీతాలక్ష్మణసమేత శ్రీరామచంద్ర మూర్తిగా ఆలయం నుండి వెలుపలకు వచ్చి మాఢవీధుల్లో మంగళవాయిద్యాల నడుమ ఊరేగుతూ పుష్కరిణిలోని తెప్పపై వేంచేపుచేస్తారు. ఇక్కడ ఆలయ అర్చకులు,జియ్యంగార్లు కర్పూర హారతులిచ్చి భక్తుల గోవిందనామస్మరణల మధ్య తెప్పను ముందుకు కదిలిస్తారు.



తొలిరోజు మూడుచుట్లు పుష్కరిణిలో స్వామివారు తెప్పపై "లాహిరిలాహిరిలో"అంటూ విహరించి భక్తులను కటాక్షిస్తారు. రెండవరోజు మార్చి 21వతేదీ గురువారం సాయంత్రం రుక్మిణీదేవి సమేత శ్రీకృష్ణస్వామి ఉత్సవమూర్తులు తెప్పపై అధిరోహిస్తారు. రాత్రి 7గంటల నుండి 8గంటల వరకు పుష్కరిణినీటిపై మూడుప్రదక్షిణలు చేస్తారు. మూడవరోజు నుండి వరుసగా శ్రీదేవిభూదేవిసమేత మలయప్పస్వామి ఉత్సవమూర్తులు తెప్పపై విహరిస్తారు. మూడవరోజు నాలుగు ప్రదక్షణలు, నాల్గవరోజు ఐదు చుట్లు, చివరిరోజు 24వతేదీ ఆదివారం సాయంత్రం శ్రీదేవిభూదేవిసమేత మలయప్పస్వామివారు తెప్పపై వేంచేపుచేసి ఏడుచుట్లు పుష్కరిణిలో విహరిస్తూ భక్తులకు అభయమిస్తారు. ఈ సందర్భంగా తిరుమల ఆలయంలో జరిగే ఆర్జితబ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకారసేవలను టిటిడి రద్దుచేసింది. తిరుమలలో జరగనున్న వార్షిక తెప్పోత్సవాలకు సంబంధించి ఇప్పటికే ఆన్‌లైన్‌లో టిక్కెట్లు జారీచేసింది. గృహస్థభక్తులు ఆయా రోజుల్లో తిరుమలకు చేరుకుని ఈ తెప్పోత్సవాల్లో పాల్గొనే భాగ్యం కల్పించారు.

## 20 మంది వైఎస్సార్సీ నేతలకు గన్‌మెన్లు తొలగింపు

**విజయవాడ,ఫిబ్రవరి27,ప్రభాతవార్తప్రతినిధి:** కడప జిల్లాలో 20 మంది వైకాంగ్రెస్ నేతలకు అనధికారికంగా ఇచ్చిన గన్‌మెన్‌లను ప్రభుత్వం తొలిగించింది. ఎన్నికల సమయంలో ప్రతిపక్ష పార్టీలకు భద్రత కల్పించే అంశంలో ప్రభుత్వం వివక్ష చూపుతోందంటూ ఎన్నికల సంఘం(ఈసీ)కి ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి ఫిర్యాదు చేసారు.అధికార పార్టీ వారికి 2+2 నుంచి 4+4 వరకు గన్‌మెన్‌లను కేటాయిస్తూ , ప్రతిపక్షాలకు 1+1 మాత్రమే ఇచ్చారని పేర్కొన్నారు.ఇది ఎన్నికల్లో తీవ్ర ప్రభావం చూపుతుందన్నాని చెప్పారు.దీన్ని సరిదిద్దేందుకు తగు చర్యలు తీసుకోవాలని కోరారు.ఈసీ ఆదేశాలతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది.

## ఎపి ఉపాధ్యాయ అర్హత పరీక్షలు -2024 ప్రారంభం

### - మార్చి 6వరకు కొనసాగింపు

**విజయవాడ,ఫిబ్రవరి27,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ అర్హత పరీక్షలు(టెట్)-2024 మంగళవారం నుంచి ప్రారంభమయ్యాయి. నేటి నుంచి మార్చి 6వరకు టెట్ పరీక్షలు జరుగాయి. ఇందులో పేపరు- 1 నేటి నుంచి మార్చి1వ తేది వరకు జరుగుతంది .పేపర్-2ఏ మార్చి 2,3,4,6 తేదిల్లో పేపర్-2బి మార్చి 5న ఉదయం. పేపర్-2బీ మధ్యాహ్నం జరుగనున్నాయి.ఆన్‌లైన్‌లో నిర్వహించే ఈ పరీక్షలకు 2,67,559 మంది అభ్యర్ధులు హాజరవుతున్నారని పాఠశాల విద్యా శాఖ కమీషనర్ ఎస్.సురేష్‌కుమార్ తెలిపారు రాష్ట్రంలోని అన్ని జిల్లాలతో పాటు తెలంగాణాలో 3, కర్ణాటకలో ,తమిళనాడులో 2, ఒడిశాలో 2 చొప్పున పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.దివ్యాంగ అభ్యర్ధులు పరీక్ష రాయ దానికి వీలుగా స్క్రైబ్‌ను ఏర్పాటు చేసా మని, గర్భిణులు సమీపకేంద్రాల్లో పరీక్ష రాసుకోవడానికి వెసులుబాటు కల్పించామని వెల్లడించారు.వారు ముందుగానే పరీక్షా కేంద్రం సమాచారం అందించాల్సి బాధ్యతను గుర్తించాలని పాఠశాల విద్యాశాఖ కమీషనర్ ఎస్.సురేష్‌కుమార్ తెలిపారు.ఇక హైకోర్టు ఆదేశాన్ని అనుసరించి బీఈడీ అభ్యర్ధులు స్కూల్ అసిస్టెంట్ పోస్టులకు,డీఈడీ అభ్యర్ధుల ఎస్‌జీటీ పోస్టులు టెట్ మాత్రమే రాయాల్సి ఉంది.టెట్ జరిగే అన్ని రోజులు ఉదయం 7.30 గంటల నుంచి సాయంత్రం 7గంటల వరకు కమీషనరేట్‌లో ప్రత్యేక హెల్ప్ డెస్క్ 9505619127, 970565549లను సంప్రదించవచ్చు.టెట్ మొదటి సెషన్ ఉదయం 9.30 నుంచి 12 గంటల వరకు, రెండో సెషన్ మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం 5గంటల వరకు జరుగుతుంది. కంప్యూర్ బేస్డ్ టెస్ట్(సీబీటీ) విధానంలో జరుగుతున్న ఈ పరీక్షలకు రాష్ట్ర వ్యాప్తంగా 120 సెంటర్లు ఏర్పాటుచేసారు.

## ఆర్టీసి బస్సులో కొండకు మద్యంబాటిళ్లు

### - దొంగలెవరో తేల్చక ప్రయాణీకులకు అవస్థలు

**తిరుమల,ఫిబ్రవరి 27ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతి నుండి తిరుమలకు వస్తున్న ఓ ఆర్టీసి బస్సులో మద్యం బాటిళ్ళు అలిపిరి తనికీ కేంద్రంలో పట్టుబడ్డాయి, ఈ సంఘటన మంగళవారం సాయంత్రం చోటుచేసుకుంది. అయితే ఏకంగా తనిఖీకేంద్రంలో భద్రత సిబ్బంది బస్సును క్రిందనే ఆపివేసి ప్రయాణీకులను తీవ్ర ఇబ్బందులు పెట్టారు. అయితే బస్సులో మద్యం బాటిళ్ళను ఎవరు తీసుకెళుతున్నారనేది తేల్చడంలో భద్రత సిబ్బంది తలమునకలయ్యారు. అసలు మద్యం బాటిళ్ళు స్థానికులు ఎవరో తీసుకొచ్చినట్లు తెలుస్తున్నా భక్తులను ఇబ్బందులు పెట్టడం మాత్రం ఆగ్రహానికి గురిచేసింది.

## స్వామివారికి మొక్కులు తీర్చుకున్నా

### - తమిళనాడు దివంగత సిఎం జయలలిత సన్నిహితురాలు శశికళ



**తిరుమల,ఫిబ్రవరి 27ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామికి మొక్కులు తీర్చుకుని ,అందరూ సంతోషంగా ఉండాలని వేడుకున్నట్లు తమిళనాడు దివంగత ముఖ్యమంత్రి జయలలిత ప్రాణస్నేహితురాలు శశికళ తెలిపారు. అవినీతిఅక్రమాల కేసులో జైలుకెళ్ళి బయటకు వచ్చిన శశికళ రెండవసారి మంగళవారం తిరుమలకు వచ్చి వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. ఆమె మంగళవారం వేకువజామున వెంకన్న అర్చనసేవలో తన అనుచరులతో కలసి పాల్గొన్నారు. టిటిడి అధికారులు ఆమెకు దర్శనం ఏర్పాట్లుచేసి దేవదేవుడి ఆశీస్సులందజేశారు. అనంతరం శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయం వెలుపలకు వచ్చిన ఆమె మీడియాతో ఏమీ మాట్లాడకుండా వెళ్ళిపోయారు. కాగా జయలలితకు చెందిన బంగారు నగలు, ఆభరణలు ,నగదు బెంగుళూరు న్యాయస్థానం వేలంకు ఆదేశించిన విషయం తెలిసిందే. ఈ నేపధ్యంలో శశికళ సోమవారం రాత్రి తిరుమలకు చేరుకుని మంగళవారం వేకువజామున అర్చనసేవలో పాల్గొనడం విశేషం.

## పెనుగొండలో రెండవ అంతర్జాతీయ తెలుగు భాషా సదస్సు

### స్థానిక కళాశాలలో ముమ్మర ఏర్పాట్లు, ప్రాంగణమంతా తెలుగు తోరణాలు




**ప్రభాతవార్త : పెనుమంట్ర (పెనుగొండ).** పశ్చిమ గోదావరి జిల్లా,పెనుగొండ ఎస్.వి.కె.పి.అండ్ డాక్టర్ కె.ఎస్.రాజు డిగ్రీ కళాశాలలో ఆదికవి నన్నయ్య విశ్వవిద్యాలయం తెలుగు సంపద సంయుక్త ఆధ్వర్యంలో మాతృభాషా దినోత్సవం సందర్భంగా రెండు రోజులు పాటు మధుర భాషా తెలుగు తీయదనాలను పంచేందుకు తెలుగు భాషా పండితులను, ప్రముఖులను ఆహ్వానించారు ఈ నెల 28,29 తేదిలలో కార్యాక్రమాలను పెద్దఎత్తున ఏర్పాటు చేశారు. బుధవారం ఉదయం 9.30 నిమిషాలకు కళాశాల ప్రిన్సిపాల్ వై.వి.వి.అప్పారావు అధ్యక్షతన తొలి సభాకార్యాక్రమం జరుగుతుంది. హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయానికి చెందిన డాక్టర్ నడుపల్లె శ్రీరామరాజు ప్రారంభోపన్యాసం చేస్తారు.ముఖ్య అతిధిగా ఆచార్య కె.పద్మరాజు పాల్గొంటారు.తెలుగు భాషా చరిత్ర పరిణామం,తెలుగు భాషా పరిరక్షణ ఆవశ్యకత,సూచనలు,తెలుగు భాషా ఉద్యమం,ఆధునిక పోకడలు,తెలుగులో జరుగుచున్న పరిశోధనలు,సాంకేతికత వినియోగం తదితర అంశాలపై దాదాపు 20 మంది తమ పరిశోధన పత్రాలను అందించటమే కాకుండా మాట్లాడతారు.సప్తస్వర అవధానం,స్వరవీణాపాణి అందిస్తారు. తెలుగు సంపద సలహాదారు డాక్టర్ మూర్తి రేమళ్ళ ఈ కార్యాక్రమాన్ని నిర్వహిస్తారు. 29వ తేదిని జరిగే కార్యాక్రమంలో రాజరాజనరేంద్ర ప్రాంగణంలో ఉదయం 10 గంటలకు మాతృభాషాలో బోదన సామాజిక ఆవశ్యకత అనే అంశంపై ఈశ్వర్ రెడ్డి,ఎల్.వి.కె.రెడ్డి,వార్తా అసోసియెట్ ఎడిటర్ హైదరాబాద్‌కు చెందిన ఎ.వి.వి. ప్రసాద్ మాట్లాడతారు.జనరంజకంగా తెలుగు భాషా వ్యాప్తి తెలుగులో ఉద్యోగ అవకాశాలు తదితర అంశాలపై ఉపన్యాసిస్తారు.ముగింపు సభకు ప్రిన్సిపల్ అప్పారావు అధ్యక్షత వహిస్తారు. ముఖ్య అతిదిగా నన్నయ్య యూనివర్సిటి రిజిస్ట్రార్ జి.సుదాకర్ ముఖ్య అతిదిగా పాల్గొంటారు. రంకిరెడ్డి రామమోహన్‌రావు,డాక్టర్ కె.వి.డి.వరప్రసాద్ సదస్సు నివేదిక అందిస్తారు.

## దాతల విజ్ఞప్తిమేరకే ముంబైలో శ్రీవారి కల్యాణం

### - విమాన ఖర్చులు దాతలవే: టిటిడి బోర్డు సభ్యులు

**తిరుమల,ఫిబ్రవరి 27ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామి కల్యాణం ముంబైనగరంలో దాతల ఖర్చుతోనే జరిపించారని, ఇందుకు దాతల విజ్ఞప్తితోనే వారి ప్రత్యేక విమాన ఛార్జీలతోనే టిటిడి చైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, ఇఒ ఏవి ధర్మారెడ్డి హాజరయ్యారని



టిటిడి బోర్డు సభ్యులు నెరుసు నాగసత్యం, యానాదయ్య, తిప్పే స్వామి, అశ్వర్థనాయక్ తెలిపారు. ముంబైలో స్వామికల్యాణానికి హాజరైన ఉదంతంపై టిడిపి నేత ఆనం వెంకటరమణారెడ్డి చేసిన విమర్శలపై బోర్డు సభ్యులు మంగళవారం మధ్యాహ్నం తిరుమల అన్నమయ్యభవనంలో మీడియాప్రతినిధుల సమావేశం నిర్వహించి తీవ్రంగా ఖండించారు. టిటిడి స్వామివారి కల్యాణాన్ని నిర్వహించడం కొత్తేమీ కాదని, అయితే ఆ కల్యాణానికి టిటిడి చైర్మన్ కరుణాకర్‌రెడ్డి, ఇఒ ఏవి ధర్మారెడ్డి హాజరుకావడం కూడా రాద్ధాంతం చేయాల్సిన పనిలేదన్నారు. ఇందులో వాస్తవాలు తెలుసుకోకుండా ఆనం వెంకటరమణారెడ్డి విమర్శలు చేయడం మంచిదికాదన్నారు. ఆయన ఆరోపణలు, విమర్శల్లో వాస్తవం లేదన్నారు. మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే విజ్ఞప్తి మేరకు హిందూ ధర్మప్రచారంలో భాగంగా దాతల విభాగంలో ఫిబ్రవరి 25న ముంబైలో కల్యాణోత్సవం జరిపించామాన్నారు. పూర్తిగా దాతల ఆధ్వర్యంలో ఏర్పాటైందన్నారు.

## రైల్వేలో భద్రతకే అత్యధిక ప్రాధాన్యత

### - రైల్వే డివిజన్‌లో రూ.144 కోట్లతో 24 అండర్ పాస్ వంతెనలు ప్రారంభం

**గుంతకల్లు రైల్వే, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త** దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్ భద్రతకు సంబంధించి ఇస్తున్న అత్యధిక ప్రాధాన్యత కొనసాగుతుందని రైల్వే వర్గాలు తెలిపాయి. రైల్వే భద్రతా చర్యల్లో భాగంగా మానవ రహిత, సహిత లెవెల్ క్రాసింగు గేట్లన్నింటినీ తొలగించి వాటి స్థానంలో ఆర్‌యుబి/ఆర్‌ఒబిలను నిర్మిస్తున్నామని, ఇందులో భాగంగా గుంతకల్లు రైల్వే డివిజన్ పరిధిలో 24 ప్రాంతాల్లో సగటున రూ.4 నుంచి 06 కోట్ల రూపాయల చొప్పున రూ.144 కోట్ల రూపాయల వ్యయంతో అనంతపురం జిల్లాలో 08, అన్నమయ్య జిల్లాల్లో 08 కర్నూలు, 02, కడప 02, నారాయణ పేట02, తిరుపతి 01, చిత్తూరు 01 చొప్పున మొత్తం 24 ప్రాంతాల్లో నిర్మించిన రైల్వే అండర్‌పాస్ వంతెనలు ప్రారంభమయ్యాయి. ముఖ్యంగా కర్నూలు జిల్లాలోని, ఆధోని రెవెన్యూ డివిజన్ పరిధిలో నగరూర్-ఆస్పరి స్టేషన్‌ల మధ్య కిలోమీటర్ నెంబర్ 483/1-2 వద్ద గల సున్నితమైన ఎల్‌సి నెంబర్ 193ను ఆర్‌యుబిగా మార్చడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో చీఫ్ టిక్కెట్ ఇన్స్‌పెక్టర్ కె.ప్రసాద్ మాట్లాడారు.

## టిడిపి సమన్వయ కమిటీ సమావేశంలో జనసైనికుల వీరంగం



అంబాజీపేటలో విలేకరులతో మాట్లాడుతున్న సుజన కృష్ణరంగారావు

### టిడిపి నాయకుడి కారు అద్దాలు ధ్వంసం.. కుర్చీలు, బల్లలను ఎగరవేసిన జనసైనికులు

### పార్టీ శ్రేణులు అభ్యంతరాలు, ఆందోళనలను అధిష్ఠానం దృష్టికి తీసుకువెళ్తాం..

### జోనల్ కో-ఆర్డినేటర్ సుజయ కృష్ణ రంగారావు

**ఉమ్మడి తూర్పుగోదావరి బ్యూరో,ఫిబ్రవరి 27, ప్రభాతవార్త.:** టీడీపీ, జనసేన పార్టీల నాయకులు,కార్యకర్తల అభ్యంతరాలు,నిరసనలను టీడీపీ అధిష్ఠానం దృష్టికి తీసుకువెళ్తానని టీడీపీ జోనల్ కో-ఆర్డినేటర్ సుజి కృష్ణ రంగారావు చెప్పారు.రానున్న ఎన్నికలను సందర్భంగా టీడీపీ,జనసేన పార్టీల ఉమ్మడి పొత్తులో బాగంగా పి.గన్నవరం అసెంబ్లీ ఎమ్మెల్యే ఉమ్మడి అభ్యర్థిగా టీడీపీకి చెందిన సరిపల్లి రాజేష్ ( మహాసేన రాజేష్) పేరును ఈ నెల 24న ప్రకటించడంతో ఇరు పార్టీలనుండి నిరసనలు వ్యక్తం అయ్యాయి. రాజేష్ అభ్యర్థిత్వాన్ని మార్చాలని పెద్ద ఎత్తున టీడీపీ,జనసేన పార్టీల శ్రేణులు ఆందోళనలు చేపట్టారు.రాజేష్ అభ్యర్థిత్వాన్ని మార్చకపోతే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకుంటామని హెచ్చరించాయి.దీంతో టీడీపీ అధిష్ఠానం నియోజకవర్గ టీడీపీ సమన్వయ కమిటీ సమావేశం ఏర్పాటు చేయాలని ఆదేశించడంతో అమలాపురం, కాకినాడ, రాజమహేంద్రవరం పార్లమెంట్ నియోజకవర్గాల జోనల్ కో-ఆర్డినేటర్,మాజీ మంత్రి సుజి కృష్ణ రంగారావు మంగళవారం అంబాజీపేటకు వచ్చారు.స్థానిక వాసవీ కన్యకాపరమేశ్వరీ కళ్యాణ మండలంలో పి.గన్నవరం,అంబాజీపేట, అయినవిల్లి, మామిడి కుదురు మండలాల సమన్వయ కార్యకర్తలతో విడివిడిగా మాట్లాడు తున్న సమయంలో జనసైనికుల ఒక్కసారిగా సమావేశపు హాలులోకి వచ్చి కుర్చీలు,బల్లలను ఎత్తిపడేసారు.మహాసేన రాజేష్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేసారు. మహాసేన రాజేష్ మాకొద్దంటూ ఆందోళన చేపట్టారు.ఆందోళన వ్యక్తం చేస్తున్న జనసైనికులను సముదాయించేందుకు పి.గన్నవరం టీడీపీ కన్వీనర్ గంటి హరీష్ మాథూర్ ప్రయత్నించినా ఫలితం లేకపోయింది.ఈ సమయంలో హరీష్‌మాథూర్ కారు ముందు,వెనుక అద్దాలను గుర్తు తెలియని వ్యక్తులు బద్దలు కొట్టారు.దీంతో మరింత ఉద్రిక్త పరిస్థితి ఏర్పడింది.స్థానిక పోలీసులు రంగప్రవేశం చేయడంతో వివాదం తాత్కాలికంగా సద్దుమణిగింది. అనంతరం టీడీపీ,జనసేన పార్టీలకు చెందిన ఐదుగురు సభ్యులు చొప్పున పదిమందితో సుజన కృష్ణ రంగారావు సమాలోచన చేసారు. అనంతరం జనసేన పార్టీ ఉమ్మడి తూర్పు జిల్లా కార్యదర్శి,ఉపాధ్యక్షుడు వాసంశెట్టి కుమార్, శిరిగినీడి వెంకటేశ్వరరావులతో కలిసి మీడియాతో మాట్లాడారు.టీడీపీ,జనసేన పార్టీలశ్రేణుల నుండి సేకరించేందుకు అభిప్రాయాలను పార్టీ అధిష్ఠానం దృష్టికి తీసుకువెళతానన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా టీడీపీ అధ్యక్షులురాలు రెడ్డి అనంతలక్ష్మి,నియోజకవర్గ పరిశీలకులు సుభాన్,నాలుగు మండలాల టీడీపీ శ్రేణులు, సమన్వయకర్తలు పాల్గొన్నారు.

## శ్రీవారిని దర్శించుకున్న దేవులపల్లి అమర్

**తిరుమల,ఫిబ్రవరి 27ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామిని మంగళవారం ఉదయం సీనియర్ జర్నలిస్ట్ దేవులపల్లి అమర్ దర్శించుకున్నారు. ఉదయం విఐపి బ్రేక్‌లో ఆలయం వద్దకు విచ్చేసిన ఆయనకు టిటిడి అధికారులు స్వాగతం పలికారు. ఆలయంలోనికి చేరుకుని స్వామివారిని దర్శించుకున్నారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## వెంకన్న సేవలో క్రికెట్ క్రీడాకారుడు ఆశిష్‌రెడ్డి

**తిరుమల,ఫిబ్రవరి 27ప్రభాతవార్తప్రతినిధి:** క్రికెట్ క్రీడాకారుడు ఆశిష్‌రెడ్డి దంపతులు మంగళవారం ఉదయం శ్రీవారిని దర్శించుకున్నారు. ఉదయం విఐపి బ్రేక్‌లో ఆలయంలోనికి చేరుకుని స్వామివారి ఆశీస్సులందుకున్నారు. టిటిడి అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## ఫిబ్రవరి నెలలోనూ రికార్డు స్థాయి హుండీ ఆదాయం

### -వెంకన్నకు వరుసగా 4కోట్లు పైమాటే కానుకలు

**తిరుమల,ఫిబ్రవరి 27ప్రభాతవార్తప్రతినిధి:** సాధారణంగా ఫిబ్రవరి నెలలో 28రోజులు మాత్రమే ఉంటాయి. ఈ ఏడాది 29రోజులు నెలగా రావడంతో లీపుసంవత్సరంగా పరిగణిస్తారు. కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామికి లీపుసంవత్సరంలో ఫిబ్రవరి నెల హుండీ ఆదాయం 27రోజులకు సరాసరి వందకోట్లు రూపాయలు చేకూరింది. ఈనెలలో వరుసగా ప్రతిరోజూ 4కోట్లు రూపాయల వరకు కానుకల రూపంలో భక్తులు తమ మొక్కుబడులుగా హుండీకి సమర్పించుకున్నారు. ఈనెల 12వతేదీ 5.48కోట్లు రూపాయలు, 25న 5.09కోట్లు రూపాయలు ఆదాయం చేకూరింది. ఇక 13వతేదీ హుండీకి కానుకల రూపంలో 4.55కోట్లు రూపాయలు, 4న 4.36కోట్లు, 9న 4.31కోట్లు, 15న 4.03కోట్లు, 17వతేదీ 4.17కోట్లు రూపాయలు, 18న 3.96కోట్లు, 22న 3.95కోట్లు, 26న 3.73కోట్లు ,19న, 20వతేదీల్లో వరుసగా ,3,61కోట్లు, 3,60కోట్లు రూపాయలు ఆదాయం లభించింది. ఇలా 27రోజులకు సరాసరి 99కోట్లు రూపాయలు ఆదాయం హుండీలో కానుకల రూపంలో చేకూరింది. ఇక రోజువారీగా తిరుమలకు చేరుకుని ఇష్టదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకున్న భక్తుల సంఖ్య సరాసరి 75వేలమంది ఉన్నారు. 16వతేదఈ 77,483మంది భక్తులు, 25న 76,577మంది భక్తులు, 26న 70వేలమంది భక్తులు, మంగళవారం సాయంత్రానికి 49వేలమంది భక్తులు శ్రీవారిని దర్శించుకోగలిగారు. 27వతేదీ వరకు 18లక్షలమంది భక్తులు ఏడుకొండల స్వామిని దర్శించుకున్నారు. లీపుసంవత్సరంలోనూ 22లక్షలమందివరకు భక్తులు సంఖ్య చేరుతుందని అంచనావేస్తున్నారు. కలియుగవైకుంఠవాసుడు ,ఆపదమొక్కులవాడు వడ్డీకాసుల వెంకన్నకు కానుకల రూపంలో భక్తులు సమర్పించుకుంటున్న హుండీ ఆదాయం రోజురోజుకూ రెట్టింపవుతోంది. ఇప్పటికే ప్రతినెలా 110కోట్ల రూపాయలు ఆదాయం తగ్గకుండా చేకూరుతున్న హుండీ ఆదాయం లీపునెల ఫిబ్రవరిలోనూ వందకోట్లు లభించింది. గత ఏడాది ఫిబ్రవరి నెలలో28రోజులకుగాను 18.42లక్షలమంది భక్తులు గోవిందుని దర్శనం చేసుకోగా 114.29కోట్లు రూపాయలు హుండీ ఆదాయం చేకూరింది.

## భోళాశంకరుని సన్నిధిలో రంగవల్లులు: విద్యుత్ దీపాలు

**శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త** దక్షిణకైలాసంగా పేరుపొందిన శ్రీకాళహస్తి పట్టణంలో మహాశివరాత్రి ఉత్సవాలకు అంగరంగ వైభవంగా ముస్తాబౌతోంది. ఆలయంలో విద్యుత్ దీపాలు ఆకట్టుకుంటున్నాయి. ముఖ్యంగా ఆలయంలో అడుగుపెట్టిన వెంటనే సంప్రదాయాలకు పెద్దపీట వేసినట్లు రూపుదిద్దుతున్నారు. వారం రోజుల నుంచి ఆలయం లోపల విద్యుత్ దీపాలంకరణలకు ప్రాధాన్యత ఇస్తున్నారు. ఆలయం అంతా రంగు రంగుల ముగ్గుల మయం చేస్తున్నారు. ఇక విద్యుత్ దీపాలంకరణలో చూడటానికి వేయి కళ్ళు చాలవన్నట్లు మారింది. ఆలయంలో ఎటు చూసినా ముస్తాబులే ముస్తాబులు అన్నట్లు మారింది. ఇక బిక్షాల గాలిగోపురానికి అమర్చిన 'ఓం నమ:శివాయ'అనే నూయాన్ లైటింగ్,విద్యుత్ దీపాల తోరణాలు ఇటు తేరువీధి, అటు బజారువీధులను పాల వెలుగుల్లా మార్చేసింది. కృష్ణారెడ్డి మండపం వద్ద బస్సులు దిగే భక్తులకు ఆలయం ఎక్కడో మార్గదర్శక సూచకంగా ఉంది.గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ సారి విద్యుత్ అలంకరణలకు ప్రాధాన్యత ఇచ్చారు. ఊరంతా పండగ అన్నట్లుమారింది.ఆలయం నుంచి ఇటు కుమారస్వామి కొండ వరకు స్వర్ణముఖి నదిపై ఉన్న వంతెనలపై నాలుగుమాడావీదుల్లో విద్యుత్ తోరణాలు పట్టణానికి ప్రత్యేకంగా ఉన్నాయి. ఈ ఏర్పాట్లను ఎప్పటికప్పుడు ఇఒ వికె సాగర్‌బాబు సూచనల మేరకు ఇంజనీరింగ్‌అధికారులు పర్యవేక్షించుకుంటూ శివరాత్రిని బ్రహ్మాండంగా నిర్వహించుటకు చర్యలు తీసుకుంటున్నారు. శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి చైర్మెన్‌గా అంజూరు తారక శ్రీనివాసులు బాధ్యతలు చేపట్టిన తరువాత అభివృద్ధికి పెద్ద పీట వేసారు. ఈ ఏడాది గతంలో ఎక్కడా లేని విధంగా దేవస్థానం అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టింది. రూ.1.4కోట్లతో నాలుగు మాడావీధుల్లో విద్యుత్ దీపాలు, అలాగే సుమారు రూ.40లక్షలతో దిగువ సన్నిధివీధిలో తారు రోడ్డు, అంతకు ముందు మురుగునీటి కాలువలు, ఇక తేరువీధి నుంచి సన్నిధివీధికి కొత్తగా రోడ్డు ఏర్పాటు, ఇక వచ్చిన భక్తులు సాంస్కృతిక కార్యక్రమాలు తిలకించటానికి ధూర్జటి కళాప్రాంగణాన్ని రాజగోపురం పక్కన ఏర్పాటు చేసారు. భక్తులు రాత్రి రాజగోపురం పక్కన రోడ్డును ఏర్పాటు చేస్తున్నారు.



# వైఎస్ఆర్ కాంగ్రెస్ అహంకారం.. యువత క్రీడా స్ఫూర్తికి విఘాతం :

## టిడిపి కోశాధికారి, జగ్గయ్యపేట ఇన్‌ఛార్జి శ్రీరాం రాజగోపాల్



విలేకరుల సమావేశంలో టిడిపి జాతీయ కోశాధికారి, మాజీ ఎంఎల్ఏ, జగ్గయ్యపేట ఇన్‌ఛార్జి శ్రీరాం రాజగోపాల్, టిడిపి నాయకులు

**జగ్గయ్యపేట, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్‌లో అహంకారం, నిరంకుశత్వం, ప్రజావ్యతిరేక విధానాలతో కొనసాగుతున్న వైఎస్ జగన్మోహనరెడ్డి ప్రభుత్వంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ నేతల దురహంకారం వలన యువత క్రీడా స్ఫూర్తికి విఘాతం కలుగుతుందని తెలుగుదేశం పార్టీ జాతీయ కోశాధికారి, మాజీ ఎంఎల్ఏ, జగ్గయ్యపేట ఇన్‌ఛార్జి శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) ఆరోపించారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేటలోని తన నివాసంలో మంగళవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో రాజగోపాల్ మాట్లాడుతూ వైఎస్ఆర్‌సిపి నాయకుల ఒత్తిళ్ళతో తెలుగుతేజాలు పక్క రాష్ట్రాలకు వెళ్ళి వారి అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నాయన్నారు. తనదైన శైలిలో ప్రత్యర్థులకు చుక్కలు చూపించే క్రికెటర్ హనుమ విహారి ఒత్తిళ్ళకు బలికావాల్సి వచ్చిందన్నారు. వైఎస్ఆర్‌సిపి నేత కుమారుడిని మందలించిన పాపానికి విహారిని ఆంధ్ర రంజీ కెప్టెన్సీ బాధ్యతల నుండి తొలగించేలా కుట్ర చేశారని ఆరోపించారు. విహారీ తప్పేమి లేదని, టీమ్ సభ్యులు ఒకవైపు స్పష్టంగా చెప్పినా వైఎస్ఆర్‌సిపి నేతల వేధింపులు ఆగలేదని అన్నారు. విహారీని కెప్టెన్‌గా కొనసాగించాలని అశ్విన్ సహ అనేక మంది మద్దతుగా నిలిచారన్నారు. పాలకులు రాజారెడ్డి రాజ్యాంగాన్ని క్రికెట్‌లో కూడా అమలుచేస్తున్నారని ఆరోపించారు. క్రీడలను క్రీడలుగానే చూడాలని అప్పుడే అసలైన ఆణిముత్యాలు బయటకి వస్తాయని అన్నారు. ఒకవైపు ఆడుదాం ఆంధ్రా అంటూ మరోవైపు క్రీడాకారులను అణగదొక్కుతున్న ఈప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలన్నారు. క్రీడాభివృద్ధికి 56 నెలల పరిపాలనాకాలంలో ఈ ప్రభుత్వం చేసిందేమీ లేదన్నారు. క్రీడాకారులకు నాశిరకం క్రీడా వస్తువులు ఇచ్చారని, అందులో కూడా అవినీతి జరిగిందని ఆరోపించారు. క్రీడల్లో ఆంధ్రప్రదేశ్ ప్రతిష్టను దిగజారుస్తున్నారన్నారు. హనుమ విహారికి మంత్రి రోజా క్షమాపణ చెప్పాలని, తిరిగి కెప్టెన్సీ ఇచ్చి రాష్ట్ర క్రీడాభివృద్ధికి తోడ్పాడలని డిమాండ్‌చేశారు.

కాగా ఈనెల 28వ తేదీన తాడేపల్లిగూడెం నియోజకవర్గం పెంటపాడు మండలం ప్రత్తిపాడులో నిర్వహించ తలబెట్టిన తెలుగుదేశం-జనసేన ఉమ్మడి బహిరంగ సభను విజయవంతం చేసేందుకు పెద్దసంఖ్యలో నియోజకవర్గం నుండి కార్యకర్తలు తరలిరావాలని పిలుపునిచ్చారు.



# ఇంద్రకీలాద్రి వైభవాన్ని చాటిన మహాశతావధానం

## - అవధాన ప్రక్రియకు పునఃవైభవాన్ని తెచ్చిన బ్రహ్మశ్రీ డా మాడుగుల నాగఫణిశర్మ

**ఇంద్రకీలాద్రి, ఫిబ్రవరి 27, ప్రభాత'వార్త' :** అవధానాలకు సాహిత్యదీప్తిని, పునఃవైభవాన్ని కల్పించిన మహాకవి అవధాన సరస్వతి పీఠాధీశుడు, బృహత్ ద్విసహస్రావధాని డా. మాడుగుల నాగఫణి శర్మ అని డా. యల్లాప్రగడ శ్రీ సూర్యనారాయణమూర్తి అన్నారు. మంగళవారం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, దేవదాయ శాఖ, శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థాన నిర్వహణలో విజయవాడ శ్రీ తుమ్మలపల్లివారి క్షేత్రయ్య కళాక్షేత్రంలో డా మాడుగుల నాగఫణి శర్మ నేతృత్వంలో శ్రీ దుర్గాసౌందర్య లహరి మహాశతావధానం రెండోరోజు వైభవంగా కొనసాగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సూర్యనారాయణ మూర్తి మాట్లాడుతూ సరస్వతి దేవి నాగఫణిశర్మను ఆవహించిందని ప్రశంసల జల్లు కురిపించారు. శతావధానానికి సంచాలకులుగా వ్యవహరించిన బ్రహ్మశ్రీ డా పాలపర్తి శ్యామలానంద ప్రసాద్ మహావధాని మాట్లాడుతూ పద్యానికి తిలోదకాలిస్తున్న నేటి రోజుల్లో నాగఫణిశర్మ వినూత్న ప్రయోగాలతో అవధానాలను రసప్లావితం చేస్తున్నారన్నారు. శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ఈవో కెఎస్ రామారావు సభను ప్రారంభించిన అనంతరం మాట్లాడుతూ దుర్గామాతను సాహితీ రూపంలో శర్మ అవదాన పద్య కుసుమాలతో ఆరాధించడం ఒక అధికారిగా తనకు ఎంతో పుణ్యఫలమన్నారు. ఈ సందర్భంగా మొత్తం 30 దత్తపదులు, 30 సమస్య పూరణలు, కొన్ని వర్ణనలు, విశేషంగా ఆశువుల పూర్వార్థములు పూరించి ఆహుతులను మంత్రముగ్ధులను చేశారు. ఈ కార్యక్రమంలో అష్టావధానుల్లో యల్లాప్రగడ సూర్యనారాయణ, లోకా జగన్నాథశాస్త్రి, మాడుగుల శివశ్రీ శర్మ, మొల్ల సాహితీపీఠం అధ్యక్షులు విద్వాన్ గానుగ పెంట హనుమంతరావు, నేషనలిస్ట్ హబ్ ఛానల్ సిఇఓ సాయికృష్ణ, కెబిఎన్ కాలేజ్ సెక్రటరీ జె శ్రీనివాస్, నగర మాజీ మేయర్ జంద్యాల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

వర్ణన విభాగంలో పృశ్చకులు అడిగిన ప్రశ్నలకు అవధాని మాడుగుల నాగఫణిశర్మ ఇంద్రకీలాద్రి మహోన్నత్యాన్ని చాటింది. ఇఓ కెఎస్ రామారావు దుర్గా పరివేష్టిత క్షేత్రాల గురించి వర్ణించమని, పి సుధారాణి అమ్మవారి ఆదిశంకరాచార్యులు ప్రతిష్టించిన శ్రీ చక్రం విశిష్టతను వర్ణించమని, డా కొచ్చెర్ల గంగాధర్ మహాభక్తుడైన కీలుడు అనే యక్షుడు దుర్గమ్మను ప్రసన్నం చేసుకొనిన విదానం వర్ణించమని, డా సుధా మైథిలి ఇంద్రకీలాద్రిపై కొలువైన మల్లేశ్వరుని విశిష్టతను తెలుపమని,
డా రంగనాయకి పాశుపతాస్త్రం అర్జునునికి అనుగ్రహించే ముందు కిరాత రూపంలో వున్న శివుని అర్జునునితో సంవాదం వివరించమని, వేలూరి సుధారాణి శ్రీ కనకదుర్గ స్వర్ణగోపురం గురించి వర్ణించమని అడుగగా అన్నింటికి అలవోకగా తనదైన శైలిలో రక్తికట్టిస్తూ డా మాడుగుల నాగఫణి శర్మ వివరిస్తూ రాగయుక్తంగా వర్ణిస్తూ ఆహుతుల మన్ననలందుకున్నారు. కార్యక్రమంలో మోదుమూడి సుధాకర్ కీర్తనలు ఆలపించగా, వాటికి నాగఫణిశర్మ పదవిన్యాసాలు చేసి మురిపించారు.

# రేణిగుంటలో ఘోర రోడ్డు ప్రమాదం

## ఇద్దరు యువకులు మృతి

**రేణిగుంట, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త:** తిరుపతి జిల్లా రేణిగుంట మండలం గాజులమండ్యం పోలీస్‌స్టేషన్ పరిధిలో మొలగమూడి వద్ద మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు అక్కడికక్కడే మృతి చెందారు. వివరాలు ఇలా... చిత్తూరు జిల్లా నారాయణ వనంకు చెందిన హరీష్(21), ఏర్పేడు మండలం అంజిమేడుకు చెందిన చరణ్(29) ద్విచక్ర వాహనంలోపుత్తూరు వైపు నుంచి రేణిగుంటకు వైపుగా వస్తున్నారు. వీరు ప్రయాణిస్తున్న వాహనం పుత్తూరు-రేణిగుంట జాతీయ రహదారిపై వస్తుండగా మొలగమూడి సమీ పంలో ముందు వెళుతున్న ట్రాక్టర్ రివర్స్ వస్తుండగా ఢీకొంది. ప్రమాదంలో ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందారు. గాజులమండ్యం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# జ్యోతుల నెహ్రూకి ఓట్లు వేయనివ్వం

## - జగ్గంపేట జనసేన ఇన్‌చార్జ్ పాఠంశెట్టి సూర్యచంద్ర



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో , ఫిబ్రవరి 27, ప్రభాతవార్త :** గోకవరం రానున్న సార్వత్రిక ఎన్నికల్లో జగ్గంపేట నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీకి ఓట్లు వేయనివ్వమని జనసేన ఇంచార్జ్ పాఠంశెట్టి సూర్యచంద్ర వెల్లడించారు. జనసేన టిడిపి పొత్తులో భాగంగా జగ్గంపేట అసెంబ్లీ అభ్యర్థిగా జ్యోతుల నెహ్రూని ప్రకటించినప్పటి నుండి పాఠంశెట్టి దంపతులు గోకవరం మండలం, అచ్చుతాపురంలో చేపడుతున్న నిరాహార దీక్ష నాలుగవ రోజుకు చేరుకుంది. మంగళవారం సాయంత్రం దీక్షా శిబిరం వద్ద పాఠంశెట్టి పత్రికా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠంశెట్టి మాట్లాడుతూ తన వద్ద డబ్బు లేని కారణంగా టిక్కెట్టు ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. దీక్ష కొనసాగిస్తున్నప్పటికీ పొత్తు ధర్మాన్ని తప్పకుండా నేటి వరకు టిడిపికి అనుకూలంగానే ఉన్నానన్నారు. దీక్ష చేపట్టి నాలుగు రోజులు గడుస్తున్న జ్యోతుల నెహ్రూ కనీసం పరామర్శించకపోవడం దారుణం అన్నారు. జ్యోతుల నెహ్రూ పొత్తు ధర్మాన్ని పాటించమని, జనసేనకు ఓటు వేయబోమని గతంలోనే అన్న విషయాన్ని గుర్తు చేశారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ జగ్గంపేట నుండి పోటీ చేస్తే, లక్ష మెజార్టీతో గెలుపును బహుమతిగా ఇస్తానన్నారు. గడిచిన ఐదు సంవత్సరాల కాలంలో జగ్గంపేట నియోజకవర్గంలో జనసేన బలోపేతానికి కుటుంబ సభ్యులతో కలిసి, ప్రజా సమస్యలపై అలుపెరగని పోరాటం చేశామన్నారు. జగ్గంపేట నియోజకవర్గంలో జ్యోతుల నెహ్రూని ఎట్టి పరిస్థితుల్లోనూ గెలవనివ్వబోమని ఉద్ఘాటించారు. పవన్ కళ్యాణ్ జగ్గంపేట నుండి పోటీ చేసే నిర్ణయాన్ని త్వరితగతిన వెల్లడించాలని, అప్పటివరకు దీక్ష కొనసాగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# భారత క్రికెటర్ కంటే.. వైఎస్సార్సీ నాయకుడే ముఖ్యమా?

## -జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్

**అమరావతి, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త ప్రతినిధి:** భారత క్రికెటర్, ఆంధ్ర రంజీ జట్టు మాజీ కెప్టెన్ హనుమ విహారికి సంఘీభావం తెలియజేస్తూ జనసేన అధ్యక్షుడు మంగళవారం ట్వీట్ చేశారు. వివరాలిలా ఉన్నాయి. భారత క్రికెట్ జట్టుకి 16 టెస్టు మ్యాచ్‌ల్లో ప్రాతినిధ్యం , 5 హాఫ్ సెంచరీలు , ఒక సెంచరీ సాధించి, ఆస్ట్రేలియాతో జరిగిన సిడ్నీ టెస్టులో కనబర్చిన ఆయన క్రీడా పటిమ మరువలేనిదన్నారు.. ఆంధ్ర ప్రదేశ్ రంజీ జట్టు కెప్టెన్‌గా, గత ఏడేళ్లలో ఆంధ్ర జట్టు అయిదు సార్లు నాకౌట్‌కు అర్హత సాధించటంలో సహాయపడిందన్నారు. కాగా నేడు ఒక వైకాపా కార్పొరేటర్ కారణంగానే, ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్‌కు విహారి తన కెప్టెన్సీ కి రాజీనామా సమర్పించాల్సి వచ్చిందన్నారు. మన ఆంధ్రా క్రికెట అసోసియేషన్‌కు, భారత క్రికెటర్ , ఆంధ్రప్రదేశ్ రంజీ టీమ్ కెప్టెన్ కంటే ఎటువంటి క్రికెట్ బ్యాగ్రౌండ్ లేని స్తానిక వైకాపా రాజకీయ నాయకుడు చాలా విలువైన వ్యక్తిగా మారటం ఎంతో అవమానం అని పేర్కొన్నారు. మన ఆంధ్రా క్రికెట్ జట్టు కెప్టెన్‌ను రాష్ట్ర క్రికెట్ సంఘం దారుణంగా అవమానించినపుడు , ఆడుదాం.ఆంధ్రా లాంటి కార్యక్రమాల కోసం కోట్లాది రూపాయల సొమ్ము ఖర్చుచేస్తే లాభమేంటి ? అంటూ సిఎంను ప్రశ్నించారు

# 'భక్తుల సేవే, స్వామి సేవ' పుస్తకాన్ని ఆవిష్కరించిన ఉపముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ



**విజయవాడ,ఫిబ్రవరి27,ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల శ్రీవెంకటేశ్వర స్వామి సేవ తరలించాలని భక్తులు ఆతృతపడుతుంటారని. స్వామి సన్నిదిలో తన్మయం చెందుతారని ఏపీ ఉపముఖ్యమంత్రి (దేవాదాయశాఖ) కొట్టు సత్యనారాయణఅన్నారు.తన భక్తులకు ఇబ్బందులు లేకుండా అన్ని సేవలు అందుబాటులో ఉండాలని స్వామి ఆకాంక్షిస్తారన్నారు.భక్తునికి,భగవంతునికి నడుమ అనంత ప్రేమానురాగాలుంటాయన్నారు.మంగళవారం సీఎం జగన్‌కు పూర్వపు సీపీఆర్వోగా పని చేసిన డాక్టరు విజయకుమార్ రచించిన " భక్తుల సేవే, స్వామి సేవ" అనే పుస్తకాన్ని వెలగపూడి సచివాలయంలో ఉపముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత నాలుగేళ్ళ తిరుమల తిరుపతి దేవస్థానంలో భక్తులకు అందుతున్న సేవలను ప్రాతిపదికగా తీసుకుని రాసిన ఈ పుస్తకంలో మంచి విశేషాలను భక్తులకు తెలిపారన్నారు.ఇటీవల కాలంలో టీటీడీలో పెద్ద ఎత్తున భక్తులకు సౌకర్యాలు కల్పించడం జరుగుతుంతోందని పేర్కొన్నారు.ముఖ్యంగా విద్యుత్తు బస్సులు ఏర్పాటు చేయడం టీటీడీలో ప్లాస్టిక్‌ను పూర్తిగా నిషేదించడం ,పవిత్ర ఉద్యానవనాలు శ్రీవారి కోసం పుష్పతోట,గోసంరక్షణ శాలలు, అభివృద్ధి.గోఆధారిత ఉత్పత్తులతో శ్రీవారికి నైవేద్యం,రికార్డు సమయంలో ఘాట్ రోడ్డు పునర్నిర్మాణం,మరిన్ని అన్న ప్రసాద కేంద్రాలు ఏర్పాటు వంటి అనేక రకాల సేవలను అందించడం ద్వారా దేశవిదేశాల నుండి వచ్చే శ్రీవారి భక్తుల మన్ననలు పొందడం జరుగుతుందన్నారు.అటువంటి ప్రపంచ ప్రసిద్ధ పుణ్య క్షేత్రంపై రచించిన ఈ పుస్తకాన్ని ఆవిష్కరించడం రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రిగా తనకు చాలా సంతోషంగా ఉందన్నారు.పుస్తక రచయిత డాక్టర్ విజయకుమార్ మాట్లాడుతూ గతంలో శ్రీవెంకటేశ్వర భక్తి ఛానల్ సీఇవోగా కుడా పనిచేయడంతో టీటీడీలో జరుగుతున్న అనేక సేవా కార్యక్రమాలను ప్రజల ముందుకు తీసుకుని వెళ్ళాలనే ప్రయత్నంలో భాగంగానే ఈ పుస్తకాన్ని ఆంగ్ల భాషలో రచించడం జరిగిందన్నారు.పుస్తక రచనలో సహకరించిన విజయవాడ ప్రెస్ క్లబ్బు అధ్యక్షులు కె.జయరాజు,సీనియర్ పాత్రికేయుడు జి,నాగరాజు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# చీటీల పేరుతో బురిడి.. సుమారు రూ.3కోట్లతో మహిళ పరార్

**నెల్లూరు క్రైమ్, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త** చుట్టు పక్కల వారితో ఎంతో నమ్మకంగా ఉంటూ చీటీలు నిర్వహిస్తూ చీటీల సొమ్ముతో ఓ మహిళ పరారైన సంఘటన మంగళవారం నగరంలో చోటు చేసుకుంది. బాధితుల కథనం మేరకు... స్థానిక బుజబుజ నెల్లూరు పరిధిలోని రాజారాంనగర్‌లో లలితమ్మ దంపతులు ఎంతో కాలంగా నివసిస్తున్నారు. లలితమ్మ స్థానికంగా అందరితోనూ కలివిడిగా ఉంటూ చీటీ పాటలు నిర్వహించేవారు. ఎన్నో ఏళ్ల తరబడి స్థానికంగా ఉండే మహిళ చుట్టు పక్కల వారు ఆమె వద్ద చీటీలు కడుతుండేవారు. చీటీలు పాడుకునే వారి నుండి తానే ఆ మొత్తాన్ని అధిక వడ్డీ ఆశ చూపి తన వద్ద ఉంచుకునేది. ఈ క్రమంలో ఎవరికి తెలియకుండా తన ఇంటిని అమ్మేసిన లలితమ్మ చీటీల సొమ్ముతో పరారైంది.

# భిన్న సంస్కృతుల మేళవింపు ఆస్ట్రేలియన్ సదస్సు

## ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం గ్లోబల్ సదస్సులో ప్రొఫెసర్లు



**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, ఫిబ్రవరి 27,ప్రభాతవార్త :** భిన్న సంస్కృతుల మేళవింపుగా రెండు రోజులుగా జరుగుతున్న గ్లోబల్ సదస్సు నిలుస్తుంది.ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని ఆస్ట్రేలియన్ స్టడిస్ విభాగం ఆధ్వర్యంలో "మార్జినాలిటి అండ్ మల్టి కల్చరల్ లిటరరీ నేటివ్ ఆస్ట్రేలియా అండ్ ఇండియా" అనే అంశంపై జరుగుతున్న అంతర్జాతీయ (గ్లోబల్) సదస్సులో ఆస్ట్రేలియా నుంచి వచ్చిన పలువురు ప్రొఫెసర్లు,ఆన్‌లైన్ ద్వారా మరికొందరు ప్రసంగించారు.ముందుగా ప్రొఫెసర్ సిడియోల్ ఫ్రాంక్ హెచ్.దీన మాట్లాడుతూ సమాజంలో వివక్ష రూపుమాపడానికి ప్రేమ,విలువ,వ్యవస్థ ఎంతో ముఖ్యమన్నారు.ఈ సందర్భంలో కరేబియన్ డియా స్పోరిక్‌ను ఉద్దేశించి ఉద్వేగ భరితంగా ప్రసంగించారు.ప్రొఫెసర్ పాల్ శరద్ తన ప్లీనరీ ప్రసంగంలో కీలకమైన అంతర దృష్టిలను వివరించారు.తాను రాసిన ఏ షార్ట్ హిస్టరీ ఆఫ్ ఆస్ట్రేలియన్ లిటరేచర్ అనే పుస్తకాన్ని ఈ సందర్భంగా విడుదల చేశారు.ప్రొఫెసర్ షమీం బ్లాక్ దయాసో ప్రిక్ సంక్షోభం నేపథ్యంలో సాధ్యాయన యోగ సూత్రం యొక్క సాంస్కృతిక,సామాజిక చిక్కులను కూలంకూషంగా వివరించారు.డాక్టర్ క్రిస్టియన్ విలియమ్స్ ఆస్ట్రేలియా దక్షిణాసియా దయాస్పరిక్ సాహిత్యాన్ని అన్వేషించిన ఆయన దాని ప్రాముఖ్యత వెలుగునిస్తుందని ఈ సందర్భంగా పేర్కొన్నారు.న్యూయార్క్‌కు చెందిన ప్రొఫెసర్ నికోలస్ బిర్న్స్ సాంస్కృతికతపై పెట్టుబడిదారీ విధానం,వలసవాద ప్రభావం తీవ్రంగా ఉంటుందన్నారు.ప్రొఫెసర్ రాజేష్ కర్నకల్ మాట్లాడుతూ దళిత సాహిత్యాన్ని సంప్రదాయ సాహిత్య సిద్ధాంతాల ద్వారా అంచనా వేయలేమన్నారు.అయితే ఈ అవగాహనలో ఒక నమూనా మార్పును అందజేస్తుందని పేర్కొన్నారు.ఇండియాకు చెందిన ప్రొఫెసర్ సుజా కురుప్ మాట్లాడుతూ బహుళ సాంస్కృతికత ప్రపంచీకరణ యొక్క పర్యాయపదాలను వివరించారు.ఆమె తన ప్రసంగంలో ప్రస్తుత దృక్పథాన్ని అందించారు.ప్రొఫెసర్ వైఎస్ శరత్ మాట్లాడుతూ హిజ్రా గుర్తింపు సాహిత్యంపై వెలుగునిస్తుందన్నారు.అట్టడుగు వర్గాలను బాగా అర్థం చేసుకోవడానికి ఈ సాహిత్యాలు దోహదపడతాయని పేర్కొన్నారు.ప్రొఫెసర్ వి.నిర్మల అనువాద రచన ఫైర్ ప్లైస్ పై విమర్శనాత్మక సమీక్షను వివరించారు.కాగా ప్లీనరీ చర్చల్లో పాల్గొన్న వారి మధ్య ఉత్పాదకత చర్చలు రేకెత్తించాయనడంలో ఎటువంటి సందేహం లేదు.

# కుప్పం ప్రజలను అవమానించిన జగన్

## ఎంపి కనకమేడల ధ్వజం

**అమరావతి, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త ప్రతినిధి:** తాజాగా కుప్పం సభలో సిఎం జగన్ ప్రతిపక్షనేత చంద్రబాబు, కుప్పం ప్రజలపై చేసిన వ్యాక్యలు ఆయన మానసిక వైకల్యానికి ప్రతీకగా నిలిచాయని టిడిపి రాజ్యసభ సభ్యుడు కనకమేడల రవీంద్రకుమార్ అన్నారు.. మంగళవారం పార్టీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు.. కుప్పం బ్రాంచి కెనాల్ ప్రారంభోత్సవం పేరిట జరిపిన సభలో సిఎం కుప్పం-నాడు-నేడు అంటూ అసత్యాలు వల్లెవేశారన్నారు.. కుప్పం సభలో గంటపాటు సాగిన ఈ ప్రసంగంలో వందసార్లకు పైగా చంద్రబాబు పేరు తీసుకుని ఆయన్ని దూషించిన వైనం సిఎంం మానసిక వ్యాధితో బాధపడుతున్నారని సూచిస్తోందని అన్నారు.. వరుసగా 7 సార్లు భారీ మెజారిటీతో చంద్రబాబును గెలిపించిన కుప్పం ప్రజల్ని అవమానించే విధంగా జగన్ రెడ్డి మాట్లాడారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక అబద్ధాన్ని వందసార్లు చెప్పి ప్రజల్ని మభ్యపెట్టే మరో ప్రయత్నం జగన్‌రెడ్డి కుప్పంలో చేవారన్నారు. ఆయన ఎన్ని పన్నాగాలు వచ్చినా రానున్న ఎన్నికల్లో కుప్పం నుంచి చంద్రబాబు విజయాని అడ్డుకోలేరని కనకమేడల పేర్కొన్నారు.

# గుంటూరు ప్రభుత్వవైద్యశాల నాట్కోక్యాన్సర్ కేంద్రానికి 120పోస్టుల మంజూరు

**విజయవాడ(గన్నవరం), ఫిబ్రవరి 27, ప్రభాతవార్త :** గుంటూరులోని ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో గల నాట్కో క్యాన్సర్ కేంద్రానికి 120 పోస్టులు మంజూరు చేసినట్లు వైద్యఆరోగ్యశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి యం.టి.కృష్ణబాబు తెలిపారు. నాట్కో సెంటర్‌ను లెవల్-1 క్యాన్సర్ కేంద్రంగా ఇటీవల ప్రభుత్వం ప్రకటించింది. దీంతో క్యాన్సర్ సెంటర్‌లో ఇప్పుడున్న 100పడకలకు అదనంగా మరో 100 పడకలు ఏర్పాటు చేసేందుక నూతన భవన నిర్మాణం కోసం ఈకేంద్రాన్ని ఆనుకుని ఉన్న 1500 గజాల స్థలాన్ని నాట్కోట్రస్ట్‌కు కేటాయిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. దీనికి సంబంధించి మంగళగిరిలోని ఏపిఐఐసి టవర్స్‌లోని సిఎస్ చాంబర్‌లో మంగళవారం అవగాహనా ఒప్పంద పత్రాల్ని కృష్ణబాబు సమక్షంలో నాట్కోఫార్మా వ్యవస్థాపకులు, మేనేజింగ్ ట్రస్టీ వి.సి.నన్నపనేని, డిఎంఈ డాక్టర్ నరసింహులు మార్చుకున్నారు. ఈసందర్భంగా కృష్ణబాబు మాట్లాడుతూ ఈక్యాన్సర్ సెంటర్‌లో రేడియేషన్, మెడికల్, సర్జరీ విభాగాల్ని ఏర్పాటు చేయడం వల్ల క్యాన్సర్ రోగులకు సమగ్రచికిత్స అందుతుం దన్నారు. క్యాన్సర్ నిర్ధారణ కోసం అవసరమైన పెటిసిటీ యంత్రం కొనుగోలుకు టెండర్లు పిలిచినట్లు చెప్పారు. ఈసెంటర్‌లో శిక్షణ పొందిన నర్సులు మాత్రమే పనిచేసే విధంగా 30 ప్రత్యేక పోస్టుమంజూరు చేసినట్లు ఆయన వివరించారు.

# అనంతపురం టిడిపి ఎంపి అభ్యర్థిగా బి.కె.పార్థసారధి

## - పుట్టపర్తి టిడిపి అభ్యర్థిగా పల్లె సింధూర ? - టిడిపి ఐవిఆర్ఎల్ సర్వేతో చర్చ

**అనంతపురం, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త బ్యూరో** ఉమ్మడి అనంతపురం జిల్లాలో తాజాగా గత కొద్ది రోజులుగా జరుగుతున్న ఐవిఆర్ఎల్ సర్వే రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. టిడిపి అభ్యర్థుల ఎంపికలో భాగంగా వివిధ సర్వే నివేదికలతో పాటు తాజాగా ఐవిఆర్ఎల్ సర్వే తెలుగుదేశం అధిష్టాన వర్గం చేస్తుండడం చర్చనీయాంశంగా మారింది. అనంతపురం పార్లమెంట్ టిడిపి అభ్యర్థిగా బి.కె.పార్థసారధి పేరును, పుట్టపర్తి శాసన సభా నియోజకవర్గం టిడిపి టికెట్‌ను పల్లె సింధూర పేరుపై ఐవిఆర్ఎల్ సర్వేను తెలుగుదేశం నిర్వహిస్తోంది. ఐవిఆర్ఎల్ సర్వేలో భాగంగా వీరి పేర్లు చెప్పి వీరు అభ్యర్థిగా అయితే బాగుంటుందనుకుంటే ఒకటి నొక్కండి, వద్దనుకుంటే నోటా నొక్కండి అంటూ ఫోన్ కాల్స్ సామాన్య జనానికి ఐవిఆర్ఎల్ సర్వేలో భాగంగా ఫోన్లు వస్తుండడం చర్చనీయాంశంగా మారింది. పెనుకొండ స్థానం టికెట్ కోసం మాజీ ఎంఎల్ఏ బి.కె.పార్థసారధి తీవ్రంగా ప్రయత్నించినా ఫలితం దక్కలేదు. ఐవిఆర్ఎల్ సర్వేవల్ల బి.కె.పార్థసారధికి అనంతపురం సీటుఇచ్చే అవకాశం కనిపిస్తోందన్నారు.

# సోమిరెడ్డిపై హత్యాయత్నం వైఎస్సార్సీ అరాచకాలకు పరాకాష్ట

**నెల్లూరు ఫిబ్రవరి 27, ప్రభాతవార్త-వైద్యం** తెలుగుదేశం పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, మాజీమంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డిపై హత్యాయత్నం జరగడం వైసీపీ పార్టీ అరాచకాలక పరాకష్టని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నాడు. సర్వేపల్లిలో మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి నేతృత్వంలో గూండారాజ్యమేలుతోందన్నాడు. ఈ హత్యాయత్నానికి మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి బాధ్యత వహించాలన్నాడు. వైసీపీ మూకల ఆగడాలకు హద్దులేకుండా పోతోందని మండిపడ్డాడు. సామాన్య కార్యకర్త మొదలుకుని పొలిట్‌బ్యూరో స్థాయివరకు ఏ ఒక్కరిని వదలడం లేదన్నాడు. గడ్డపార, కర్రలతో సోమిరెడ్డిపై వైసీపీ నేత వెంకటయ్య, వైసీపీ మూకలు విరుచుకుపడిన తీరు రాష్ట్రంలో శాంతిభద్రతలు ఏస్థాయిలో ఉన్నాయో స్పష్టం చేస్తోందన్నాడు. రాష్ట్రంలో ప్రజాస్వామ్యం బ్రతికే ఉందా అనే సందేహం కలుగుతోందన్నాడు. రోజుకో దాడి జరుగుతున్నా పోలీసువ్యవస్థ చేవచచ్చి చేష్టలుడిగి చూస్తోందన్నాడు. జగన్‌మోహన్‌రెడ్డి ఉద్రేకంతో, రెచ్చగొట్టే వ్యాఖ్యలతో, స్థానిక నేతల ప్రోద్బలంతో వైసీపీ అల్లరి మూకలు రాష్ట్రనలుమూలలా పెట్రేగి పోతున్నారని ధ్వజమెత్తాడు.

# తెలుగుదేశంలో బుజ్జగింపుల పర్వం - నేతలతో చర్చిస్తున్న చంద్రబాబునాయుడు

## - అందరూ పార్టీ కోసం పని చేయాల్సిందేనని దిశా నిర్దేశం


**అనంతపురం, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త బ్యూరో** టిడిపి అధినేత చంద్రబాబునాయుడు పార్టీలో అసంతృప్తితో ఉన్న నేతలను విజయవాడకు పిలిపించుకుని వారితో చర్చ జరిపి పార్టీ అభ్యర్థుల విజయానికి పని చేసి తీరాల్సిందేనంటూ చెబుతున్నారు. టికెట్లు రాలేదని అసంతృప్తితో ఉండకుండా పార్టీ అభ్యర్థుల గెలుపుకోసం పని చేస్తే పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత తగిన గుర్తింపు ఇస్తామని నేతలకు చంద్రబాబు హితవు చెబుతున్నట్లు తెలిసింది. అనంతపురం జిల్లాకు సంబంధించి పలువురు టీడీపీ నేతలు విజయవాడలోని పార్టీ కార్యాలయానికి మంగళవారం పిలిపించుకుని సమాలోచనలు చేయడంతోపాటు పార్టీ అభ్యర్థుల గెలుపుకోసం పని చేయాలని, దిశ నిర్దేశం చేసినట్లు తెలియవచ్చింది. శ్రీ సత్యసాయి జిల్లా టిడిపి అధ్యక్షులు బికె, మాజీ ఎమ్మెల్యే బికె పార్థసారధి, పెనుకొండ టిడిపి టికెట్ ఆశించాడు. టిడిపి అధికారంలోకి వస్తే పెనుకొండ నుంచి ఎమ్మెల్యేగా గెలిచి ఒక్కసారి అయినా మంత్రి కావాలని ఆశించారు. అయితే పెనుకొండ టికెట్‌ను సవితమ్మకు మాజీ ఎమ్మెల్యే బికె.పార్థసారధి తీవ్ర నిరాశకు గురికాగా, ఆయన మద్దతు దారులు పెద్ద ఎత్తున నిరసన చేశారు. ఈ నేపథ్యంలో మాజీ ఎమ్మెల్యే బికె.పార్థసారధిని సోమవారం పార్టీ కార్యాలయానికి పిలిపించుకుని టిడిపి అధినేత చంద్రబాబు బుజ్జగించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో బుధవారం పెనుకొండ టిడిపి అభ్యర్థి సవితమ్మను విజయవాడకు రమ్మని టిడిపి కార్యాలయం నుంచి కబురు వచ్చిందని బికె మద్దతు దారులు చెబుతున్నారు. ఇదిలా ఉండగా మంగళవారం రోజు టిడిపి అధినేత చంద్రబాబునాయుడును ఉమ్మడి అనంతపురం జిల్లా నుంచి మడకశిర టిడిపి సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, అనంతపురం పార్లమెంట్ టిడిపి ఇన్‌చార్జ్ పవన్‌రెడ్డి, శింగనమల నియోజకవర్గ టిడిపి సమన్వయ కమిటీ సభ్యులు ఆలం నరసనాయుడు, ముంటిమడుగు కేశవరెడ్డిలు కలిసినట్లు జిల్లా కేంద్రానికి సమాచారం అందింది. అనంతపురం పార్లమెంట్ లేదా అనంతపురం అర్బన్ స్థానం నుంచి టిడిపి తరుపున పోటీ చేయాలని ఆశిస్తున్న జెసి పవన్‌రెడ్డి చంద్రబాబును కలియడంలో ఆంతర్యం ఏమిటని తెలియరావడం లేదు. పార్టీ అధినేత చంద్రబాబును జెసి పవన్‌రెడ్డి ఏం అడిగారు, ఏమి హామీ ఇచ్చారో తెలియాల్సి ఉంది. మడకశిర శాసనసభ స్థానంలో మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, మాజీ ఎమ్మెల్యే ఈరన్నల మధ్య వర్గ రాజకీయాలు చాలా కాలం నడుస్తూ వచ్చాయి. ఈ నేపథ్యంలో ఈరన్న కుమారుడు డాక్టర్ సునీల్‌కు తెలుగుదేశం టికెట్‌ను ఖరారు చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి మద్దతు దారులు తీవ్ర నిరశనగకు దిగిన నేపథ్యంలో మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామిని పార్టీ కార్యాలయానికి పిలిపించుకుని టిడిపి అధినతే బుజ్జగించి పార్టీ అభ్యర్థి గెలుపుకోసం పని చేయాలని సూచించినట్లు సమాచారం. పార్టీ అధికారంలోఏకి వచ్చిన తర్వాత తగిన గుర్తింపు ఇస్తానని తిప్పేస్వామికి చంద్రబాబు గట్టి హామీ ఇచ్చినట్లు తెలియవచ్చింది. ఇదే విధంగా శింగనమల టిడిపి టికెట్ బండారు శ్రావణిశ్రీకి పార్టీ అధిష్టానం ప్రకటించిన విషయం తెలిసిందే. గతంలో బండారు శ్రావణి వర్గం, టిడిపి ద్విసభ్య కమిటీ సభ్యులు ముంటిమడుగు కేశవరెడ్డి, నరసనాయుడు మధ్య గ్రూపు తగాదాలు ఉంటూ వచ్చాయి. ఈ నేపథ్యంలో బండారు శ్రావణి గెలుపుకోసం పని చేయాలని పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత మీకు ప్రత్యేక గుర్తింపు ఇస్తానని ఆలం నరసనాయుడు, ముంటిమడుగు కేశవరెడ్డిలకు టిడిపి అధినేత చంద్రబాబునాయుడు సూచించినట్లు తెలియవచ్చింది.

# జగ్గయ్యపేట నుండి విజయవాడకు వెళ్ళి రక్తదానం

**జగ్గయ్యపేట, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త :** మానవత్వాన్ని మేలుకొలుపుతూ ఆపదలోవున్న వారికి సకాలంలో రక్తదానంచేసి ప్రాణాలను కాపాడటంలో, యువతకు స్ఫూర్తిని అందించటంలో విశేష పరిశ్రమ చేస్తున్న జగ్గయ్యపేట బ్లడ్ డోనర్స్ సభ్యులకు అభినందనల వెల్లువెత్తుతున్నాయి.


ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట నుండి నలుగురు యువకులు విజయవాడ వెళ్ళి రక్తదానంచేసి పేషంట్లను ఆదుకున్నారు. జగ్గయ్యపేట పట్టణానికి చెందిన దంతవైద్య నిపుణులు బొజ్జా రాజేష్ 55వ సారి రక్తదానం చేశారు.

## ఏడు ప్రాంతాల్లో ఎన్టీఆర్ హెల్త్ క్లినిక్‌లు :నారా భువనేశ్వరి



**సాలూరు (పార్వతీపురం మన్యం జిల్లా) ఫిబ్రవరి 27 ప్రభాతవార్త** త్వరలో ఏపీలోని ఏడు ప్రాంతాల్లో ఎన్టీఆర్ హెల్త్ క్లినిక్‌లు ఏర్పాటు చేయనున్నామని నారా భువనేశ్వరి వెల్లడించారు. పాకాల, పాలకొండ, పోలవరం, కురుపాం, పాడేరు, రంపచోడవరం, అరకు ప్రాంతాల్లో త్వరలో ఎన్టీఆర్ సంజీవిని ఆరోగ్య కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని ఆమె పేర్కొన్నారు. పార్వతీపురం మన్యం జిల్లా సాలూరులో ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన హెల్త్ క్లినిక్‌ను ఆమె మంగళవారం లాంఛనంగా ప్రారంభించారు. క్లినిక్‌కి వచ్చే ప్రతీ ఒక్కరికీ మెరుగైన వైద్యం అందచేయాలని ఆమె క్లినిక్ సిబ్బందికి సూచించారు. అనంతరం ఆమె పాత్రికేయులతో మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతాల ప్రజలు నేటికీ మెరుగైన వైద్యం అందక ఇబ్బంది పడుతున్నారని, వీటిని నిత్యం చూస్తూనే ఉన్నామని అన్నారు.

## మేకప్ లేకుండా నాచురల్ ఫేస్‌తో..



హీరోయిన్లు నాచురల్ బ్యూటీతో కన్పించటం చాలా అరుదు.. మేకప్‌లో ఎంత అందంగా కన్పిస్తారో? మేకప్ లేకుండా అంతకు మంచి ఆశ్చర్యానికి గురిచేసేలా భామలు చాలా మంది ఉన్నారు.. సహజ అందంతో అలరించిన భామల్లో బాలీవుడ్ యంగ్ బ్యూటీ ఆలియాభట్ కూడ ఉంది. తాజాగా విడుదలైన ఆమె ఫొటోలో ఆలియాభట్ ఎలాంటి మేకప్ లేకుండా కన్పించింది.. నాచురల అందంతో ఆ ఫొటోని లీక్ చేసింది.. అందులో ఆలియా ఫేస్ అంతా రెడీష్‌గా కన్పించింది.. ముఖమంతా కందిపోయినట్టు ఫోకస్ అవుతోంది.. ఇది పూర్తిగా మేకప్‌లెస్ స్టిల్ కావటం విశేషం. విషయం ఏంటంలో ఆ పక్కనే మేకప్‌తో ఉన్న ఆమె ఫొటో ఉంది.. అందులో అలియా ఎంత అందంగా ఉందో కన్పిస్తోంది.. కాగా గతంలో ఆమె గర్భవతిగా ఉన్నపుడు ఆమె ఫొటోలు కొన్ని వైరల్ అయ్యాయి.. ఆమె ప్రసవం తర్వాత శరీరంలో , ముఖంలో ఒకింత మార్పులు వచ్చినట్టు తెలుస్తోంది.. తాజాగా ఈ ఫొటోలు వైరల్ అవ్వటంతో నెటిజన్లు రకరకాల ఆసక్తికరమైన కామెంట్లు చేస్తూ ఉన్నారు.



## కాబోయే భర్త ఎలా ఉండాలంటే..

స్టార్‌భామ రష్మిక మందన్న తాజాగా 'యానిమల్' బ్లాక్ బస్టర్ హిట్ తర్వాత మరిన్నిచిత్రాలు చేస్తూ బిజీగా ఉంది.. పుష్ప2 ది రూల్‌లో కూడ కన్పించనుంది.. సోషల్‌మీడియాలో ఒక అభిమాని చేసిన పోస్ట్‌కు ఈ భామ స్పందించింది.. రష్మిక మందన్నకు కాబోయే భర్త ఎలా ఉండాలి.. అంటూ అభిమానికి చెప్పింది.. తను నేషనల్ క్రష్ ఆఫ్ ఇండియా.. తనకు రాబోయే భర్త మరింత స్పెషల్‌గా ఉండాలి.. కాబోయే భర్త విడిలా ఉండాలి, డేరింగ్‌గా, తనను ప్రొటెక్ట్ చేసేలా అంటూ.. చెప్పుకొచ్చింది.. మేం తనను క్వీన్ అని పిలుస్తాం.. అపుడు అతను కింగ్ లాగా ఉండాలి అని అన్నారు.. ఈ పోస్ట్‌కి స్పందిస్తూ, అది కచ్చితంగా నిజం అంటూ చెప్పుకొచ్చిది రష్మిక... ఈ పోస్ట్ తెగ వైరల్ అవుతోంది.

## 96వ 'ఆస్కార్' వేడుక స్ట్రీమింగ్ వివరాలు

ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన సినిమా అవార్డుల వేడుక 'ఆస్కార్'.. 96వ ఈవెంట్‌కు కేవలం రెండు వారాల సమయం మాత్రమే ఉంది.. భారత కాలమానం ప్రకారం మార్చి 11న ప్రారంభం కానుంది... జిమ్మీ కిమ్మెల్ మరోసారి ఈ అవార్డుల వేడుకలను నిర్వహిస్తున్నారు. హాలీవుడ్‌లోని




ఓవేషన్‌లోని డాల్బీ థియేటర్‌లో అకాడమీ అవార్డుల ప్రదానం జరగనుంది.. ఎబిసి, యుఎస్‌ఏ లోని వినియోగదారుల కోసం ప్రత్యేక్ష ప్రసార ఈవెంట్‌ను ప్రసారం చేస్తుంది... భారతీయ ప్రేక్షకులు ప్రముఖ ఓటిటి ఫ్లాట్‌ఫామ్ డిస్నీ ప్లస్ హాట్ స్టార్ ద్వారా ఈ ఈవెంట్‌ను వీక్షించవచ్చు..భారతకాల మానం ప్రకారం మార్చి 11 ఉదయం 4.30 గంటలనుంచి లైవ్ స్ట్రీమింగ్ కోసం అందుబాటులో ఉంటుంది. 96వ ఆస్కార్‌కు సంబంధించిన తొలి సమర్పకుల జాబితాను అకాడమీ మంగళవారం ప్రకటించింది.. మహర్షలా అలీ, నికోలస్ కేజ్, జామీ లీ కర్టిస్, బ్రెండర్ ఫ్రేజర్, జెస్సీకా లాంగే, మాధ్యూ మెక్‌కోనామే, లుపిటా న్యోంగో, అల్ పాసినో, మిచెల్ ఫైఫర్, కె.హుయ్ క్వాన్, సామ్ రాక్‌వెల్, మిచెల్ యెహ్, జెండయా అదనపు సమర్పకుల జాబితాలో ఉన్నారు.

## 43వసంతాల వైవాహిక జీవితం


సీనియర్ స్టార్ హీరో సూపర్‌స్టార్ రజనీకాంత్ హీరోగా ఇపుడు పలుచిత్రాల్లో నటిస్తున్న సంగతి విదితమే.. రీసెంట్‌గా ఆయన గెస్ట్‌రోల్‌లో కన్పించిన చిత్రం లాల్ సలామ్.. విడుదలైంది కూడా. ఈచిత్రం తర్వాత మళ్లీ ఆయన 'వెట్టాయన్'తో బిజీగా మారారు.. కాగా మంగళవారం



ఆయనకు ఓ స్పెషల్ డే.. రజనీకాంత్ కూతురు ఐశ్వర్య రజనీకాంత్ తన తల్లిదండ్రుల పిక్‌ను షేర్చఏసి తన ఆనందాన్ని పంచుకుంది.. ' ఈరోజుతో తన అమ్మ నాన్న 43 వసంతాలు భార్యాభర్తలుగా పూర్తిచేసుకున్నారని, అలాగే ఆ 43 ఏళ్ల క్రితం ఇద్దరు మార్చుకున్న ఉంగరాలు గొలుసు మా అమ్మ ఇప్పటికీ పదిలంగా దాచింది అని.. గొలుసు మెడలో వేసుకున్న రజనీ , అలాగే తన ఉంగరాన్ని చూపిస్తున్న లతా రజనీకాంత్‌లు ఫోజు ఇచ్చారు. దీంతో ఈ స్పెషల్ పిక్ అభిమానుల్లో బెస్ట్ మూమెంట్స్‌లో ఒకటిగా నిలిచింది.. ఐశ్వర్య పోస్టు, పిక్ ఇపుడు సోషల్‌మీడియాలో వైరల్‌గా మారాయి.

## తండేల్ ...ఓవర్సీస్ రైట్స్

అక్కినేని నాగచైతన్య ప్రస్తుతం తండేల్ మూవీ చేస్తున్నారు. ఈసినిమాపైనే ఆయన ఎక్కువ ఫోకస్ పెడుతున్నారు. గీతా ఆర్ట్స్2 బ్యానర్‌లో బన్నీవాసు ఈ సినిమాను భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు.. శ్రీకాకుళం బ్యాక్‌డ్రాప్లఓ తెరెకెక్కుతున్న ఈసినిమాలో నాగచైతన్య సరసన సాయిపల్లవి హీరోయిన్‌గా నటిస్తోంది.. తండేల్ సినిమా నుంచి రీసెంట్‌గా వచ్చిన టీజర్ సినిమాపై భారీ అంచనాలను పెంచేసింది.. అందుకు తగ్గట్టుగానే బిజినెస్ కూడా చేస్తోంది.. తండేల్ సినిమా ఓవర్సీస్ రైట్స్ డీల్ క్లోజ్ అయి నట్టు తెలిసింది.. ఈచిత్రం తెలుగులోనే కాకుండా కన్నడ,



మలయాళ భాషలతోపాటు హిందీలో కూడా రిలీజ్ ప్లాన్ చేస్తున్నారు. నాగచైతన్య కెరీర్‌లో చేస్తున్న మొదటి పాన్‌ఇండియా సినిమాగా తండేల్ సూపర్ క్రేజ్ సొంతం చేసుకుంది... ఈసినిమా విషయంలో మేకర్స్ ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా తెరకెక్కిస్తున్నారు. కథ డిమాండ మేరకు సినిమాలో కొన్ని సర్‌ప్రైజింగ్ ఎలిమెంట్స్ ఆడియెన్స్‌కు విజువల్ ఫీస్ట్ అందిస్తాయని అంటున్నారు. నాగచైతన్య కెరీర్‌లోనే అత్యంత హయ్యస్ట్ బడ్జెట్‌తో వస్తున్న తండేల్ ప్రిరిలీజ్ బజ్‌తోనే సినిమాపై ఒక మంచి పాజిటివ్ వైబ్ ఏర్పడుతోంది.. ఈసినిమాలో నాగచైతన్య ఫిషర్‌మెన్‌గా కన్పిస్తారని తెలుస్తోంది.

**మెగా ప్రిన్స్ వరుణ్‌తేజ్ ఎయిర్‌ఫోర్స్ యాక్షనర్ ఆపరేషన్ వాలెంటైన్.. శక్తిప్రతాప్ సింగ్ హడా దర్శకత్వం వహించారు.. ఈచిత్రాన్ని సోనీ పిక్చర్స్ ఇంటర్నేషనల్ ప్రొడక్షన్స్, సందీప్ ముద్దా రినైసన్స్ పిక్చర్స్ నిర్మించాయి.. ఈచిత్రం మార్చి 1న విడుదల కానుంది.. ఈనేపథ్యంలో హీరో వరుణ్‌తేజ్‌తో ఇంటర్వ్యూ విశేషాలు మీకోసం..**

## బాబాయ్ మాటలకు ఆనందం కళ్గింది



**ఈ ప్రాజెక్టు ఎలా మొదలైంది?**

దర్శకుడు శక్తి ప్రతాప్‌సింగ్ 2020లో ఈ కథతో సంప్రదించారు.. నాకు కథ చాలా నచ్చింది.. నేను సోనీ పిక్చర్స్‌లో అంతకు ముందు ఓ సినిమా చేయాలి, కానీ కుదర లేదు.. ఈ కథను వారికి పంపినపుడు వారికి నచ్చింది.. నేషనల్ అప్పీల్ ఉన్న కంటెంట్ ఇది.. గ్రాండ్ బడ్జెట్‌తో పక్కాగా ప్లాన్‌చేసిన సినిమా ఇది. ప్రతి సీన్ తెలుగు, హిందీ రెండుభాషల్లో చేశాం..

**కొత్త దర్శకులతో పనిచేయటం ఎలా అన్పించింది?**

దర్శకుడిలో చాలా పాషన్ ఉంది.. ఏదో ఒక సినిమా చేయాలనే ఆలోచన తనలో లేదు.. ప్రత్యేకంగా ఈ కథనే నా ద్వారా చెప్పాలని అనుకున్నారు.. ఈ పాషన్, నమ్మకం తనలో కన్పించాయి.. ఈ సినిమా కోసం చాలా రీసెర్చ్‌చేశారు. అంతకు ముందు తను చేసిన షార్ట్‌ఫిల్మ్ చాలా వైరల్ అయ్యింది. ఎయిర్‌ఫోర్స్ అధికారులు కూడా అది చూసి ఆశ్చర్యపోయారు. దీనిపై సినిమా చేయాలనుకున్నపుడు ఇంకా కావాల్సిన సమాచారం ఇస్తామని వారు చెప్పారు.. ఈ కథను చాలా పాషన్‌తో చేశారు. తనకి విఎఫ్‌ఎక్స్‌పై కూడా మంచి పట్టు ఉంది.

**'ఆపరేషన్ వాలెంటైన్' అనే పెట్టటానికి కారణం ఏంటి?**

2019 ఫిబ్రవరి 14న పుల్వామాలో జరిగిన ఉగ్రదాడిలో 40 మంది సిఆర్‌పిఎఫ్ జవాన్లు వీరమరణం పొందారు.. దానికి కారణమైన శత్రువులపై ప్రతీకారం తీర్చుకునేందుకు భారత వైమానిక దళం ఆపరేషన్ నిర్వహించింది.. ఫిబ్రవరి 14న ఈ సర్జికల్ స్ట్రయిక్స్ చోటుచేసుకుంది.. వాలెంటైన్ డే రోజున జరిగింది కాబట్టి, ఈసినిమాలో వాలెంటైన్ అంటే ప్రతి ఒక్కరికీ దేశం మీద ప్రేమ , ఎయిర్‌ఫోర్స్ అధికారులకు ఈసినిమా చూపించాం. ది బెస్ట్ అని వారు ప్రశంసించారు. ప్రతి భారతీయుడు ఎమోషనల్‌గా కనెక్ట్ అయ్యే సినిమా ఇది.

**ఒక నటుడిగా ఇది మీకు సవాల్ అన్పించలేదా?**

అంతరిక్షం సినిమా సమయంలో తొలిసారి విఎఫ్‌ఎక్స్ ఎక్స్‌పీరియన్స్ చేశా. ఈ సినిమా విషయానికొస్తే అసలు ఫైటర్ ఫైప్లైట్ ఎలా పనిచేస్తుంది? ఎంత స్పీడ్‌లో వెళుతుంది.. ఎలా మలుపులు తిరుగుతుంది.ఇవన్నీ ముందే ఒక పైలెట్నుఉ అడిగి తెలుసుకున్నా., ఆయన చాలా ప్రోత్సహించారు.. ఫ్లైట్ సిమ్యులేటర్‌పై కూర్చొబెట్టి రియల్ లైఫ్ ప్రాజెక్షన్ అనుభూతిని ఇచ్చేలా చేశారు.. అందులో కూర్చుంటే రియల్‌గా ఫ్లైట్ నడిపినట్టుగా ఉంటుంది.. ఆ అనుభవం చాలా ఉపయోగపడింది.. ఇలాంటి పాత్రలు చేయటం ఒక ఛాలెంజ్. ముఖం మొత్తం ఆక్సిజన్ మాస్క్‌తో కప్పబడి ఉంటుంది.. ఎమోషన్‌ను కళ్లతోనే పలికించాలి.. ఇందులో రుద్ర పాత్రలో కన్పిస్తాను.. నా పాత్రను దర్శకుడు అద్భుతంగా డిజైన్ చేశారు.

**హీరోయిన్ మానుషి చిల్లర్ గురించి చెప్పండి?**

మానుషి చిల్లర్ మిస్‌వరల్డ్ విన్నర్‌గా దేశానికి మంచి పేరు తీసుకొచ్చారు.. ఈ సినిమా కోసం చాలా హార్డ్‌వర్క్ చేశారామె. తన పాత్రపై చాలా ఫోకస్‌గా ఉంటుంది.. రాడర్ ఆఫీసర్గఆ కన్పించటానికి చాలా హోంవర్క్‌చేశారు.

**ఈచిత్రం మీరు చేయటంపై పవన్‌కల్యాణ్ ఎలా స్పందించారు?**

టీజర్ రిలీజ్ అయిన తర్వాత బాబాయ్‌ను కలవటం జరిగింది. ఆయన సినిమా గురించి పెద్దగా మాట్లాడరు.. బావుంది, గుడ్, అంతవరకే ఉంటుంది... ఆయన రియాక్షన్. అలాంటి ఆయన ఆపరేషన్ వాలెంటైన్ టీజర్‌ను ఐదారుసార్లు చూశారు. చాలా బాగుంది.. ఎయిర్‌ఫోర్స్ ఆఫీసర్‌గా చాలా బాగా కన్పిస్తున్నావ్.. సినిమా చూడాలని ఎదురుచూస్తున్నాను అని అన్నారు. ఆయన అలా చెప్పటం చాలా ఆనందాన్ని ఇచ్చింది.. ఆయన అలా చెప్పటం చాలా అరుదు.. ఇలాంటి సినిమాలు బాబాయ్‌కి చాలా ఇష్టం.

**'మట్కా' మూవీ ఎలా ఉండబోతోంది?**

మట్కాలో ఎక్కువ పెర్ఫామెన్స్‌కి స్కోప్ ఉన్న క్యారెక్టర్ చేస్తున్నాను. ఇది మంచి కమర్షియల్ రివెంజ్ డ్రామా.



లేటెస్ట్ ఫొటో షూట్
రాయ్ లక్ష్మి

## 'భవానీ వార్డు' అందరికీ నచ్చేలా ఉంటుంది:

గాయత్రీ గుప్తా, గణేష్‌రెడ్డి, పూజా కింద్రే, సాయిసతీష్, జబర్దస్త్ అప్పారావు తదితరులు నటించిన హారర్ , థ్రిల్లర్ మూవీ భవానీ వార్డు.. అవి క్రియేషన్స్, విభు ప్రొడక్షన్స్ సంయుక్తంగా తెరకెక్కిస్తున్న ఈ మూవీని కల్యాణ్‌చక్రవర్తి , చంద్రకాంత్ సోలంకి నిర్మిస్తున్నారు.. ఈమూవీకి జీడీ నరసింహ దర్శకత్వం వహించారు.. ఈమూవీకి సంబందించిన ఫస్ట్‌లుక్ లాంచ్ ఈవెంట్‌ను ఘనంగా నిర్వహించారు. దర్శకుడు మాట్లాడుతూ, కథను ఒప్పుకుని నటించిన



గాయత్రిగుప్తా గారికి థాంక్స్ అన్నారు. ఆమె ఎంతగానో సహకరించారని అన్నారు. హీరోగా అద్భుతంగా చేశా రన్నారు. అందరి సహకారంతో సినిమాను బాగా తీశామని తెలిపారు.. హారర్ సినిమాలను ఇష్ట పడేవారికి ఎక్కువగా నచ్చుతుందని అన్నారు. కార్యక్రమంలో నిర్మాణ కళ్యాణ్ చక్రవర్తి మాట్లాడుతూ, చిన్న చిత్రాలకు సపోర్ట్‌చేయాలనే ఉద్దేశ్యంతోనే నేను ఈచిత్రాన్ని నిర్మించటం జరిగిందని తెలిపారు.. మా సినిమాను ఆదిరించాలని కోరుకుంటున్నానని అన్నారు. గాయ త్రీ గుప్తా, హీరో గణేష్‌రెడ్డి, పూజా కేంద్రే, సాయి సతీష్ తదితరులు మాట్లాడారు.

## 'చారి 111' మంచి ఫన్ ఫిల్మ్


వెన్నెల కిశోర్ హీరోగా నటించిన సినిమా చారి 111. టీజీ కీర్తికుమార్ దర్శకత్వం వహించారు. బర్కత్ స్టూడియోస్ పతాకంపై అదితి సోనీ నిర్మించారు.. సంయుక్తా విశ్వనాథన్ హీరోయిన్. మురళీశర్మ ప్రధాన పాత్రలో నటించారు. మార్చి1న థియేటర్లలో ఈసినిమా రిలీజ్ కానుంది.. ఈసందర్భంగా మంగళవారం ప్రసాద్ ల్యాబ్స్‌లో యూనిట్ మీడియాతో మాట్లాడింది. రామజోగయ్యశాస్త్రి,



దర్శకుడు టీజీ కీర్తికుమార్ ప్రసంగించార. నిర్మాత ఆదితిసోనీ మాట్లాడుతూ, నిర్మాతగా నాకు తొలి చిత్రమన్నారు. కొత్తగా ట్రై చేశామన్నారు. మంచి టీం కుదిరింది అని అన్నారు. వెన్నెల కిశోర్‌తో సినిమా చేయటం చాలా సంతోషంగా ఉందన్నారు. మార్చి 1న విడుదల కానుందని అన్నారు. సంయుక్తా విశ్వనాధన్, సంగీత దర్శకుడు సైమన్ కొకింగ్ మాట్లాడారు.

## 'లవ్ మీ' టైటిల్ లాంచ్ ఈవెంట్

యంగ్ హీరో ఆశిష్, వైష్ణవి చైతనయ నటించిన చిత్రాన్ని శిరీష్ సమర్పణలో దిల్‌రాజు ప్రొడక్షన్స్ బ్యానర్‌పై హర్షిత్‌రెడ్డి, హన్షిత, నాగ మల్లిడి నిర్మించారు.. ఈచిత్రానికి అరుణ్ భీమవరపు దర్శకత్వం వహించారు. ఈచిత్రానికి లవ్‌మీ అనే టైటిల్ పెట్టారు.. అనంతరం యూనిట్ మీడియాతో మాట్లాడింది.. హిట్ చిత్రాల నిర్మాత దిల్‌రాజు మాట్లాడుతూ, ఆశిష్ ప్రస్తుతం




తిరుమలలో ఉన్నారన్నారు..ఈ సినిమా స్క్రిప్టు బాగా నచ్చిందని తెలిపారు.. ఇదొక న్యూఏజ్ ఫిల్మ్ అని అన్నారు. కొత్తవాళ్లను ఎంకరేజ్ చేయాలనే ఈ బ్యానర్‌ను స్థాపించినట్టు తెలిపారు. ఈసినిమాకు ప్రేక్షకుల నుంచి మంచి స్పందన వస్తుందనే నమ్మకంతోఉన్నామన్నారు.. ఏప్రిల్ 27న సినిమాను రిలీజ్ చేయబోతున్నామని తెలిపారు.. టీంకు ఆల్‌దిబెస్ట్ అని అన్నారు. కార్యక్రమంలో వైష్ణవి చైతన్య తదితరులు మాట్లాడారు.


## ఇంతవరకూ ఎక్కడాచూడని సినిమా

'ఓంభీమ్ బుష్' లాంటి సినిమాను ఇంతవరకు ఎవ్వరూ తీయలేదని రెండు గంటలపాటు పొట్టచెక్కలయ్యేలా నవ్వుపుట్టిస్తుందని టీజర్ లాంచ్‌లో హీరో శ్రీవిష్ణు అన్నారు. శ్రీ విష్ణు, ప్రియదర్శి, రాహుల్ రామకృష్ణ, శ్రీ హర్ష కొనగంటి, యువి క్రియేషన్స్, విసెల్యూలాయిడ్ ఓంభీమ్ బుష్ టీజర్ లాంచ్‌ను గ్రాండ్‌గా నిర్వహించారు.. శ్రీవిష్ణు మాట్లాడుతూ, ఈసినిమాను పూర్తిగా



ఇంగ్లీషు తీసి హాలీవుడ్‌లో విడుదల చేయాలని అనుకున్నామని, ఇలాంటి పాయింట్ ఇప్పటివరకు ఎ క్కడా రాలేదన్నారు.. మా ముగ్గురు పాత్రలకు ప్రేక్షకులు విపరీతంగా కనెక్ట్ అవుతారని అన్నారు. గుప్త నిధుల కోసం దాని కోసం ముగ్గురు శాస్త్రవేత్తలు ఏం చేశారనేది చాలా ఆసక్తిగా ఉంటుందన్నారు. ఈసినిమా చేయటం చాలా ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో ప్రియదర్శి మాట్లాడుతూ, ట్రైలర్, సినిమా ఇంకా బాగుంటాయన్నారు. మార్చి 22న సినిమా వస్తుందని తెలిపారు.. కార్యక్రమంలో రాహుల్ రామకృష్ణ, దర్శకుడు శ్రీహర్ష కొనగంటి మాట్లాడారు.

## ఆఫర్ల జోరు!



తెలుగు సినిమా విశ్వవ్యాప్త స్థాయికి చేరుకోవటంతో ఇతర భాషల నటీనటులు తెలుగు సినిమాల్లో నటించేందుకు ఆసక్తిచూపుతున్న సంగతి విదితమే.. ఇప్పటికే పలువురు బాలీవుడ్ స్టార్‌భామలు తెలుగులో ఎంట్రీ ఇచ్చారు.. ఇపుడు మరికొందరు తెలుగు సినిమాల్లో స్పెషల్‌సాంగ్స్‌లో మెరుస్తున్నారు.. ఈ జాబితాలో మరో బాలీవుడ్ భామ చేరింది.. ఈ బాలీవుడ్ ముద్దుగుమ్మ అయేషా కాన్ తెలుగులో వరుస ఆఫర్స్‌ను అందిపుచ్చుకుంటోంది.. హిందీ బిగ్‌బాస్ సీజన్ 17 ద్వారా బాగా పాపులర్ అయ్యింది. అంతకు ముందు పలు హిందీ సీరియల్స్‌లో నటించింది కూడా.. ఇపుడు టాలీవుడ్‌లో మంచి క్రేజ్ అందుకునే దిశగా అడుగులు వేస్తోంది.. అమ్మడు ముఖచిత్రం అనే సినిమా ద్వారా తెలుగువారికి పరిచయం అయ్యింది విశ్వక్ సేన్ నటించిన గ్యాంగ్స్ ఆఫ్ గోదావరిలో స్పెషల్ సాంగ్‌లో నటించింది.. తాజాగా యూవీ క్రియేషన్స్ నిర్మాణంలో శ్రీ విష్ణు హీరోగా నటిస్తున్న ఓం భీమ్ బుష్ లో హీరోయిన్‌గా నటిస్తోంది.. తాజాగా వెంకీ అట్లూరి దర్శకత్వంలో దుల్కర్ సల్మార్ నటిస్తున్న లక్కీ భాస్కర్ మూవీలో సెకండ్ హీరోయిన్ ఆఫర్ దక్కించు కుంది.. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌లో మరో సినిమా ఆఫర్ అందుకున్నట్టు తెలిసింది.. అన్నట్టు ఆమె చేస్తున్న ఈ ప్రాజెక్టులన్నీ ఈ ఏడాదిలో విడుదల కానుండటం విశేషం.

## ముంబై బ్యూటీ పెళ్లి ఫొటోలు వైరల్



క్యూట్‌లుక్స్ భామ, ముంబై బ్యూటీ అక్ష పార్థసాని.. రామ్ సరసన కందిరీగ బ్లాక్‌బస్టర్‌లో నటించి మెప్పించిన సంగతి తెలిసిందే.. అంతేకాదు రైడ్, బెంగాల్‌టైగర్ , డిక్టేటర్ వంటి చిత్రాల్లో నటించింది.. 2008లోనే 'యువత' అనే మూవీతో టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చింది.. అంతేకాదు కొన్ని వెబ్‌సిరీస్‌ల్లో నటించింది.. అయితే ఖాట్మండూ కనెక్షన్ వెబ్‌సిరీస్‌తో మంచి పాపులర్ అయ్యింది.. తన అభిమానులకు ఈ భామ శుభవార్త చెప్పింది... ప్రముఖ సినిమాటో గ్రాఫర్ కౌశల్‌ను ప్రేమించి పెళ్లిచేసుకున్నారు.. అందుకు సంబంధించిన ఫొటోలు ఇపుడు అంతర్జాలంలో వైరల్‌గా మారాయి.. ఇటీవల నిశ్చితార్థం జరిగినప్పటి ఫొటోలు కూడ ఇంటర్నెట్‌లో కన్పించాయి.. అయితే పెళ్లి తర్వాత వెబ్‌సిరీస్‌లు, సినిమాల్లో నటించే ఆలోచన ఉన్నట్టు ఈముద్దుగుమ్మ చెప్పుకొచ్చింది.. కాగా కౌశల్‌షా సినిమాటో గ్రాఫర్‌గా ముంబై డైరీస్, బాడీస్ ఆఫ్ డిజైర్ , బటర్ ఫ్లైస్‌తోపాటు పలు చిత్రాలకు సినిమాటో గ్రాఫర్‌గా పనిచేశారు..

# ఒత్తిడితో అందానికి ముప్పేనట!



దీర్ఘకాలిక ఒత్తిడి, ఆందోళనలు మన అందంపై రెండు రకాలుగా ప్రతికూల ప్రభావం చూపుతాయంటూన్నరు సౌందర్య నిపుణులు. మొదటిది.. టెన్షన్ పడినప్పుడు మన శరీరంలో హార్మోన్ల అసమతుల్యత ఏర్పడుతుంది. తద్వారాజరిగే శారీరక మార్పుల వల్ల చర్మంపై ప్రతికూల ప్రభావం పడుతుంది. ఇక రెండోది.. ఒత్తిడికి గురైనప్పుడు ఏది పడితే అదితినడం వల్ల జీవనశైలిలో సైతం మారునపలొస్తాయి. ఇదీ ఒక రకంగా సౌందర్యంపై ప్రభావం చూపుతుంది. అయితే మీరు ఒత్తిడి, ఆందోళనలకు గురైనప్పుడు మీ ముఖ సౌందర్యం విషయంలో ఈ మార్పులు గమనించచ్చంటున్నారు నిపుణులు.

**ఎలాంటి సమస్యలొస్తాయంటే....**

❖ ఒత్తిడి, ఆందోళనలకు గురైనప్పుడు శరీరంలో ఎక్కువ మొత్తంలో కార్టిసాల్ (ఒత్తిడి హార్మోన్) విడుదాలవుతుంది. ఇది చర్మంపై ఉండే నూనె గ్రంథుల్ని (సెబేషియస్ గ్రంథులు) ప్రేరేపించి ఎక్కువ మొత్తంలో నూనెలు విడుదలయ్యేలా చేస్తుంది. తద్వారాచర్మ గ్రంథులు మూసుకుపోయి మొటిమలొస్తాయి.

❖. సాధారణంగా వయసు పైబడే కొద్దీ కళ్ల కింద వాపు (ఐ బ్యాగ్స్), కనురెప్పలు ఉబ్బడం. వంటి సమస్యలొస్తాయి. అయితే ఒత్తిడి వల్ల నిద్ర లేకపోవడం కూడా ఈ సమస్యను తెచ్చి పెడుతుందని ఓ అధ్యయనంలో తేలింది. అంతేకాదు. చర్మం స్థితి స్థాపకలను కోలోనపవడం, పిగెనమంటేషన్, చిన్న వయసులోనే వృద్ధాప్య ఛాయలు దరిచేరడం..ఇలా ఒత్తిడి అందంపైపలు రకాలుగా ప్రతికూల ప్రభావం చూపుతుందట!

❖. చర్మం కింద ఉండే ప్రొటీన్, లిపిడ్స్ చర్మ కణాలు తేమగా ఉండడంలో సహకరిస్తాయి. అయితే ఒత్తిడి కారణంగా వాటి పనీతీరు దెబ్బ తింటుంది. ఫలితంగా చర్మం పొడిబారిపోవడం, దురద రావడం వంటి సమస్యలొస్తాయి.

❖. ఒత్తిడి, ఆందోళనలు పరోక్షంగా మన రోగనిరోధక శక్తి పైనా ప్రతికూల ప్రభావం చూపుతాయి. తద్వారా పొట్ట, చర్మంలో ఉండే బ్యాక్టీరియా సమతుల్యత దెబ్బతింటుంది. దీన్నే డిస్‌బయోసిస్ అంటారు. ఫలితంగా చర్మంపై దద్దుర్లు రావడం, ఎరుపెక్కడం.. వంటి సమస్యలొస్తాయి. ఇదిలాగే కొనసాగితే సొరియాసిస్ వంటి తీవ్ర చర్మ వ్యాధులకు కూడా దారితీసే ప్రమాదముందట!

❖. మానసిక సమస్యలు ఎంత ఎక్కువైతే జుట్టు అంతగా నెరిసిపోతుందని చెబుతోంది తాజా అధ్యయనం. జుట్టుకు సహజసిద్ధమైన నలుపు రంగును అందించే మెలనోసైట్ ఒత్తిడి కారణంగా క్రమంగా కనుమరుగవుతాయట! తద్వారా కొత్తగా పుట్టుకొచ్చే కణాలకు మెలనిన్ అందక జుట్టు నెరిసిపోవడం ప్రారంభమవుతుంది. అంతేకాదు. దీర్ఘకాలిక మాసిక సమస్యలు జుట్టు పెరుగుదల ఆగిపోయేలా చేసి.. అది పూర్తిగా నిర్జీవమైపోయేలా చేస్తాయట.

**ఒత్తిడిని చిత్తు చేయాలంటే.. !**

❖ ఒత్తిడి కారణంగా సౌందర్యంపై ఇంతలా ప్రభావం పడుతుంది కాబట్టే ఇలాంటి మానసిక సమస్యలకు సాధ్యమైనంత దూరంగా ఉండాలంటున్నారు నిపుణులు. ఈ క్రమంలో కొన్ని చిన్న చిన్న చిట్కాల్ని పాటించాల్సి ఉంటుంది.

❖. బిజీగా ఉంటే పని ఒత్తిడి, ఖాళీగా ఉంటే ఏవేవో ఆలోచనలతో మనసంతా అయోమయంగా ఉంటుంది. ఇలాంటప్పుడు మీకు ఏ పనైతే ఇష్టంగా చేయాలనిపిస్తుందో ఆ పనిలో బిజీగా మారిపోమంటున్నారు నిపుణులు. తద్వారా మనసుకు ప్రశాంతంగా ఉండడంతో పాటు ఏదో తెలియని సంతృప్తి మన మనసులో నిండిపోతుంది.

❖ మనం రోజూ తీసుకునే ఆహారం ద్వారా కూడా ఒత్తిడినిఅదుపు చేసుకోవచ్చని చెబుతున్నారు నిపుణులు. ఈ క్రమంలో డార్క్, చాక్లెట్, గుడ్లు, ఒమేగా-3 ఫ్యాటీ



ఆమ్లాలు ఎక్కువగా ఉండే చేపలు, చామొమైల్‌టీ.. వంటివి చక్కగా పనిచేస్తాయట! వీటిలో ఉండే పోషకాలు, యాంటీ ఆక్సిడెంట్లే అందుకు ప్రధాన కారణమంటున్నారు నిపుణులు.

❖ ఒత్తిడిని కలుగజేసే కార్టిసాల్ హార్మోన్ స్థాయుల్ని అదుపులో ఉంచడంలో వ్యాయామం, యోగా, ధ్యానం.. వంటివి చక్కగా దోహదం చేస్తాయంటున్నారు నిపుణులు. అందుకే రోజూ ఉదయం లేదా సాయంత్రం ఓ అరగంట పాటు మీకు నిచ్చన వ్యాయామాలు చేసేనత ఒత్తిడికి దూరంఆ ఉండచ్చంటున్నారు.

❖ ఒత్తిడిగా అనిపించినప్పుడు కుటుంబ సభ్యులు, ఫ్రెండ్స్ మీ మనసుకు నిచ్చిన వారితో కాసేపు సమయం గడిపి చూడండి. మంచి ఉపశమనం లభిస్తుంది.

ఒకవేళ ఈ చిట్కాలన్నీ పాటించినా ఒత్తిడి, ఆందోళనల నుంచి బయటపడట్లేదనిపిస్తే మాత్రం వెంటనే మానసిక నిపుణుల్ని సంప్రదించడం ఉత్తమం.తద్వారా మొదట్లోనే సమస్య నుంచి బయటపడచ్చు. తద్వారా ఇతర మానసిక, శారతరక సమస్యల్లోకి కూరుకుపోకుండా జాగ్రత్తపడచ్చు. ❐

# ఆన్‌లైన్ మోసాల్ని అరికడుతోంది!



నచ్చిన ఐటమ్ బుక్ చేసేస్తుంటాం.. ఓ లాటరీ తగిలిందంటే ఎందుకు, ఏంటి, ఎలా అన్న కనీస ఆలోచన లేకుండా సంబంధిత లింక్‌పై క్లిక్ చేస్తుంటాం. ఎక్కడికైనా యూపిఐ ఉందిగా అని ధీమాగా వెళ్తుంటాం. రీఫండ్ చెల్లింపులంటే అజాగ్రత్తగా సంబంధిత వెబ్‌సైట్లో వ్యక్తిగత వివరాల్ని రిజిస్టర్ చేసే వారూ లేకపోలేదు. అయితే ఇక్కడ ఊరికే అంతంత డిస్కౌంట్లు ఎందుకొస్తాయి? కష్టపడకుండా కోట్ల కొద్దీ డబ్బొచ్చే లాటరీలు ఎందుకు తగులుతాయి? అన్ని ఆలోచన చేసే వారు చాలా తక్కువ మందే! ఈ ఏమరపాటే ఆన్‌లైన్ మోసాలకు కారణమవుతుందంటున్నారు ప్రత్యూష వేమూరి. ఒకానొక సమయంలో ఈ తరహా అనుభవాన్ని ఎదుర్కొన్న ఆమె. తనలా మరెవరూ వీటి బారిన పడకూడదన్న ముఖ్యోద్దేశంతో ఓ యాప్‌ను అభివృద్ధి చేశారు. కృత్రిమ మేధ ఆధారిత ఈ యాప్‌తో ప్రస్తుతం సైబర్ నేరాలకు అడ్డుకట్ట వేస్తోన్న ప్రత్యూష ఇటీవలే ప్రముఖ బిజినెస్ రియాల్టీ షో షార్క్ టాంక్ ఇండియాలో రూ.50 లక్షల పెట్టుబడి అందుకున్నారు. ఈ క్రమంలో ఈ టెకీస్టార్టప్ జర్నీ ఎక్కడ, ఎలా మొదలైందో తెలుసుకుందాం. శాన్‌ఫ్రాన్సిస్కో బే ఏరియాలో స్థిరపడ్డ ప్రత్యూష. క్యాలిఫోర్నియా యూనివర్సిటీలో 'ప్రొడక్ట్ మేనేజ్‌మెంట్‌లో ఉన్నత విద్యనభ్యసించింది. చదువు పూర్తయ్యాక ప్రముఖ ఎమ్మెన్సీ సంస్థల సైబర్ సెక్యూరిటీ-ఆన్‌లైన్ మోసాల నివారణ.. విభాగాల్లో కొన్నేళ్ల పాటు పనిచేసింది.

**ఉయ్యాల రాకపోయే సరికి..**

అయితే దీపావళి పండగ సందర్భంగా ఓసారి ఇండియాకు తిరిగొచ్చింది ప్రత్యూష. ఈ నరకమంలోనే పండగ ఆఫర్లలో భాగంగా.. ఆన్‌లైన్‌లో ఓ ఉయ్యాల బుక్ చేసింది. అందుకు రూ.5,000 కూడా చెల్లించింది. డెలివరీ చేసే గడువు దాటినా ఉయ్యాల ఇంటికి రాలేదు. ఆర్డర్ గురించి ఫోన్ చేసినా అటువైపు నుంచి స్పందన లేదు. అప్పుడర్థమైందామెకు. ఇదో రకం ఆన్‌లైన్ మోసమని! ఇలాంటి మోసాలు భారత్‌లో ఏటేటా పెరిగిపోతున్నట్లు ఓ చిన్న పాటి అధ్యయనం ద్వారా తెలుసుకుంది. 2019-20 ఆర్థిక సంవత్సరంలో సైబర్ నేరాల ద్వారా 12 నెలల్లోనే దేశం రూ.1.24 ట్రిలియన్ల నష్టపోయినట్లు ఓ సర్వేలో వెల్లడైంది. 2021-22లో సుమారు 84 వేల సైబర్ కేసులు నమోదు కాగా.. 2022-23లో వీటి సంఖ్య 95వేలకు పెరిగనట్లు ఆర్థిక శాఖ తెలిపింది. వీటిలో 55 శాతం యూపిఐ చెల్లింపుల ద్వారానే జరుగుతున్నట్లు తెలుసుకొని నిర్ఘాంతపోయా. నిజానికి ఈ తరహా యాడ్స్ వినియోగదారుల్లో ఆసక్తి రేకెత్తిస్తుంటాయి. ముందూ వెనక ఆలోచించకుండా వాటిపై క్లిక్ చేసి.. మన వ్యక్తిగత సమాచారమిచ్చామంటే ఇక అంతే సంగతులు! కాబట్టి ఇలా జరగకుండా.. అసలు మన విషయంలో ఏం జరుగుతుందన్నది ఆలోచించగలిగితే ఇలాంటి ఎన్నో మోసాలకు అడ్డుకట్ట వేయచ్చు. అంటోన్న ప్రత్యూష వినియోగదారుల్లో ఈ ఆలోచనను రేకెత్తించడానికే 2023 ఓ సైబర్ సెక్యూరిటీ సంస్థను నెలకొల్పింది.

**యాప్ ఎలా పనిచేస్తుందంటే..**

దీన్నే కొన్నాళ్లకు 'రాపటోర్ ఎక్స్ హ' గా పేరుమార్చిన ప్రత్యూష. ఈ వేదికగా వ్యాపార సంస్థలు. వినియోగదారులకు సైబర్ సెక్యూరిటీ సేవల్ని అందిస్తున్నారు. ఈ క్రమంలో అల్గారిథమ్, మెషీన్ లెర్నింగ్, ప్రత్యక్ష పర్యవేక్షణ పద్ధతుల ద్వారా ఆన్‌లైన్ మోసాల్ని గుర్తించి నివారించడమే లక్ష్యంగా పెట్టుకున్నారామె. ఇందులో భాగంగానే 'అలీ కావాచ్' పేరుతో ఓ యాప్‌నూ అభివృద్ధి చేశారీ టెకీ. దీన్ని గూగుల్ ప్లే స్టోర్‌లో అందుబాటులో ఉంచారు. వినియోదారులు దీన్ని డౌన్‌లోడ్ చేసుకోవాలంటే ఏటా రూ.99 రూ.179 చెల్లించాల్సి ఉంటుంది. కృత్రిమ మేధ సహాయంతో పనిచేసే ఈ యాప్ మోసపూరిత వెబ్‌సైట్లు, సందేశాలు, యాప్స్ నుంచి వినియోగదారులకు రక్షణ కల్పిస్తుంది. వినియోదారులు ఆన్‌లైన్ ప్రకటన ద్వారా ఏదైనా వెబ్‌సైట్‌లోకి వెళ్లినప్పుడు లేదంటే గూగుల్, ఇతర సోషల్ మీడియా వేదికల్ని యాక్సెస్ చేస్తున్నప్పుడు కంటెంట్ మోసపూరితమైనదన్న అనుమానం వస్తే.. ఈ యాప్ ఓ పాప్ అప్ సందేశంతో వారిని అలర్ట్ చేస్తుంది. అలాగే మోసపేరితమైన సందేశాల్ని గుర్తించడంతోపాటు సందేశంలో ఏవైనా అనుమానాస్పద లింక్‌లుంటే వాటిపై కస్టమర్లు క్లిక్ చేయకుండా ఇది నిరోధిస్తుంది. అంతేకాదు.ఈ యాప్ ప్రత్యక్ష లావాదేవీల్ని పర్యవేక్షిస్తూనే.. ఏవైనా అనుమానా స్పదంగా అనిపిస్తే ముందుగానే హెచ్చరిస్తుంది. అలాగే క్యూఆర్ కోడ్, మొబైల్ చెల్లింపు మోసాలకు కూడా ఈ యాప్‌తో అడ్డుకట్ట వేయచ్చంటున్నారు ప్రత్యూష.

**రూ.50 లక్షల పెట్టుబడి ! ....** ఇంగ్లీష్‌తో పాటు హిందీ, తెలుగు మరాఠీ.. తదితర ప్రాంతీయ భాషల్లోనూ అందుబాటులో ఉన్న ఈ యాప్ సేవలతో ఎంతోమంది వినియోదారులు, సంస్థలు ఆన్‌లైన్ మోసాల బారిన పడకుండా రక్షిస్తున్నారు ప్రత్యూష. ప్రతి సందేశానికి ఒక మూల కారణం ఉంటుంది. వినియోదారులు దాన్ని గ్రహించాలి. ఈ క్రమంలోనే వెబ్‌సైట్ ప్రామాణికమైందేనా? సురక్షతమైనదేనా? అన్న విషయాలు ఒకటికి రెండు సార్లు చెక్ చేసుకోవడంతో పాటు అందులో కాంటాక్ట్ సమాచారం కూడా కరక్ట్‌గా ఉందా, లేదా అనేది చెక్ చేసుకోవాలి. లావాదేవీలు జరిపే ముందే మీ అనుమానం నివృత్తి చేసుకోవడానికి కావాలంటే ఆయా నంబర్లకు ఫోన్ చేసి తెలుసుకోవచ్చు. లేదంటే ఈ మెయిల్స్, సోషల్ మీడియా ఖాతాల ద్వారా సంప్రదింపులు జరపచ్చు. ఈ ముందు జాగ్రత్తే ఆన్‌లైన్ మోసాలకు చాలా వరకు అడ్డుకట్ట వేస్తుందంటున్నారు ప్రత్యూష. సైబర్ సెక్యూరిటీనే లక్ష్యంగా ముందుకు దూసెకెళ్లోన్న ఆమె. ఇటీవలే ప్రముఖ బిజినెస్ రియాల్టీషో 'షార్క్ టాంక్ ఇండియా'లో పాల్గొన్నారు. తమ సంస్థ. ఉత్పత్తుల గురించి వివరించి ఈ వేదికగా రూ.50 లక్షల పెట్టుబడి గెలుచుకున్నారు. ప్రస్తుతం వ్యాపార సంస్థల సైబర్ సెక్యూరిటీపైనే పూర్తి దృష్టి పెట్టినట్లు చెబుతున్నారీ టెకీ. ❐

## చెలి చిట్కా

పాలు మరిగించే టప్పుడు మీగడ ఎక్కువగా మందంగా కట్టాలంటే పాలు కాచే గిన్నె మీద, జల్లెడలాగా చిల్లులు వున్నమూతను ఉంచండి. ❐

# నీటిలో వ్యాయామం..



ఆక్వా ఏరోబిక్స్.. వర్క్అవుట్స్‌లో ఇప్పుడో ట్రెండ్. వ్యాయామంపై ఆసక్తి పెంచుకోవాలనుకునేవారూ, తక్కువ సమయంలో బరువు తగ్గాలనుకునే మహిళలూ.. ఈ కసరత్తుల్ని ఎంచుకుని చూడండి. ఇవి ఒత్తిడిని తగ్గిస్తాయి.

♦.నడుము లోతు నీళ్లల్లో నిటబడి మంద్రంగా వినిపించే సంగీతాన్ని ఆస్వాదిస్తూ నెమ్మదిగా వ్యాయామం చేయడమే దీని స్టైల్. ఇందుకోసం ఫిట్‌నెస్ సంస్థలు ప్రత్యేక తరగతులనూ ఏర్పాటు చేస్తున్నాయి. వీటికి కుటుంబ సభ్యులంతా కలిసి వెళ్లగలిగితే..అక్కడ నాణ్యమైన సమయాన్ని గడపగలుగు తారు. సరదాగా ప్రయత్నించే ఈ వర్క్అవుట్ సంతోషాన్నే కాదు.. తెలియకుండానే శరీరానికి తగిన శ్రమనూ అందిస్తుంది. వ్యాయామంపై ఆసక్తినీ పెంచుతుంది. ఫలితంగా హ్యాపీ హార్మోన్లు విడుదలై ఒత్తిడినీ తగ్గిస్తాయి.

♦ నీళ్లల్లో వ్యాయామం చేయడం వల్ల గ్రావిటీ, ఫ్రిక్షన్ తక్కువగా ఉంటాయి. దీంతో కీళ్ల దగ్గర ఒత్తిడి పడదు. కండరాలు దృఢంగా మారతాయి. నీటిని ముందుకీ, వెనక్కీ నెట్టడం వల్ల భుజబలం పెరుగుతుంది.

♦. ఈ ఆక్వా ఏరోబిక్స్ మంచి కార్డియో వ్యాయామం. తక్కువగా అలసిపోవడం వల్ల ఎక్కువ సమయం ఇందుకోసం కేటాయించుకోవచ్చు. దీంతో శరీరం మొత్తానికీ రక్తప్రసరణ సరిగా. జరుగుతుంది. ఊపిరితిత్తుల సామర్థ్య పెరుగుతుంది. అధికరక్తపోటు అదుపులో ఉంటుంది.

♦ వాటర్ ఏరోబిక్స్ వల్ల కెలోరీలు వేగంగా ఖర్చవుతాయి. అంతేకాదు, ఈ కసరత్తులు గాయాల ప్రమాదాన్ని తగ్గిస్తాయి. మంచి నిద్రపడుతుంది. ❐

# ముక్కలు సమంగా సులువుగా..





ఈమధ్య కాలంలో అవకాడో గురించిన ప్రచారం ఎకునకవడంతో వాటిని కొంచెం తరచుగానే తింటునానం. మధ్యలో ఉన్న గింజను తీసేసి, సమంగా, సులువుగా ముక్కలు కోయాలంటే అవకాడో స్లైసర్ కొనేయండి. క్షణాల్లో పనైపోతుంది. అలాగే స్ట్రాబెర్రీ ముక్కలు కోసే సాధనం కూడా బాగా ఉపయోగపడుతుంది. సలాడ్స్‌లో వేసేందుకు ఎంచక్కా సన్నటి స్లైసుల్లా కోసి పెడుతుందీ పరికరం. ❐

# ఇంటి తోటకు ఇవి చాలు.. !

ఆరోగ్య కారణాల రీత్యా నేడు అందరి ఇళ్లలో మిద్దెతోటలు, బాల్కనీ తోటలంటూ చాలా మొక్కలను పెంచుతున్నారు. వీటిలో కొనినన ఆలంకరణ కోసం అయితే, మరికొన్ని ఆరోగ్యం కోసం. మనల్ని సంరక్షించే ఈ మొక్కలు ఆరోగనయంగానే ఉన్నాయా..! అని ఎప్పుడైనా ఆలోచించారా? వాటిని కాపాడేందుకు సహజ ఎరువులను ఇంట్లోనే ఎలా తయారు చేసుకోవాలో తెలుసుకుందామా.. !




అరటి తొల్కల నీళ్లు.. మన ఇంట్లో అరటి పండ్లు తిన్న తొక్కలను ముక్కలుగా కోసి ఒక బకెట్ లేదా బాటిల్‌లో వేసి నిండుగా నీటిని నింపాలి. వీటిని ఒక రాత్రంతా నిల్వ చేసి మరుసటి రోజు మొక్కలపై పిచికారీ చేసినా.. మొక్క ఉండే కుండీలో వేసినా అవి ఆరోగ్యంగా పెరుగుతాయి. క్రిమికీటకాలు దరిచేరవు.

2. నిమ్మనీరు.. ఇంట్లో వాడేసిన నిమ్మ చెక్కలను బకెట్‌లో వేసి రెండురోజుల తరవాత తొక్కలను వడకట్టాలి. ఈ నీటిని మొక్కలకు అందించాలి. ఇలా చేయడం వల్ల నేలలో పిహెచ్ స్థాయులు స్థిరంగా ఉంటాయి. వేర్లకు పురుగు పట్టకుండా మొక్కలను కాపాడుతుంది.నిమ్మకి బదులు నారింజ

## చర్మ సౌందర్యాన్ని పెంచే పాలకూర

ఆకుకూరలు ఆరోగ్యానికి మంచిదనే సంగతి మనందరికీ తెలిసిన విషయమే. ముఖ్యంగా పాలకూర ఎంత పోషకా హారమో చూద్దాం. ఇందులో కాల్షియం, మెగ్నీషియం, ఐరన్, పీచు, సోడియం, పొటాషియం, ఫోలిక్ ఏసిడ్, ఎసికె విటమిన్లు ఉన్నాయి. ఇది రక్తపోటును నియంత్రణలో ఉంచుతుంది. చూపును మెరుగుపరుస్తుంది. రోగనిరోధకశక్తిని పెంచుతుంది. ఉబ్బసం, ఆస్టియోపోరోసిస్, ఆర్థరైటిస్, టైప్ 2 డయాబెటిస్, మైగ్రేన్‌లను నిరోధిస్తుంది. రక్తంలో చక్కెర స్థాయిని అదుపులో ఉంచుతుంది. ఎముకలు దృఢంగా, ఆరోగ్యంగా ఉంటాయి. ఊబకాయం రాదు. గుండెజబ్బులు వచ్చే అవకాశం తగ్గుతుంది. పాలకూర తరచూ తినేవారిలో మెదడు పనితీరు మెరుగ్గా ఉంటుంది. శరీరం ప్రశాంతంగా ఉంటుంది. ఒత్తిడి, ఆందోళనల నుంచి ఉపశమనం కలుగుతుంది. పాలకూరలో యాంటీ ఏజింగ్ గుణాలు ఉన్నందున చర్మం కాంతిమంతంగా ఉంటుంది. ఇది క్యాన్సర్లను సైతం నిరోధిస్తుంది. పాలకూరతో ఇన్ని లాభాలున్న మాట నిజమే కానీ మూత్రపిండాల్లో రాళ్లు, బ్లడ్ క్లాట్స్ లాంటి సమస్యలు ఉన్నవారికి మాత్రం ఇది మేలు కంటే కీడేచేస్తుంది. వాళ్లు దీనినన వీలైనంత తక్కువ తినడమే మంచిది. ❐

# దైవాన్ని చేరాలంటే..



సాధనాలు సదా ప్రశాంతంగా ఉండేందుకు ప్రయత్నిస్తారు. ఇతరులు ఏమైనా ఇబ్బంది కలిగించినా సహనం చూపి ఔదార్యాన్నీ, ఔన్నత్యాన్నీ చాటుకుంటారు. ముఖ్యంగా ఈర్ష్య, ద్వేషాలు మనిషిని దిగజారుస్తాయి. ఉద్వేగ స్థితిలో మనసు మాట విన్నామంటే పిల్లవాడు చెప్పిన సలహా పండితుడు పాటించినట్లుంటుంది. 18 క్షణాల పాటు ఆలోచనారహిత స్థితిని సాధిస్తే ఆత్మజ్ఞానం సిద్ధించినట్లే అన్నాడో ఆధ్యాత్మికవేత్త. అదంత సులభం కాదు మరి. అందుకెంతో సాధన అవసరం. కోపతాపాలు శరీరంతోపాటు మనసునూ ప్రభావితం చేస్తాయి. కోపం, కామం విశ్వామిత్రుణ్ణి సైతం సాధనలో ఆటంకపరిచాయి. వందల సంవత్సరాల కఠోర తపస్సు నిరుపయోగమైంది. తీవ్ర తపస్సు వల్ల లోకానికి ముప్పు వాటిల్లుతుందని వశిష్టుడు వచ్చి చెబితే అప్పుడు తపస్సు విరమించాడు. విజయగర్వితుడయ్యాడు. తర్వాత నిజానిజాలు గ్రహించి తనకన్నా అతడే గప్పవాడని తెలుసుకున్నాడు. ఎదుటివారి సంపద, పదవి, గౌరవాలు చూస్తే ఈర్ష్య కలుగుతుంటుంది. రాజసూయ యాగంతో పాండవులకు లభించిన సంపదలు, గౌరవాలు చూసి అసూయ చెందిన దుర్యోధనుడు వైరానికి దిగడంతో కురుక్షేత్రసంగ్రామం సంభవించింది. వినాశనానికి దారితీసే అసూయను తృప్తితో, అశాంతి కలిగించే ద్వేషాన్ని ప్రేమతో జయించాలి. ప్రేమ శత్రువులను కూడా మిత్రులుగా మారుస్తుంది. సుఖాలకు ఆనందం, దుఃఖాలకు విచారం సాధకుడికి కూడదు. అవి అంటని ద్వంద్వాతీత స్థితి వస్తేనే సాధకుడి ప్రయాణం గాడిలో పడినట్లవుతుంది. అలాగే పుట్టుకను మరణం వెంటాడు తుందనే ఆలోచన భయాన్ని కలిగిస్తుంది. అది సహజమని అర్థంచేసుకుని ఆధ్యాత్మికంగా పురోగమిస్తే ప్రేమ, సహనం, కరుణ, శాంతి లభిస్తాయి. జీవుడు, దేవుడు ఒకరేనన్న భావన ఏర్పడాలి. ఆ అద్వైతంలోంచి సర్వవ్యాపకత్వం వస్తుంది. అక్కడే ఆత్మజ్ఞాన అంకురం మొలకెత్తుతుంది. ఆదే సాధనలో మహావృక్షమై భగవంతుడి దగ్గరకు చేరుస్తుంది. ❐

ఆధ్యాత్మికం

# నిత్య యవ్వనంలా..



నేటి తరం మహిళలకు ఆరోగ్య స్పృహ ఎక్కువే. నిత్యం ఉల్లాసంగా, ఉత్సాహంగా ఉండటానికి చేసే ప్రయత్నాలూ అనేకం. మరి అలా ఉండాలంటే డైట్ పరంగా ఏం చేయాలో తెలుసా. మనం తినే ఆహారమే మనల్ని నిర్ణయిస్తుందంటారు. అది అక్షర సత్యం. మనం ఎంత ఆహారం తీసుకుంటు న్నామనే దానిమీద అంటే అందులోని కెలోరీల పరిమాణంపై మనం జీవన కాలం ఆధారపడి ఉంటుందట. తక్కువ కెలోరీలు తీసుకునే వారిలో బ్రెయిన్ ఏజింగ్ ఆలస్యమవటమే కాకుండా వయసు పెరిగేకొదీనద వచ్చే అల్జీమర్స్, పార్కిన్సన్స్ వంటివీ తొందరగా రాకుండా ఉంటాయి. దాంతో పాటు ఆరోగ్యం మెరుగుపడి ఆయుష్షూ పెరుగు తుందని తాజా అధ్యయనాలు చెబుతున్నాయి. అందుకే నీళ్లు ఎక్కువగా తాగటం, పంచదారతో తయారు చేసిన పదార్థాలకు దూరంగా ఉండటం, తక్కువ కార్బోహైడ్రేట్లూ ఎక్కువ ప్రొటీన్లూ ఉండే ఆహారాన్ని తీసుకోవటంతో పాటు నిత్యం వ్యాయామం చేయటం ద్వారా కెలోరీలనూ తగ్గించుకుంటే ఎల్లప్పుడూ ఆరోగ్యంగా ఉండొచ్చు ❐

# సవాలే అయినా సాధిద్దాం !

పురుషులతో సమానంగా మహిళలూ ఉద్యోగాలు చేస్తున్నారు. కానీ, ఉన్నత పదవులు చేపట్టడానికి మాత్రం చాలామంది ఆసక్తి చూపడం లేదంటున్నాయి పలు అధ్యయనాలు. ఇందుకు కుటుంబ సభ్యుల అనారోగ్యాలు పెళ్లి, పిల్లలు, వారి చదువులు.. ఇలా కారణాలు చాలానే. ఓ పక్క ఈ బాధ్యతలూ, మరో పక్క విధుల్నీ సమన్వయం చేసుకోవడంలో ఇబ్బందే అయినా కొన్ని మార్పులతో ఈ సవాళ్లను అధిగమించొచ్చంటున్నారు నిపుణులు.

✦. మంచి కెరియర్‌లో స్థిరపడాలన్న కల.. ఉద్యోగంలో చేరడం తోనే అది పూర్తయిపోదు. విధులకు హాజరైన మొదటి రోజు నుంచే భవిష్యత్తుని ఊహించాలి. దానికి అనుగుణంగా జీవన ప్రయాణానికి



ప్రణాళిక వేసుకోవాలి. పెళ్లి, పిల్లలు వంటి విషయాల్లో స్పష్టతే కాదు.. ఎక్కడ విరామం తీసుకోవాలి? కొత్త బాధ్యతలు తీసుకున్నప్పుడు రెండింటికీ సమ ప్రాధాన్యం ఇస్తూ ముందుకు నడవడానికి ఎవరి సాయం కోరాలి? వంటి విషయాలన్నింటిపై స్పష్టత ఉంటే మీకు ఇబ్బంది ఉండదు.

✦ అవకాశాలు సృష్టించుకోవడం, వచ్చినప్పుడు అందిపుచ్చుకోవడం రెండూ మీ కెరియర్‌కి కీలకమే. అందుకు తగ్గ నిర్వహణా సామర్థ్యాలు మీకున్నాయో లేదో గమనించుకోండి. లేదంటే.. వాటిని పెంచుకోవడానికి ప్రయత్నించాలి. అవసరమైతే ప్రొఫెషనల్ ఆర్గనైజింగ్ కౌన్సెలర్స్ సాయం తీసుకోండి, ప్రాధమ్యాలు, పని విభజన, నైపుణ్యాల నిర్వహణ ఎలా చేసుకోవాలో చెబుతారు. ఇది మీరు ఉన్నతంగా ఎదిగేందుకు కొంతవరకూ తోడ్పాటునివ్వొచ్చు.

✦. పనికి పరిధి ఉండదు. మూసధోరణీ అసలే తగదు. కాలానుగుణంగా వచ్చే మార్పులతో పాటూ ప్రత్యేకంగా మీరున్న రంగంలోని కొత్త పోకడల్ని నిశితంగా పరిశీలించే అలవాటు చేసుకోండి. దానికి తగ్గట్లుగా మీలో ఏ మారునపలు చేసుకోగలరో ఆలోచించండి. స్మార్ట్ వర్క్ చేయడం, వారంలో కొన్నిరోజులు వర్క్‌ఫ్రమ్ హోమ్ సౌకర్యాన్ని వినియోగించుకోవడం వంటివి ఏవైనా ఎంచుకోవచ్చు. అప్పుడు సులువుగా రెండు పనుల్నీ చక్కబెట్టు కోవచ్చు. కెరియర్‌లోనూ ముందుకెళ్లొచ్చు. ❐

# ఎసిఎపై చర్చకు తెరలేపిన విహారి పోస్టు

## హనుమకు అండగా నిలిచిన అశ్విన్




**అమరావతి:** టీమిండియా క్రికెటర్ తెలుగు బ్యాటర్ గాదె హనుమవిహారి సోషల్ మీడియాలో చేసిన పోస్టు ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్‌పై చర్చకు తెరలేపింది. గత కొన్నేళ్లుగా ఆంధ్రజట్టు విజయాల్లో కీలకపాత్రపోషిస్తున్న హనుమ విహారి ఈసీజన్‌ప్రారంభంలో కెప్టెన్సీకి గుడ్‌బై చెప్పడం తాజాగా సీజన్‌ముగిసాక జట్టుకు వీడ్కోలు పలకడం చర్చనీయాంశంగా మారింది. జట్టులో రాజకీయ జోక్యం పెరిగిందని, ఆత్మగౌరవం దెబ్బతీసిన చోట ఆడలేనని సోషల్‌మీడియాలో పోస్టుచేసి సంచలనం కలిగించాడు. వివాదం నేపత్యంలో హణుమ విహారికి టీమిండియా వెటరన్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ అండగా నిలిచాడు. రంజీ ట్రోఫీ 2023-2024లో ఆంధ్రజట్టు పోరాటం క్వార్టర్‌ఫైనల్‌లోముగిసింది. మ్యాచ్ అనంతరం హనుమ విహారి సోషల్‌మీడియాలోపోస్టుచేసాడు. పొలిటికల్‌బ్యాక్‌గ్రౌండ్ ఉన్న ఒక క్రికెటర్‌ను మందలించాననే కారణంతో తనను కెప్టెన్సీ నుంచి తప్పించారని, తనను ఎంతోబాధించిందని విహారి చెప్పాడు. భవిష్యత్తులో ఆంధ్రజట్టు తరపున ఆడబోనన్నాడు. అయితే జాతీయ జట్టుకు ఎంపికయ్యే అవకాశం ఉన్నందువల్లనే విహారిని జట్టుకెప్టెన్సీ నుంచి తప్పించామని ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ వెల్లడించింది. విహారి ఆరోపణలు అవాస్తవమని క్రికెటర్‌తనను వ్యక్తిగతంగా దూషించాడని ఫిర్యాదుచేసినందువల్లనే చర్యలు తీసుకున్నట్లు తెలిపాడు.

# నేపాల్‌కు చుక్కలు చూపించిన నమీబియా నికోల్!



**ఖాట్మండు:** నమీబియా క్రికెటర్ జాన్ నికోల్ లోఫ్టీ ఈటన్ చరిత్ర సృష్టించాడు. అంతర్జాతీయ టి20ల్లో అత్యంత వేగవంతమైన సెంచరీ బాదిన బ్యాటర్‌గా అవతరించాడు. నేపాల్ వేదికగా జరిగినత్రైపాక్షిక సిరీస్‌లో ఈఘనతసాధించాడు. కేవలం33 బంతుల్లోనే వందపరుగులు పూర్తిచేసి సరికొత్త రికార్డు నెలకొల్పాడు. ఖాట్మండులో జరిగిన నేపాల్,నమీబియా, నెదర్లాండ్స్ జట్లమధ్య సిరీస్‌జరుగుతోంది. మంగళవారం నేపాల్ నమీబియాలమధ్య తొలి టి20 జరిగతే 11వ ఓవర్‌లో క్రీజులోకి వచ్చిన ఈ 22 ఏళ్లకుర్రాడు బౌలర్లకు చుక్కలు చూపించాడు. 11 ఫోర్లు, ఎనిమిది సిక్స్‌లు బాది కేవలం 33 బంతుల్లోనే శతకం పూర్తిచేసాడు. దీనితో అంతర్జాతీయ టి20ల్లో అత్యంత వేగవంతమైన సెంచరీ సాధించిన ఆటగాడిగా అవతరించాడు. నికోల్‌ధనాధన్ బ్యాటింగ్‌తో ఈమ్యాచ్‌లో నమీబియా నెగ్గితే ఆతడు మ్యాన్‌ఆఫ్‌ది మ్యాచ్‌గా నిలిచాడు. ఇప్పటివరకూ నేపాల్ ఆటగాడు కుశాల్‌మల్లాపేరిట ఉన్న ఈరికార్డును నికోల్ అధిగమించాడు. గత ఏడాది ఆసియా క్రీడల్లో నేపాల్ మంగోలియా మధ్య జరిగిన మ్యాచ్‌లో కుశాల్ వేగవంతమైన సెంచరీని సాధించాడు. 34 పరుగుల్లో శతకం పూర్తిచేసాడు. ఇందులో ఎనిమిది ఫోర్లు 12 సిక్స్‌లున్నాయి. పురుషుల టి20ల్లో వేగవంతంగాచ ఏసిన సెంచరీలు నేపాల్‌పై 33 బంతుల్లో నమీబియా క్రికెటర్ జాన్ నికోల్‌చేసాడు. 2023లో మంగోలియాపై నేపాల్ ఆటగాడు కుశాల్‌మల్లా 34 బంతుల్లోచేస్తే 2017లో బంగ్లాజట్టుపై దక్షిణాఫ్రికా క్రికెటర్ డేవిడ్ మిల్లర్ 35 బంతుల్లోను, 2017లో శ్రీలంకపై 35 బంతుల్లో భారత్ కెప్టెన్ రోహిత్‌శర్మ, 2019లో తుర్కియేపై 35 బంతుల్లోచెస్ రిపబ్లిక్ ఆటగాడు సుదేశ్ విక్రమశేఖర ఆటగాళ్లు సెంచరీలుచేసారు.




# కష్టకాలంలో నాకు అండ ద్రవిడ్‌జీ: గిల్

**న్యూఢిల్లీ:** నాలుగో టెస్టులో విజయం సాధించి టీమిండియా సిరీస్ సొంతంచేసుకున్న సందర్భంగా భారత యువ బ్యాటర్ శుభ్‌మన్‌గిల్ ప్రధాన కోచ్ రాహుల్‌ద్రవిడ్‌గురించి ఆసక్తికర అంశంపంచుకున్నాడు. తనను నిరంతరం ప్రోత్సహించేది ఆయనే అంటూ ద్రవిడ్ చెప్పిన మాటలను సామాజికమాధ్యమాల్లో పోస్టుచేసాడు. మీరుకాకపోతే ఎవరు ఇప్పుడు కాకపోతే ఇంకెప్పుడు రాహుల్‌ద్రవిడ్ అని అందులో ఉంది. ఈసిరీస్‌కు ముందు గిల్ గత 12 ఇన్నింగ్స్‌లో కనీసం అర్ధశతకం కూడా చేయలేకపోయాడు. వరుసగా విఫలం అవుతూ వచ్చాడు. అనేక శుభారంభాలను పెద్దస్కోర్లుగా మలచలేకపోయాడు. అయినా కోచ్‌ద్రవిడ్ ఆతడికి అండగా నిలిచారు. అనంతరం వైజాగ్ టెస్టులో సెంచరీచేసి తిరిగి గాడినపడ్డ గిల్ ఆ తర్వాత మూడో టెస్టులో 90 పరుగులతోపాటు తప్పక గెలవాల్సిన కీలకమైన నాలుగో టెస్టులో ఒత్తిడిని ఎదుర్కొంటూ అర్ధశతకంతో జట్టును గెలిపించాడు. దీనిపై పలువురు ఆటగాళ్లు ఆతడినిప్రశంసిస్తున్నారు. ఈ సిరీస్‌లో శుభ్‌మన్‌గిల్ 48 సగటుతో 342 పరుగులుచేసాడు. 2021లో ఆస్ట్రేలియాతో జరిగిన టెస్టు తర్వాత గిల్‌నిలకడగా ఆడలేకపోయాడు. ఈ ఏడాది పది ఇన్నింగ్స్‌లో 43 సగటుతో 388 పరుగులుచేసాడు. రాంచీ టెస్టులో 120 పరుగులకే ఐదు వికెట్లు కోల్పోయిన కీలకదశలో ఒత్తిడిని తట్టుకుని అర్ధశతకంతో జట్టును గెలిపించాడు.

# పేసర్‌షమీకి సర్జరీ విజయవంతం

## మడమ గాయంనుంచి కోలుకుంటున్న పేసర్



**న్యూఢిల్లీ:** గాయం కారణంగా వన్డేప్రపంచకప్ 2023 ఫైనల్ తర్వాత మైదానానికి దూరం అయ్యాడు. టీమిండియా స్టార్‌పేసర్ మహ్మద్‌షమీ వన్డే ప్రపంచకప్ 2023 సందర్భంగా షమీ కాలిమడమకు గాయం అయింది. అయితే జట్టుకోసం అదే గాయంతో ఆటను కొనసాగించాడు. జట్టుకు టైటిల్ అందించే లక్ష్యంతో టాబ్లెట్లు వేసుకుంటూ మైదానంలో ఆడాడు. టోర్నీ ముగిసిన తర్వాత మహ్మద్‌షమీ గాయానికి చికిత్స ప్రారంభించాడు. కానీ గాయమైనప్పటికీ ఆటను కొనసాగించడంతో తీవ్రతపెరిగిందని వైద్యులునిర్ధారించారు. తొలుత మెడిసిన్‌లు, ఇంజెక్షన్లతో నయం అవుతుందనిభావించినత తర్వాత ఆపరేషన్ తప్పలేదు.తనకు సర్జరీ జరిగిన అంవాన్ని తానే స్వయంగా సోషల్‌మీడియాలోపోస్టుచేసాడు. మడమ ఆపరేషన్ పూర్తిగా విజయవంతం అయింది. కోలుకోడానికి కొంత సమయం పడుతుంది నాకాళ్లపై నా అంతట నేనుగా నడిచి రావడానికి ఎదురుచూస్తున్నానని ట్వీట్‌చేసాడు. సర్జరీ తర్వాత ఆసుపత్రి బెడ్‌పై ఉన్న ఫోటోలను షేర్‌చేసాడు.

# కెప్టెన్ రోహిత్‌కు అరుదైన గౌరవం




**న్యూఢిల్లీ:** టీమిండియా కెప్టెన్ రోహిత్‌శర్మకు అరుదైన గౌరవం దక్కింది. తమిళనాడు 11వ తరగతి మ్యాథ్స్ సిలబస్‌లో హిట్‌మ్యాన్‌పేరిట ఉన్న 35 బంతుల టి20 సెంచరీని పాఠ్యాంశంగా పొందుపరిచారు. రోహిత్ శతకాన్ని ఉదాహరణగా తీసుకుని గణితశాస్త్రంలోని ఫంక్షన్స్, అండ్ రిలేషన్స్ కాన్సెప్ట్‌పై పలు ప్రశ్నలు వేసారు. రోహిత్‌క్రికెటింగ్ కెరీర్‌లోని ఘనతలను పాఠ్యాంశంగా పొందుపరచడం ఇది కొత్తేమీ కాదు. గతంలోనూ ఒక ప్రాథమికోన్నత పాఠశాల పాఠ్యపుస్తకంలో రోహిత్ అంశాలను పాఠ్యాంశంగా ప్రవేశపెట్టారు. రోహిత్ టి20 సెంచరీ 2017 డిసెంబరులోచేసాడు. ఇండోర్ వేదికగా శ్రీలంకతో జరిగిన ఆమ్యాచ్‌లో హిట్‌మ్యాన్ 35 బంతుల్లో పదిఫోర్లు, 12 సిక్సర్ల సాయంతో సెంచరీచేసాడు.
కొద్దినెలలకిందటివరకూ ఇది అంతర్జాతీయ టి20ల్లో జాయింట్ ఫాస్టెస్ట్ సెంచరీగా చెలామణి అయింది. గత ఏడాదిచివరిలోజరిగిన ఆసియా క్రీడల్లో నేపాల్ బ్యాటర్‌కుశాల్‌మల్లా రోహిత్; డేవిడ్‌మిల్లర్లపేరిట ఉన్న వేగవంతమైన సెంచరీ రికార్డు అధిగమించాడు.

# హాకీ ఇండియా సిఇఓ ఎలెనా నోర్మాన్ రాజీనామా

**న్యూఢిల్లీ:** హాకీ ఇండియాకు మరో షాక్ తగిలింది. హాకీ ఇండియా సిఇఓ ఎలెనా నోర్మాన్ తన పదవికిరాజీనామాచేసారు. 13 ఏళ్లపాటు సిఇఓగా హాకీ ఇండియాకు సేవలందించిన ఆమె ఉక్కిరిబిక్కిరి పని వాతావరణంలో చేయలేనని తన బాధ్యతలనుంచి తప్పుకున్నారు. భారత మహిళల హాకీ జట్టు చీఫ్‌కోచ్ జన్నెకెస్కోప్‌మన్ తన పదవికిరాజీనామాచేసిన సంగతి తెలిసిందే. ఈక్రమబంలోనే ఎలెనా నోర్మాన్‌కూడా తన పదవికి రాజీనామాచేయడంచర్చనీయాంశంగా




మారింది. హాకీ ఇండియాలో నెలకొన్న అంతర్గత వివాదాలతో తాను తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నట్లు ఎలెనా నోర్మాన్ తెలిపింది.ఇరువర్గాలపోరులో నలిగిపోయానని, ఇక్కడిపనివాతావరణం తనకు నచ్చలేదని తెలిపింది. రెండువర్గాలుగా చీలిపోయిందని, హాకీ ఇండియా అధ్యక్షుడు దిలీప్ టిర్కీ, సెక్రెటరీ భోలనాథ్‌సింగ్; ఎగ్జిక్యూటివ్‌డైరెక్టర్ శ్రీవాతవ్స ట్రెజరర్ శేఖర్‌లు రెండుగ్రూప్‌లుగా చీలిపోయారు. మూడునెలలుగా జీతం ఇవ్వలేదని, ఆర్థికసమస్యలు కూడాపెరిగాయని అందుకే తప్పుకోవాలని అనుకున్నట్లు నోర్మాన్ తెలిపింది.

# రూ.59 వేల కోట్లు పెరిగిన టాటాగ్రూప్ స్టాక్స్

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 27:** టాటాగ్రూప్ స్టాక్స్ భారీగా పెరగడంతో స్టాక్ ఎక్చేంజీల్లో గ్రూప్ కంపెనీలకు 56 వేల కోట్లు అదనంగా మార్కెట్ విలువలు పెరిగాయి. టిసిఎస్, టాటా మోటార్స్, టాటాస్టీల్, టైటాన్ కంపెనీలు సెన్సెక్స్‌లో భారీ లాభాలను నమోదు చేసాయి. టిసిఎస్‌పరంగా అయితే 2.86శాతం పెరిగి 4114.95 రూపాయలకు చేరింది. రేటింగ్ సంస్థ యుబిఎస్ స్టాక్‌ను బైరేటింగ్ ఇచ్చింది. ఆ తర్వాత స్థానంలో టాటామోటార్స్ 2.81శాతం పెరిగి 963 రూపాయలు చేరింది. కోటక్ ఇన్‌స్టిట్యూషనల్ ఈక్విటీస్ టాటా మోటార్స్‌కు బై రేటింగ్ ఇచ్చింది. జెఎల్ఆర్ పనితీరు స్థిరంగా ఉందని, 1.48 లక్షల యూనిట్లు విక్రయించడంతో కంపెనీ ఆర్థిక పరిపుష్టి పెరిగిందని తెలిపింది. కంపెనీ పరంగా రానున్న కాలంలో మరింత మెరుగు పడుతుందని, 30 బిలియన్ బ్రిటిష్ పౌండ్ల స్థాయికి చేరుతుందని అంచనా వేసింది. ఇక టాటాస్టీల్ పరంగాచూస్తే 1.09శాతం పెరిగి 144.15కి చేరింది. టైటాన్ కంపెనీ పరంగా 0.91శాతం పెరిగి 3654 రూపాయల స్థాయిలో ఉంది. నిఫ్టీలో టాటా కన్స్యూమర్ ప్రొడక్ట్స్ 0.79శాతం పెరిగి 1185.95 రూపాయలుగా ఉంది. టాటాగ్రూప్‌లోని టాప్ ఐదు స్టాక్స్ మార్కెట్ విలువల పరంగా చూస్తే 59 వేల కోట్లు అదనంగా పెంచుకోగలిగాయి.



టిసిఎస్, టాటామోటార్స్, టాటాస్టీల్, టైటాన్ కంపెనీల షేర్లు ఈక్విటీల్లో ప్రకాశించాయి. ఒకేవారంలో టాటాగ్రూప్ షేర్లు ప్రకాశించడం వాటిల్లో కూడా టిసిఎస్, టైటాన్ షేర్లు మరింతగా భారీగా ఉండటంపై ఇన్వెస్టర్లు సంతోషంగా ఉన్నారు.

# అమెజాన్‌పేకి ఆర్‌బిఐ గ్రీన్‌సిగ్నల్..

**ముంబై, ఫిబ్రవరి 27:** అమెరికాకు చెందిన టెక్ దిగ్గజం అమెజాన్ ఫిన్ టెక్ విభాగం అమెజాన్ పే. భారతదేశంలో కొనసాగుతున్న డిజిటల్ చెల్లింపుల విప్లవంలో తాజాగా పెద్ద పాత్ర పోషించాలని కంపెనీ చేస్తున్న ప్రయత్నాలు సఫలీకృతం అవుతున్నాయి. అమెజాన్ పేకు రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా నుంచి పేమెంట్ అగ్రిగేటర్ లైసెన్స్ లభించింది. చెల్లింపుల వ్యాపారంలో కంపెనీకి ఇదొక పెద్ద మైలురాయిగా చెప్పుకోవచ్చు. ఫిబ్రవరి 20న అమెజాన్ దీనికి సంబంధించిన రెగ్యులేటరీ అనుమతులను పొందింది. ఇది తన వినియోగదారులకు యాప్ ద్వారా ఇ-కామర్స్ లావాదేవీలను సులభతరం చేయడానికి అధికారం ఇస్తుంది. 2024 ప్రారంభం నుంచి 10 కంపెనీలకు ఇలాంటి లైసెన్స్ ఆర్‌బిఐ నుంచి అందుకోగా వాటిలో అమెజాన్‌పే కూడా ఒకటి. పేమెంట్ అగ్రిగేటర్ లైసెన్స్ పొందిన వాటిలో జొమాటో, జస్‌పే, డీసెంట్రో, ఎమ్‌స్వైప్, జోహో, స్ట్రైప్ వంటి ప్రముఖ కంపెనీలున్నాయి. పేమెంట్ అగ్రిగేటర్ లైసెన్స్ అనేది వ్యాపారులు, పేమెంట్ ప్రాసెసర్‌లు లేదా బ్యాంకుల మధ్య మధ్యవర్తిగా పనిచేసే కంపెనీని అనుమతిస్తుంది. ఈ మోడల్ తరచుగా ఆన్‌లైన్ మార్కెట్‌ప్లేస్‌లను నిర్వహించే వ్యాపారాలు లేదా బహుళ విక్రేతలు వస్తువులు లేదా సేవలను అందించే ప్లాట్‌ఫారమ్‌లచే ఉపయోగించబడుతుంది. అమెజాన్ పే తాజాగా పేమెంట్ అగ్రిగేటర్ లైసెన్స్ పొందగా, గతంలో ప్రీపెయిడ్ పేమెంట్ ఇన్‌స్ట్రుమెంట్స్ లైసెన్స్‌ని కలిగి ఉంది. జీవితాలను సరళీకృతం చేయడానికి, వ్యాపారులు-కస్టమర్‌ల ఆకాంక్షలను నెరవేర్చడానికి, వినియోగదారు అనుభవాలను మెరుగుపరచడంలో అంకితభావాన్ని కంపెనీ ప్రతినిధి వ్యక్తం చేశారు. ఇవి కంపెనీ పంపిణీ ఛానెల్‌లను మరింత బలోపేతం చేయడానికి, మా వ్యాపారులు -వినియోగదారుల కోసం వినూత్న పరిష్కారాలను అందించడానికి అనుమతిస్తుందన్నారు.




# గ్యాసోలిన్ ఎగుమతులు నిషేధించిన రష్యా

**ముంబై, ఫిబ్రవరి 27:** దేశీయంగా వేసవిలో పెరుగుతున్న అవసరాల మేరకు వినియోగదారుల నుంచి వస్తున్న డిమాండ్ కారణంగా గ్యాసోలిన్ ఎగుమతులపై ఆరు నెలల పాటు నిషేధాన్ని విధించినట్లు రష్యా మంగళవారం ప్రకటించింది. మార్చి 1 నుంచి రష్యా గ్యాసోలిన్ ఎగుమతులను నిలిపివేయనున్నారు. ఈ విషయాన్ని రష్యా ఉప ప్రధాని అలెగ్జాండర్ నోవాక్ ప్రతినిధి మంగళవారం విలేకరులతో చెప్పారు. స్టాక్ ఎక్చేంజీలో డీజిల్ అమ్మకాల రేటును 16శాతానికి పెంచడానికి మరొక సాధ్యమైన చర్య అని ప్రతినిధి తెలిపారు. అయితే యురేషియన్ ఎకనామిక్ యూనియన్‌లోని దేశాలకు ఈ పరిమితి వర్తించదని నివే దిక పేర్కొంది. ఇంతకుముందు దేశీయ మోటార్ ఇంధన మార్కెట్లో ధరల పరిస్థితిని స్థిరీకరించడానికి రష్యా 2023లో సెప్టెంబర్ 21 నుంచి నవంబర్ 17 వరకు గ్యాసోలిన్ ఎగుమతులపై నిషేధాన్ని తీసుకొచ్చింది. దేశీయ ఇంధన మార్కెట్ సంతృప్తి స్థాయికి చేరుకోవడం, సరఫరా



# 2 ఐపిఒలతో రూ.664 కోట్ల నిధుల సమీకరణ

**ముంబై, ఫిబ్రవరి 27:** పివిసి స్టెబిలైజర్ల తయారీ సంస్థ ప్లాటినం ఇండస్ట్రీస్ లిమిటెడ్ ఐపిఒ మంగళవారం ప్రారంభమైంది. ఫిబ్రవరి 29 వరకు షేర్లకు బిడ్లు దాఖలు చేయొచ్చు. ధరల శ్రేణిని రూ.162-171గా నిర్ణయించారు. గరిష్ట ధర వద్ద రూ.235.52కోట్లు సమీకరించనుంది. ఇన్వెస్టర్లు కనీసం రూ.14,877తో 87 షేర్లు సబ్‌స్క్రైబ్ చేసుకోవాలి. రిటైల్ ఇన్వెస్టర్లకు 35శాతం, అర్హత గల సంస్థాగత కొనుగోలుదారులకు 50శాతం, సంస్థాగతేతర ఇన్వెస్టర్లకు 15శాతం షేర్లను కేటాయించారు. ఈ ఐపిఒలో మొత్తం 1.38 కోట్ల కొత్త షేర్లను జారీచేస్తున్నారు. ఆఫర్ ఫర్ సేల్ కింద ఎలాంటి వాటాలు అందుబాటులో లేవు. కంపెనీ షేర్లు ఎన్ఎస్ఇ, బిఎస్ఇలో లిస్టవుతాయి. ప్లాటినం ఇండస్ట్రీస్ లిమిటెడ్‌ను 2016లో స్థాపించారు. పివిసి స్టెబిలైజర్లు, సిపివిసి అడిటివ్‌లు, ల్యూబ్రికెంట్లను తయారు చేస్తుంది. పివిసి పైపులు, ప్రొఫైళ్లు, ఫిట్టింగులు, ఎలక్ట్రికల్ వైర్లు, కేబుళ్లు, ఎస్‌పిసి ఫ్లోర్ టైళ్లు, రిజిడ్ పివిసి ఫోమ్ బోర్డులు, ప్యాకేజింగ్ మెటీరియళ్లలో ఈ కంపెనీ ఉత్పత్తులను వినియోగిస్తారు. మహారాష్ట్రలోని పాల్ఘర్‌లో కంపెనీ తయారీ కేంద్రం ఉంది. జులై 2023 నాటికి ఈ సంస్థకు 12 పంపిణీ కేంద్రాలున్నాయి. ఎగ్జికామ్ టెలీ-సిస్టమ్స్ ఐపిఒఎగ్జికామ్ టెలీ-సిస్టమ్స్ లిమిటెడ్ ఐపిఒ కూడా మంగళవారమే ప్రారంభమైంది. గురువారం వరకు షేర్లను బిడ్లు దాఖలు చేయొచ్చు. ధరల శ్రేణిని రూ.135-142గా నిర్ణయించారు. గరిష్ట ధర వద్ద రూ.429 కోట్లు సమీకరించనుంది. ఇన్వెస్టర్లు కనీసం రూ.14,200తో 100 షేర్లు సబ్‌స్క్రైబ్ చేసుకోవాల్సి ఉంటుంది. ఈ ఐపిఒలో మొత్తం రూ.329 కోట్లు విలువ చేసే





షేర్లను కొత్తగా జారీచేస్తున్నారు. మరో రూ.100 కోట్లు విలువ చేసే 70.42 లక్షల ఈక్విటీ షేర్లను ఆఫర్ ఫర్ సేల్ కింద విక్రయిస్తున్నారు. ఈ షేర్లు ఎన్ఎస్ఇ, బిఎస్ఇలో లిస్టవుతాయి. ఎగ్జికామ్ టెలీ-సిస్టమ్స్ లిమిటెడ్‌ను 1994లో స్థాపించారు. పవర్ సిస్టమ్స్, విద్యుత్తు వాహనాల ఛార్జింగ్ సంబంధిత వసతులను కల్పిస్తోంది. ఇప్పటి వరకు ఈ కంపెనీ భారత్ సహా ఆగ్నేయాసియాలో 61వేల డిసి, ఏసి ఛార్జర్లను ఏర్పాటు చేసింది. 2023 సెప్టెంబర్ నాటికి 15 ప్రముఖ వాహన తయారీ సంస్థలు దీనికి కస్టమర్లుగా ఉన్నాయి.

# వాణిజ్యం

# జెరోదా సిఇఓకి పక్షవాతం..

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 27:** ప్రముఖ స్టాక్ బ్రోకరేజ్ సంస్థ జెరోదా సహ వ్యవస్థాపకుడు, కంపెనీ సిఇఓ నితిన్ కామత్ అనారోగ్యానికి గురయ్యారు. కొద్ది వారాల క్రితం తనకు పాక్షిక పక్షవాతం వచ్చినట్లు ఆయన సోషల్ మీడియా వేదికగా వెల్లడించారు. విరామం తీసుకోవాలని నితిన్‌ను కోరుతూ పలువురు వ్యాపారవేత్తలు సామాజిక మాధ్యమాల్లో పోస్ట్ చేశారు. 'దాదాపు ఆరు వారాల క్రితం అనూహ్యంగా నేను స్వల్ప పక్షవాతానికి గురయ్యాను. మా నాన్న మరణం, నిద్రలేమి, తీవ్ర మానసిక అలసట, డీహైడ్రేషన్, పనిఒత్తిడి వీటిల్లో ఏదైనా నా అనారోగ్యానికి కారణం కావొచ్చు. దీని వల్ల నా ముఖం వంకర తిరిగి చదవడం, రాయడం వంటివి కూడా చేయలేకపోయా. ఇప్పుడు కాస్త నయమైంది. పూర్తిగా కోలుకోవడానికి 3 నుంచి 6 నెలలు పడుతుంది. ఆరోగ్యం, ఫిట్‌నెస్ గురించి ఎక్కువ శ్రద్ధ తీసుకునే నాకు ఇలా ఎలా జరిగిందని ఆశ్చర్యపోయా. పని ఒత్తిడిని ఎప్పుడు తగ్గించుకోవాలో తెలుసుకోవాలని వైద్యులు చెప్పారు. కాస్త అనారోగ్యంగా ఉన్నా ట్రెడ్‌మిల్‌పై రన్నింగ్ చేయగలుగుతున్నా' అని 44 యేళ్ల నితిన్ కామత్ తన పోస్ట్‌లో రాసుకొచ్చారు. ఆసుపత్రి బెడ్‌పై ఉన్న ఫోటోను షేర్ చేశారు. ఆయన ఆరోగ్యం గురించి తెలియగానే ప్రముఖ వ్యాపారవేత్త అష్నీర్ గ్రోవర్ స్పందించారు. 'డ్యాడ్ కాస్త జాగ్రత్తగా ఉండండి. నాకు తెలిసి మీ తండ్రి మరణమే మీ ఆరోగ్యంపై ఎక్కువ ప్రభావం చూపించి ఉంటుంది. మా నాన్న చనిపోయినప్పుడు కూడా నాకుఇలాంటి పరిస్థితే ఎదురైంది. కాస్త బ్రేక్ తీసుకోండి' అని సూచించారు. 'మీ మానసికసామర్థ్యం, శారీరకదృఢత్వం వల్ల త్వరగా కోలుకుంటారు' అంటూ కిరణ్ మజుందార్ షా పేర్కొన్నారు. వ్యాపార రంగాని కి చెందిన పలువురు ప్రముఖులు కూడా నితిన్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.



# లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, ఫిబ్రవరి 27:** దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం లాభాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మిశ్రమ సంకేతాల మధ్య ఉదయం స్వల్పలాభాలతో ప్రారంభమైన సూచీలు మధ్యాహ్నం 12 గంటల వరకు అలాగే కొనసాగాయి. ఆ తర్వాత కొనుగోళ్ల మద్దతుతో లాభాల్ని నమోదు చేసుకున్నాయి. ఉదయం 72,723.53 పాయింట్లతో స్వల్ప నష్టాల్లో ప్రారంభమైంది. తర్వాత ఇంట్రాడేలో 73,161.30 పాయింట్ల వద్ద గరిష్టానికి చేరింది. చివరకు 305.09 పాయింట్లు పెరిగి 73,095 వద్ద ముగిసింది. నిఫ్టీ కూడా 76.30 పాయింట్లు పెరిగి 22,198.35 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో పోలిస్తే రూపాయి విలువ రూ.82.90గా ఉంది. టాటా మోటార్స్, టిసిఎస్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, ఇండస్ ఇండ్ బ్యాంకు, భారతీఎయిర్‌టెల్, సన్‌ఫార్మా,మహీంద్రా అండ్ మహీంద్రా వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. బజాజ్ ఫైనాన్స్, ఎస్‌బిఐ, బజాజ్ ఫిన్‌సర్వ్, యాక్సిస్ బ్యాంకు, ఎన్‌టిపిసి వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ చమురు ధర 82.69 డాలర్ల వద్ద కొనసాగుతుండగా, బంగారం ఔన్సు 2045.10 వద్ద ట్రేడవుతోంది.




Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.